Email:prajamantalu@gmail.com
www.prajamantalu.com
# ప్రజా మంటలు
తెలంగాణ జాతీయ దినపత్రిక
సంపుటి : 4 సంచిక : 91
పేజీలు - 8 వెల- రూ 5 : 00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు
శుక్రవారం 15, సెప్టెంబర్-2023

## ఆన్‌లైన్‌లో సుప్రీంకోర్టు కేసుల డేటా



2లో..

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

# పల్లె, బస్తీ దవాఖానలను అప్రమత్తం చేయాలి

- డేటా ఆధారంగా హైరిస్క్ ఏరియాలను గుర్తించాలి
- డెంగీ కేసులుపై ప్రచారంలో వాస్తవం లేదు
- ఫీవర్ కేసులు ఆందోళనకర స్థాయిలో లేవు
- ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు
- వైద్యారోగ్య శాఖ తాధికారులతో మంత్రి సమీక్ష

హైదరాబాద్,సెప్టెంబర్14 : తెలంగాణ రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా ఎడతెరిపిలేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధుల పరిస్థితిపై గురువారం వైద్యారోగ్య శాఖ ఉన్నతా ధికారులు సమీక్ష నిర్వహించారు. ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ సమీక్షలో హెల్త్ సెక్రటరీ రిజ్వీ, డీపీహెచ్ శ్రీనివాసరావు, డీఎంఈ రమేశ్‌రెడ్డి, టీవీవీపీ కమిషనర్ అజయ్ కుమార్, అన్ని జిల్లాల డీఎంహెచ్‌వోలు, డీసీహెచ్‌లు, టీచింగ్ హాస్పిటళ్లు, జిల్లా దవాఖానల సూపరింటెండెంట్లు, ప్రోగ్రాం ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్న అంశాలు.. డెంగీ కేసులు పెరుగుతున్నట్టు జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదు.. రాష్ట్రంలో ఫీవర్ కేసులు ఆందోళనకర స్థాయిలో లేవు అని తెలిపారు. ఇప్పటి వరకు ఒక్క మరణం కూడా నమోదు కాలేదు.. ఎడతెరిపిలేని వర్షాల నేపథ్యంలో ఎలాంటి పరిస్థితులు వచ్చినా తట్టుకునేలా దవాఖానలు సిద్ధంగా ఉండాలన్నారు. జ్వర బాధితుల వివరాలను ఎప్పటికప్పుడు పోర్టల్‌లో నమోదు చేయాలి.. ఆ డేటా ఆధారంగా డీఎంహెచ్‌వోలు హైరిస్క్ ఏరియాలను గుర్తించి జాగ్రత్త చర్యలు చేపట్టాలి అని పేర్కొన్నారు. జ్వరాలు నమోదయ్యే చోట పల్లె, బస్తీ దవాఖానలను అప్రమత్తం చేయాలి.. ల్యాబ్ రిపోర్టులను కచ్చితంగా 24 గంటల్లోగా అందించాలి.. అయితే ఒకవేళ రోగికి అనుమానిత లక్షణాలు ఉంటే రిపోర్టుల కోసం ఎదురుచూడకుండా వెంటనే చికిత్స ప్రారంభించాలి.. అవసరమైతే జ్వరాల కోసం ప్రత్యేక ఓపీ కౌంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. పిల్లలకు జ్వరాలపై ప్రత్యేక నిఘా ఉంచాలి.. జిల్లాల్లో 24 గంటల కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేసి ప్రజలకు తెలియజేయాలన్నారు. మీడియా సమావేశాలు నిర్వహించి సీజనల్ వ్యాధులపై ప్రజలను అప్రమత్తం చేయాలి.. మలేరియా విభాగం అడిషనల్ డైరెక్టర్‌ను కొత్తగూడెం పంపి, అక్కడి పరిస్థితిని సమీక్షించాలని ఆదేశించారు. ములుగు జిల్లాలో డెంగీతో వారం రోజుల్లోనే 10 మంది మరణించారంటూ కొన్ని మీడియా సంస్థల్లో అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని జిల్లా అధికారులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ ఏడాది జూన్



నుంచి జిల్లాలో వైద్యారోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉన్నారని పేర్కొన్నారు. గ్రామాల్లో క్యాంపుల నిర్వహణ, ఇంటింటి సర్వే, జ్వరాలపై అవగాహన చేపట్టామన్నారు. ఇప్పటివరకు 398 క్యాంపులు నిర్వహించి 24,678 మందికి వైద్య పరీక్షలు నిర్వహించామన్నారు. అందులో 1392 మంది జ్వరబాధితులను, 28 మంది మలేరియా బాధితులను గుర్తించామన్నారు. ఈ నెలలో డెంగీతో నలుగురు మరణించారని చెప్పారు. అయితే వారు గుండె జబ్బులు, ఊపిరితిత్తుల సమస్యలు, జాండిస్, సికిల్ సెల్ అనీమియా వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నట్టు వివరించారు.

# హైదరాబాద్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అద్భుతం



### హైదరాబాద్ నగరం శరవేగంగా అభివృద్ధి
### రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్

హైదరాబాద్,సెప్టెంబర్14 : బెంగళూరుతో పోల్చితే హైదరాబాద్ నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. ఇప్పటికే హైదరాబాద్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అద్భుతంగా డెవలప్ చేశామని తెలిపారు. హైదరాబాద్ జీనోమ్ వ్యాలీలో ఏడున్నర ఎకరాల్లో సింజీన్ సైంటిఫిక్ సొల్యూషన్స్ న్యూ క్యాంపస్‌కు ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. మంచి రాజకీయ నాయకుల వల్లే మంచి అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. మిగతా 7లో..

# వియత్నాంలో ఘోర అగ్ని ప్రమాదం..

### 56 మంది మృతి



హనోరం(వియత్నాం),సెప్టెంబర్14: వియత్నాంలో ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. రాజధాని హనోరులో 9అంతస్తుల భవనంలో జరిగిన ఈ అగ్ని ప్రమాదంలో 56మంది మరణించారు. వీరిలో నలుగురు చిన్నారులు వున్నారు. మరో 37మంది గాయపడ్డారని ప్రభుత్వ మీడియా తెలిపింది. మృతి చెందిన వారిలో 39మందిని గుర్తించినట్లు ప్రభుత్వ వార్తా సంస్థ వియత్నాం న్యూస్ తెలిపింది. గాయపడిన వారిని, మరణించిన వారిని వేర్వేరు ఆస్పత్రులకు తీసుకెళ్లడంతో మృతుల సంఖ్య స్పష్టం కాలేదు. అర్ధరాత్రి సమయంలో మంటలు చెలరేగాయి. ఆ భవనానికి ఎమర్జెన్సీ మార్గం లేదు. దాంతో ఆ భవనంలో చిక్కుకున్నవారు బయటపడడం చాలా కష్టమైంది. మిగతా 7లో..

# స్టాక్ మార్కెట్‌లో జోరు

### చరిత్ర సృష్టించిన నిఫ్టీ.. ఆల్ టైమ్ హైకి చేరిక



న్యూఢిల్లీ,సెప్టెంబర్14 : కొద్ది రోజులుగా స్టాక్ మార్కెట్‌లో జోరు కనిపిస్తోంది. మార్కెట్ నిరంతరం పెరుగుతూ.. తన పాత రికార్డులను బద్దలు కొడుతూ సరికొత్త వాటిని సృష్టిస్తోంది. ఇప్పుడు నిఫ్టీ మళ్లీ చరిత్ర సృష్టించింది. నిఫ్టీ ఈరోజు మళ్లీ ఆల్ టైమ్ హైని సెట్ చేసింది. అయితే, పెట్టుబడిదారులు నిఫ్టీ ఆల్ టైమ్ హై వద్ద లాభాలను బుక్ చేయాలా లేదా అనే ప్రశ్న తలెత్తుతుంది. మిగతా 7లో..

# ఇండియా కూటమికి రహస్య అజెండా

- కూటమికి సరైన నాయకులు లేరు
- సనాతన ధర్మాన్ని విమర్శస్తే ఊరుకోం
- సనాతన ధర్మం నిర్మూలనకు కూటమి కుట్ర!
- దాడులు కూడా చేస్తారేమో!!
- ఇండియా కూటమిపై ప్రధాని మోడీ విమర్శలు



న్యూఢిల్లీ,సెప్టెంబర్14 : సనాతన ధర్మాన్ని నిర్మూలించాలని ఇండియా కూటమి నేతలు అనుకుం టున్నారని ప్రధా నమంత్రి నరేంద్ర మోదీ ధ్వజమెత్తారు. స్వామి వివేకానంద, లోకమాన్య బాల గంగాధర్ తిలక్‌లకు స్ఫూర్తినిచ్చిన సనాతన ధర్మానికి వ్యతిరేకంగా.. బహిరంగంగానే వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ప్రచారాన్ని ఉధృతం చేశారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాల్లో ఆయన సుడిగాలి పర్యటన చేస్తున్నారు. మధ్యప్రదేశ్ లోని బినాలో ఎన్నికల సభలో పాల్గొన్నారు. రూ.45 వేల కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించారు. బినాలో రోడ్‌షో నిర్వహించారు మోదీ. విపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు మోదీ.. భారతీయులకు ఎంతో పవిత్రమైన సనాతన ధర్మాన్ని అంతం చేయడానికే ఇండియా కూటమి ఏర్పడిందన్నారు. ఇప్పటివరకు ఇండియా కూటమికి నేత లేదని విమర్శి ంచారు. దేశ ప్రజలను విడగొట్టడమే లక్ష్యంగా విపక్ష నేతలు పనిచేస్తున్నారని మండిపడ్డారు మోదీ. గురువారం మధ్య ప్రదేశ్‌లోని బినాలో రిమోట్ బటన్‌ను నొక్కి రూ.50,700 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. ఈ సందర్భంగా సనాతన ధర్మ వివాదంపై విపక్ష కూటమి భారత్‌పై ప్రధాని మోదీ తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. సనాతన ధర్మాన్ని విచ్ఛిన్నం చేయాలని విపక్షాల ఇండియా కూటమి కోరుకుంటోందని అన్నారు. అవినీతిని అరికట్టడం, మిగతా 7లో..

# హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం

### తీవ్ర ఇబ్బందులు పడ్డ వాహనదారులు

హైదరాబాద్,సెప్టెంబర్14 భాగ్య నగరంలోని పలు ప్రాంతాల్లో గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఈదురు గాలులు, ఉరుములతో కురిసిన వర్షానికి వివిధ పనులపై బయటకు వచ్చిన వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నగరంలోని మాదాపూర్, గచ్చిబౌలి, కొండాపూర్, నారాయణగూడ, హిమాయత్‌నగర్, కోఠి, అబిడ్స్, నాంపల్లి, బేగంబజార్, బషీర్‌బాగ్, లక్డీకాపుల్, బహదూర్‌పుర, చార్మినార్, బార్కస్, ఫలక్‌నుమా, చంపాపేట, సైదాబాద్, సరూర్‌నగర్, చైతన్యపురి, ఖైరతాబాద్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, కూకట్‌పల్లి, చింతల్, సుచిత్ర, సూరారం, నిజాంపేట, షేక్‌పేట, రాయదుర్గం తదితర ప్రాంతాల్లో రహదారులు జలమయమయ్యాయి. రోడ్లపై వాన నీరు చేరడంతో వాహన దారులు,బాటసారులుఇబ్బందులు పడ్డారు.

## ప్రజానాడి



## కార్మికులను రోడ్డున పడేయాలనుకున్నారు

- కార్మికులకు ఇబ్బంది రాకూడదనే బిల్లుపై గవర్నర్ అధ్యయనం
- విలీన బిల్లును గవర్నర్ ఆమోదించడం హర్షణీయం
- అవసరాన్ని బట్టి కరీంనగర్ అసెంబ్లీకి పోటీ చేస్తా
- బీజేపీ జాతీయ కార్యదర్శి బండి సంజయ్



# లిబియా అతలాకుతలం

### 20 వేలకు చేరువలో మృతుల సంఖ్య
### బీచ్ ఒడ్డున ఎక్కడ చూసిన శవాలు గుట్టలు



లిబియా, సెప్టెంబర్14 : ఆఫ్రికా దేశం లిబియా.. డేనియల్ తుపాను ప్రభావంతో ఒక్కసారిగా అతలాకుతలమైపోయింది. అక్కడ వరదల ధాటికి వేలాది మంది ప్రాణాలు కోల్పోవడం కలకలం సృష్టిస్తోంది. అయితే ఇప్పటి వరకు ఈ జల ప్రళయంలో ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 20 వేల వరకు ఉంటుందని అక్కడి అధికారులు అంచనా వేస్తున్నారు. మరో విషయం ఏంటంటే పదివేల మందికి పైగానే ప్రజలు వరదల్లో గల్లంతయ్యారు. అందులో ఇప్పటికీ కొంతమంది ఆచూకీ తెలియలేదు. అయితే ఈ విషాదానికి సంబంధించి అరేబియా టెలివిజన్‌తో డెర్నా మేయర్ అబ్దుల్‌మేనమ్ మాట్లాడారు. ఈ మహా విపత్తు కారణంగా నగరంలోని మరణాల సంఖ్య 18 వేల నుంచి 20 వేల వరకు ఉంటుందని అంచనా వేస్తున్నామని పేర్కొన్నారు. అలాగే అక్కడి బీచ్ ఒడ్డున ఎక్కడ చూసిన కూడా శవాలు చెల్లాచెదురుగా పడిన దృశ్యాలే కనిపిస్తున్నయంటూ వాపోయారు. వాటిని చూస్తూంటే ఎంతో బాధగా ఉందంటూ ఆవేదన వ్యక్తం చేస్తారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన శవాలను తగలపెట్టడానికి

# ఎట్టకేలకు ఆర్‌టిసి బిల్లుకు గవర్నర్ ఓకే

- గవర్నర్‌కు ఉద్యోగుల శుభాకాంక్షలు

2లో..



## చిరుత సంచారం.. భయం గుప్పెట్లో జనం

కామారెడ్డి,సెప్టెంబర్14 : కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం అక్కాపూర్‌లో చిరుత కలకలం సృష్టించింది. అక్కాపూర్ శివారులోని పొలం వద్ద లేగ దూడను చిరుత పులి ఎత్తుకెళ్లింది. పంట పొలాల్లో చిరుత పాదముద్రలను గుర్తించిన స్థానికులు పోలీసులు, అటవీ అధికారులకు సమాచారం అందించారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన అటవీ సిబ్బంది.. అవి పులిలేనని నిర్ధారించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఒంటరిగా వెళ్లొద్దని సూచించారు.

## రాష్ట్ర ప్రజలకు మరో ప్రతిష్ఠాత్మక రోడ్డు అందుబాటులోకి

### ప్రస్తుతం ఈ ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణం టెండర్ల దశలో

హైదరాబాద్, సెప్టెంబర్14 : రాష్ట్ర ప్రజలకు మరో ప్రతిష్ఠాత్మక రోడ్డు అందుబాటులోకి రానున్నది. కల్వకుర్తి నుంచి కొల్లాపూర్ వరకు నిర్మించే ఈ రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. కృష్ణా నదిపై 4 లేన్ల ఐకానిక్ కేబుల్ బ్రిడ్జి నిర్మాణం ద్వారా ఏపీలోని నంద్యాల వరకు సాగే ఈ రోడ్డుతో హైదరాబాద్-తిరుపతి మధ్య ప్రయాణ దూరం దాదాపు 50 కి.మీ. మేరకు తగ్గుతుంది. ప్రస్తుతం ఈ ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణం టెండర్ల దశలో ఉన్నది. ఏపీలో భూసేకరణ సమస్యల వల్ల ఈ రోడ్డు నిర్మాణం నత్తనడకన సాగుతున్నప్పటికీ తెలంగాణలో టెండర్ల ప్రక్రియ పూర్తికావడంతో పనులు చేపట్టారు. కల్వకుర్తి టౌన్‌లోని జంక్షన్ నుంచి ప్రారంభమైల్ నాగర్‌కర్నూ, కొల్లాపూర్, సోమశిలతోపాటు ఏపీలోని సంగమేశ్వరం, ఆత్మకూర్, వెలుగోడు మీదుగా నంద్యాల వరకు సాగే ఈ రోడ్డును కేంద్ర ప్రభుత్వం ఎన్‌హెచ్ 167కేగా ప్రకటించింది. ఇది కల్వకుర్తి జంక్షన్ వద్ద ఎన్‌హెచ్ 765తో అనుసంధానమవుతుంది. మొత్తం మూడు ప్యాకేజీలుగా విభజించిన ఈ రోడ్డును రూ.3,382 కోట్లతో నిర్మించనున్నారు. దీనిలో భాగంగా తెలంగాణలో 87 కి.మీ. రోడ్డు నిర్మాణానికి రూ.887 కోట్లు వెచ్చించనున్నారు. రాష్ట్రంలో 7 మేజర్, 24 మైనర్ జంక్షన్ల గుండా సాగే ఈ రోడ్డుపై 2 మేజర్, 33 మైనర్ బ్రిడ్జీలతోపాటు 4 అండర్‌పాస్‌లను నిర్మించనున్నారు.

## పాకిస్తాన్‌ను ఒంటరిగా చేయాలి

న్యూఢిల్లీ,సెప్టెంబర్14 : పాకిస్తాన్‌ను ఏకాకిని చేయాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రి, మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ వీకే సింగ్ అన్నారు. ఉగ్రమూకలను ప్రేరేపిస్తున్న పాకిస్తాన్ ఆట కట్టించాలంటే మనం ఆ దేశంపై ఒత్తిడి పెంచి వారిని ఏకాకిని చేయాలని పేర్కొన్నారు. పాకిస్తాన్ సరైన రీతిలో వ్యవహరించనంతవరకూ భారత్‌తో సాధారణ సంబంధాలు సాధ్యం కాదని పాక్‌కు తెలిసిరావాలని అన్నారు. జమ్ము కశ్మీర్‌లోని అనంత్‌నాగ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో కల్నల్ మన్‌ప్రీత్ సింగ్, మేజర్ ఆశిష్ ధోనక్, డీఎస్పీ హుమయూన్ భట్ మరణించిన నేపథ్యంలో వీకే సింగ్ ఈ వ్యాఖ్యలు చేయాలి. పాకిస్తాన్‌ను వేరు చేసి ఒంటరి చేస్తేనే ఏదైనా జరుగుతుంది..ఒత్తిడి తీసుకువరావాలి..కొన్ని సార్లు సినీ రంగానికి చెందిన వ్యక్తులు ముందుకు రావాలి..కొన్ని సార్లు క్రికెటర్లు చొరవ తీసుకోవాలి..ఏం చేసినా మనం పాకిస్తాన్‌ను ఏకాకిని చేయాలని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

## వైరస్‌తో రెండు రోజులు స్కూళ్లకు సెలవు

తిరువనంతపురం,సెప్టెంబర్14 : కేరళలో నిఫా వైరస్ కలకలం సృష్టిస్తోంది. ఈ నేపథ్యంలో కోజికోడ్ జిల్లాలోని అన్ని విద్యాసంస్థలకు రెండు రోజుల పాటు సెలవులు ప్రకటిస్తున్నట్లు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. గురు, శుక్రవారాల్లో సెలవులు అమల్లో ఉంటాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ రెండు రోజుల పాటు విద్యార్థులకు ఆన్‌లైన్ ద్వారా పాఠాలు బోధించవచ్చని పేర్కొన్నారు. యూనివర్సిటీల ఎగ్జామ్స్ విషయంలో ఎలాంటి మార్పులు లేవని, పరీక్షలు యథావిధిగా జరుగుతాయని స్పష్టం చేశారు. కేరళలో నిఫా వైరస్ కేసుల సంఖ్య ఐదుకు చేరుకుంది. 24 ఏండ్ల హెల్త్ వర్కర్‌కు నిఫా సోకినట్లు బుధవారం నిర్ధారణ అయింది. కోజికోడ్ జిల్లాలో నిఫా వైరస్ కారణంగా ఇద్దరు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. దీంతో జిల్లాలోని 7 గ్రామాలను కంటైన్మెంట్ జోన్లుగా ప్రకటించారు. ప్రస్తుతం వెలుగు చూసిన నిఫా వైరస్ బంగ్లాదేశ్ వేరియంట్ అని రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. ఇది మనుషుల నుంచి మనుషులకు వ్యాపించగలదని తెలిపింది. వైరస్ వ్యాప్తి తక్కువగా ఉన్నప్పటికీ మరణాల రేటు అధికమని ఆ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వీణాజార్జ్ తెలిపారు.

## ఇండియా కూటమిపై ప్రధాని మోడీ విమర్శలు

### సనాతన ధర్మాన్ని విమర్శస్తే ఊరుకోం

న్యూఢిల్లీ,సెప్టెంబర్14: ఇండియా కూటమిపై ప్రధాని మోదీ తీవ్ర విమర్శలు చేశారు. సనాతన ధర్మాన్ని ఆ కూటమి అంతం చేయాలని భావిస్తోందన్నారు.సనాతన ధర్మంపై డీఎంకే మంత్రి ఉదయనిధి స్టాలిన్ ఇటీవల వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. డెంగ్యూ, మలేరియాతో ఆ ధర్మాన్ని పోల్చారాయన. అయితే ఆ వ్యాఖ్యల నేపథ్యంలో దేశవ్యాప్తంగా చర్చ జరిగింది. వివాదాస్పద వ్యాఖ్యలను అనేక మంది ఖండించారు. తాజాగా ప్రధాని మోదీ ఇవాళ ఓ మీటింగ్‌లో ఆ అంశాన్ని తన ప్రసంగంలో ప్రస్తావించారు. మధ్యప్రదేశ్‌లోని బినాలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

## జువెనైల్ హోమ్‌లో చిన్నపిల్లలపై దాడులు

ఆగ్రా,సెప్టెంబర్14 : అది బాల నేరస్తులు ఉండే జువెనైల్ హోమ్. అక్కడికి వచ్చే పిల్లలకు రక్షణ కల్పించడంతోపాటు, వాళ్లకు సంస్కారం నేర్పడం ఆ జువెనైల్ హోమ్ సూపరింటెండెంట్ బాధ్యత. కానీ ఆమె తీరు అందుకు భిన్నంగా ఉంది. పిల్లలపై ఆమె నిత్యం దాడులు చేస్తున్నది. వాళ్లను ఇష్టం వచ్చినట్లుగా కొడుతున్నది. తాజాగా ఓ బాలికను జువెనైల్ హోమ్ సూపరింటెండెంట్ పూనమ్ పాల్ చెప్పుతో విచక్షణారహితంగా కొట్టింది. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు హోమ్‌లోని సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి. ఈ వీడియో సోమవారం వెలుగులోకి వచ్చింది. మంగళవారం అలాంటిదే మరో వీడియో బయటపడింది. ఆ వీడియోలో హోమ్ సూపరింటెండెంట్ పూనమ్ పాల్ ఓ బాలికను కాళ్లు, చేతులు కట్టేయించి ఓ మంచం పక్కనే పడేయించింది. ఈ రెండు ఘటనలపై ఉన్నతాధికారులు దర్యాప్తు జరిపారు. క్రూరంగా వ్యవహరిస్తున్న హోమ్ సూపరింటెండెంట్ పూనమ్ పాల్‌ను విధుల నుంచి సస్పెండ్ చేశారు. పూనమ్ పాల్ గతంలో ప్రయాగ్ రాజ్ జువెనైల్ హోమ్ సూపరింటెండెంట్‌గా పనిచేసినప్పుడు కూడా పిల్లలపట్ల ఇంతే క్రూరంగా వ్యవహరించారని అధికారుల విచారణలో తేలింది. కాగా, పిల్లలపట్ల క్రూరంగా వ్యవహరించినందుకు హోమ్ సూపరింటెండెంట్ పూనమ్‌పాల్‌తోపాటు ఆమెకు సహకరించిన హోమ్ సిబ్బందిని కూడా విధుల నుంచి తొలగించినట్లు ఆగ్రా డివిజన్ కమిషనర్ రీతూ మహేశ్వరి తెలిపారు.

# ఎట్టకేలకు ఆర్‌టిసి బిల్లుకు గవర్నర్ ఓకే

- గవర్నర్‌కు ఉద్యోగుల శుభాకాంక్షలు



హైదరాబాద్-ప్రజామంటలు(సెప్టెంబర్-14) : టీఎస్ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ రాష్ట్రప్రభుత్వం తీసుకొచ్చిన బిల్లును గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఆమోదం తెలిపారు. దీంతో ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు ప్రభుత్వ ఉద్యోగులుగా మారారు. ఈ సందర్భంగా ఆర్టీసీ ఉద్యోగులకు, కార్మికులకు గవర్నర్ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన బిల్లుకు నెల రోజుల తర్వాత గవర్నర్ ఆమోదం తెలిపారు. తాను చేసిన 10 సిఫారసుల విషయంలో ప్రభుత్వ స్పందనపై సంతృప్తి చెందినట్లు గవర్నర్ పేర్కొన్నారు. ఆరు దశాబ్దాలకు పైగా కార్పొరేషన్‌గా కొనసాగిన రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను ప్రభుత్వంలో విలీనం చేస్తూ సీఎం కేసీఆర్ సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ నిర్ణయంతో 43 వేల 373 మంది ఆర్టీసీ కార్మికుల జీవితాల్లో కేసీఆర్ వెలుగులు నింపారు. నెల రోజుల క్రితం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఆర్టీసీ బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టి, ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆర్టీసీ బిల్లుకు గవర్నర్ ఆమోదం తెలుపడంతో.. ఎన్నో ఏండ్లుగా ఎదురు చూస్తున్న ఆర్టీసీ కార్మికుల ఆకాంక్ష ఫలించింది. తెలంగాణ ఆవిర్భావం తర్వాత ఆర్టీసీ నష్టాలను పూడ్చుకుంటూ క్రమంగా లాభాల్లోకి తెచ్చే క్రమంలో కరోనా వల్ల ఇబ్బందులు ఎదురయ్యాయి. అయినా కేసీఆర్ వెనుకడుగు వేయలేదు. వేలాదిమంది ఉద్యోగుల జీవితాలతో ముడి పడి ఉన్నందున ఆర్టీసీని ఆదుకోవాలని కేసీఆర్ నిర్ణయించారు. లక్షలాదిమంది ప్రజలను వారి గమ్యస్థానాలకు చేరుస్తూ జనం హృదయాల్లో ఆత్మీయ చిరునామాగా నిలిచిన ఆర్టీసీకి అండదండలు అందించారు.కేసీఆర్ నాయకత్వంలో జరిగిన తెలంగాణ ఉద్యమంలో ఆర్టీసీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఉద్యమ చరిత్రలో మైలురాయిగా నిలిచిన సకల జనుల సమ్మెలో పాల్గొన్నారు. జీతాలు లేక వారి కుటుంబాలు ఎన్ని ఇబ్బందులు పడినా ఉద్యమానికి ఊపిరు లూదారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత దేశంలో ఏ రాష్ట్రం కూడా ఇవ్వని విధంగా ఆర్టీసీ ఉద్యోగులకు 43 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చి వేతనాలు పెంచారు. ఇతరత్రా సదుపాయాలు కల్పించారు. ఆర్టీసీ మనుగడకు వెయ్యి కోట్ల రూపాయలు కేటాయించి భరోసా కల్పించారు.

# బీజేపీ పోరాటాలను అణిచి వేసేందుకు కేసీఆర్ ప్రయత్నం

- బీజేపీ చీఫ్ కిషన్‌రెడ్డి



హైదరాబాద్-ప్రజామంటలు(సెప్టెంబర్-14) : బీజేపీ పోరాటాలను అణిచి వేసేందుకు కేసీఆర్ ప్రయత్నం చేస్తున్నారని తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్‌రెడ్డి ఆరోపించారు. గురువారం బీజేపీ కార్యాలయంలో 24 గంటల ఉపవాస దీక్షను విరమించిన అనంతరం కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... పోరాటం చేసి తెచ్చుకున్న తెలంగాణలో ఏ ఒక్క వర్గానికి నిరసన తెలియజేసే పరిస్థితి లేదన్నారు. ముఖ్యమంత్రి రాజ్యాంగం ఇచ్చిన హక్కులను కాలరాస్తున్నారని మండిపడ్డారు. బయట ఉద్యమాలు చేయవద్దు, అసెంబ్లీలో మాట్లాడవద్దు అన్నట్లు కేసీఆర్ వ్యవహరిస్తున్నార న్నారు. శాంతియుతంగా నిరసన చేస్తుంటే బీజేపీ కార్యకర్తలపై విపరీతంగా దాడులు చేశారని.. ఈ దాడులలో అనేక మంది కార్యకర్తలకు గాయాల య్యా యన్నారు. "నీవు తెలంగాణ యువతకు ఇచ్చిన హామీలను నెరవే ర్చని కోరాం. తెలంగాణ వేస్తే నా తమ్ముళ్లకు, అన్నలకు, అక్కలకు, చెల్లెళ్లకు ఉద్యోగాలు వస్తాయని లేఖలు రాసి ఆత్మహత్య చేసుకున్నారు. కారుకూ తలు కూసే కేసీఆర్ కుటుంబం, బీఆర్ఎస్ నేతలు హామీ లను నెరవేర్చలేదు. నాకు ఉద్యోగం రాదన్న బాధతో మరోమారు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు యువత. తొమ్మిదిన్నర సంవత్సరాలుగా ఒక్క టీచర్, లెక్చరర్, ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయని దుర్మార్గపు ప్రభుత్వం ఇది. నియామక పరీక్షలు నిర్వహించే టీఎస్పీఎస్సీలో కూడా ఖాళీలు ఉన్నాయి. ప్రతి నెలాఎలాంటిలోటూ పాట్లు లేకుండా కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో నియా మకాలు చేస్తున్నాం. పేపర్ లీకేజ్ అయితే పరీక్షలకు సిద్ధమైన యువకులు కుటుంబం ఎంత బాధపడుతుందో ఆలోచన చేశావా కేసీఆర్. ఆ నాడు 369మంది యువకులు పోలీసు తూటాలకు బలైంది ఈ నియామకాల కోసమే . తెలంగాణ ఉద్యమంలో కూడా ఈ స్థాయి లో అప్పటి ప్రభుత్వం ఇంత దుర్మార్గంగా వ్యవహరించలేదు. నేడు పోలీసులు వ్యవహరించిన తీరుగా ఉద్యమంలో పోలీసులు వ్యవహరించి ఉంటే నీ కొడుకు, కూతురు అమెరికా పారిపోయే వారు.కేసీఆర్ ఏనాడూ సకల జనుల సమ్మె, సాగర హారంలో పాల్గొన లేదు. ఉద్యమ పోరాటం నుంచి పారిపోయిన వ్యక్తి మీ అయ్య కేటీఆర్. మీ సర్టిఫికెట్ మాకు అవసరం లేదు. ప్రజల ఆశీస్సులు మాపై ఉన్నాయి. తెలంగాణ రాకముందు మనను కాంగ్రెస్ పార్టీ దోచుకుంది .. ఉద్యమకారులను కాల్చి చంపింది. కాంగ్రెస్ హయాంలో పోలీసులు కాల్పులు తెలంగాణ ప్రజలు మరువకూడదు. తెలం గాణ సమాజంపై కాంగ్రెస్ పార్టీ దుర్మార్గంగా వ్యవహరించిందో ప్రజలు గుర్తుంచుకోవాలి. ఎన్నికల్లో చిన్న పొరపాటు జరిగినా ప్రజాస్వామ్యం మరచిపోవాలి.. నిజాం పాలన ఎదురు చూడాల్సి వస్తుంది. తెలంగాణ సమాజమా మేలుకో .. అర్థం చేసుకోండి. సోనియా, కేసీఆర్ కుటుంబాలు అత్యంత సన్నిహితమైన కుటుంబాలే. కాంగ్రెస్‌ను సమర్థిస్తే బీఆర్ఎస్‌ను సమర్థించినట్టే... బీఆర్ఎస్‌ను సమర్థిస్తే కాంగ్రెస్‌ను సమర్థించినట్టే. ఈ రెండు పార్టీలు తెలంగాణా ప్రజల పాలిట శాపంగా మారుతాయి. ఈ రెండు పార్టీలకు గురువు అసదుద్దీన్ ఓవైసీ... ఆయన ఏది రాసిస్తే వాళ్ళు అదే మాట్లాడుతారు. మీ కుటుంబం నుంచి మేం పాటాలు నేర్చుకోవాల్సిన అవసరం లేదు కేసీఆర్. కల్వకుంట్ల కుటుంబం, ఎంఐఎం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుంది. బీజేపీ అధికారంలోకి వస్తే అన్ని ఖాళీలను భర్తీ చేస్తుందిజ. ఎలాంటి పొరపాట్లు లేకుండా యూపీఎస్సీ తరహాలో టీఎస్పీఎస్సీ ద్వారా ఉద్యోగాలు ఇస్తాం. నిరుద్యోగుల ఆకాంక్ష లు నెరవేరుస్తాం... ముద్రా రుణాల ద్వారా యువతను ఉద్యోగాలు ఇచ్చే లా తీర్చి దిద్దుతాం. నిన్న (బుధవారం) ఇందిరా పార్క్‌లో బీజేపీ కార్యకర్తలు పోలీసులకు చెమటలు పట్టించి, కేసీఆర్ గుండెల్లో గుబులు రేపేలా చేసిన వారికి నేను సెల్యూట్ చేస్తున్నాను" అంటూ కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# అభివృద్ధి అంటేనే సిఎం కెసిఆర్

- స్వాతంత్ర్యం వచ్చినా తరువాత ఎప్పుడైనా ఇలాంటి అభివృద్ధి చూశామా..?
- ప్రతిపక్షాలకు సిఎం కెసిఆర్ ముందు నిలబడే ధైర్యం కూడా లేదు
- విలేకరుల సమావేశంలో మంత్రి తలసానిశ్రీనివాస్‌యాదవ్



కామారెడ్డి సెప్టెంబర్14 : సీఎం కేసీఆర్ వచ్చిన తర్వాత జరిగిందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సీఎం నాయకత్వంలో రాష్ట్రమంతటా అద్భుతాలు జరిగాయని వెల్లడించారు. కామారెడ్డి పర్యటనలో ఉన్న తలసాని మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కరెంట్, సాగునీరు, తాగునీరు మెరుగుపడ్డాయని చెప్పారు. మిషన్ కాకతీయ ద్వారా భూగర్భ జలాలు పెరిగాయన్నారు. గ్రామీణ వ్యవస్థ, కులసంఘాలను బలోపేతం చేయడానికి అనేక సంక్షేమ పథకాలను తీసుకురావడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఒక్క అవకాశం ఇవ్వండి అని అడుగుతుంది.. స్వతంత్రం వచ్చిన తర్వాత పాలించింది వారే కదా.. అప్పుడు సాధ్యం కానీ అభివృద్ధి ఇప్పుడు సాధ్యమవుతుందా? అని ప్రశ్నించారు. తెలంగాణ పండుగలు విశ్వవ్యాప్తంగా జరుపుకునే విధంగా మారాయని వెల్లడించారు. కామారెడ్డి నియోజికవర్గం నుంచి సీఎం కేసీఆర్ పోటీ చేయడం కామారెడ్డి ప్రజల అదృష్టమని, అత్యధిక మెజార్టీతో గెలిపించి కామారెడ్డి నియోజకవర్గ ప్రజలు చరిత్ర సృష్టించాలన్నారు. కేసీఆర్ స్వయాన పోటీ చేయడంతో కామారెడ్డి నియోజకవర్గం మరింతగా అభివృద్ధి చెందనుందని వెల్లడించారు. మత విద్వేషాలు రెచ్చగొడుతూ ఓ పార్టీ ప్రజల మధ్య గొడవలు పెంచుతుందని విమర్శించారు. ఎన్నికల సందర్భంగా కర్ణాటక మేనిఫెస్టోలో పెట్టిన పథకాలను ఒక్కటి కూడా అమలు చేయడం లేదని విమర్శించారు. 45, 50 ఏండ్లు పాలించి ఏమీచేయని కాంగ్రెస్ మళ్లీ ఒక అవకాశం ఇవ్వమంటుందని ఆగ్రహం వ్యక్తంచేశారు. అమలుకాని హామీలు ప్రకటించిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మరని స్పష్టం చేశారు. మతాల పేరు చెప్పుకునే ప్రభుత్వం కేంద్రంలో ఉందన్నారు. పట్టణ ప్రగతి కార్యక్రమంలో రూ. 100 కోట్లతో కామారెడ్డి పట్టణంలో అభివృద్ధి జరిగిందని మంత్రి అన్నారు. రానున్న ఎన్నికల్లో గెలిచేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, ఆ తర్వాత కూడా మరింత అభివృద్ధి కొనసాగుతుందని చెప్పారు. ప్రజల అవసరాలు, జీవన ప్రమాణాలు పెంచడానికి తెలంగాణ ప్రభుత్వం ఎంత చేస్తుందో మనం చూస్తున్నామని తెలిపారు. భారత దేశంలో ప్రతి గ్రామ పంచాయతీకి ట్రాక్టర్ ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పోటీ చేయడం వల్ల వచ్చే 3, 4 ఏండ్లలో కామారెడ్డి రూపురేఖలు మారుతాయన్నారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి కోసం తెలంగాణ ప్రభుత్వం పాటు పడుతుందని వెల్లడించారు. వచ్చే ఎన్నికల్లో అద్భుతమైన, ఊహకందని మెజారిటీని ప్రజలు ఇవ్వాలని పిలుపునిచ్చారు.

# ఆన్‌లైన్‌లో సుప్రీంకోర్టు కేసుల డేటా

### 'నేషనల్ జ్యుడిషియల్ డేటా గ్రిడ్'కు అనుసంధానం

### భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్



న్యూఢిల్లీ,సెప్టెంబర్14 : సుప్రీంకోర్టులో పెండింగ్ కేసులు, పరిష్కారమైన కేసుల వివరాలు ఇకపై ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉండనున్నాయి. నేషనల్ జ్యుడిషియల్ డేటా గ్రిడ్ పోర్టల్(ఎన్‌జేడీజీ)కు సుప్రీంకోర్టును త్వరలో అనుసంధానిస్తామని సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ గురువారం ప్రకటించారు. ఈ నిర్ణయం వల్ల న్యాయవ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం పెరుగుతుందని సీజేఐ అభిప్రాయపడ్డారు. ఈ క్రమంలో ఇప్పటివరకు కింది స్థాయి కోర్టుల నుంచి హైకోర్టు డేటాను పొందుపరిచే ఎన్‌జేడీజీ పోర్టల్‌లో త్వరలో సుప్రీంకోర్టుల కేసుల వివరాలు కూడా అందుబాటులోకి రానున్నాయి. ఇది చరిత్రాత్మకమైన రోజు. సుప్రీంకోర్టులో పెండింగ్, పరిష్కారమైన కేసుల వివరాలు త్వరలో ఎన్‌జేడీజీ పోర్టల్‌లో చూసుకోవచ్చు. సంవత్సరాలవారీగా పెండింగ్‌లో ఉన్న కేసుల గురించి తెలుసుకోవచ్చు. ఎన్‌జేడీజీలో సుప్రీంకోర్టు డేటాను అప్‌లోడ్ చేయడం వల్ల న్యాయవ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం పెరుగుతుంది' అని సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న దిగువస్థాయి కోర్టుల నుంచి హైకోర్టుల స్థాయి వరకు డేటా ఎన్?జేడీజీలో అందు బాటులో ఉంటుంది. ఇందులో పెండింగ్, పరిష్కారమైన కేసుల వివరాలు ఉంటాయి. రెండు రోజుల క్రితం (సెప్టెంబరు 12) భారత శిక్షాస్మృతిలోని రాజద్రోహం నిబంధనకు చట్టబద్ధతను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు .. ఐదుగురు సభ్యులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనానికి బదిలీ చేసింది. విస్తృత ధర్మాసనానికి బదిలీ చేసే నిర్ణయాన్ని వాయిదా వేయాలన్న కేంద్ర ప్రభుత్వ అభ్యర్థనను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం తోసిపుచ్చింది. సంబంధిత పత్రాలను సీజేఐ ఎదుట ఉంచాలని.. తద్వారా రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటుపై తదుపరి చర్యలు తీసుకుంటారని రిజిస్ట్రీని ఆదేశించింది. పాత చట్టాల స్థానంలో కొత్త చట్టాలను తీసుకొస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు నివేదించింది. అందుకు సంబంధించిన బిల్లులు ప్రస్తుతం పార్లమెంటు స్థాయీసంఘం పరిశీలనలో ఉన్నట్లు గుర్తు చేసింది. అయితే కొత్త చట్టం అమల్లోకి వచ్చినప్పటికీ.. రాజద్రోహానికి సంబంధించిన 124ఏ నిబంధన అమల్లో ఉన్నంత కాలం.. ఆ సెక్షన్ కింద విచారణ కొనసాగే అవకాశం ఉందని సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. ఆ కోణంలో నిబంధనపై మదింపు జరగాల్సిన అవసరం ఉందని పేర్కొంది.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి... ఇద్దరికి గాయాలు

ములుగు,సెప్టెంబర్14 : జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదంచోటు చేసుకుంది. కారును బొలెరో వాహనం ఢీ కొట్టడంతో ఓ వ్యక్తి మృతి చెందగా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషాదకర సంఘటన ములుగు జిల్లా తాడ్వాయి సమీపంలో గురువారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..ఖమ్మం జిల్లాకు చెందిన రాం కుమార్ అనే వ్యక్తి కారులో హైదరాబాద్ నుంచి ఏటూరు నాగారం వస్తు న్నాడు. ఈ క్రమంలో తాడ్వాయి సమీపంలోని 163వ జాతీయ రహ దారిపై బొలెరో వాహనం కారు ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో రాంకుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ప్రమాదంలో మరో ఇద్దరికి తీవ్ర గాయాల య్యాయి. క్షతగాత్రులను ములుగు దవాఖా నకు తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## యాదాద్రి ఆలయంలో గాదరి కిశోర్‌కుమార్ పూజలు

### కుటుంబ సమేతంగా హాజరై ప్రత్యేక పూజలు



యాదాద్రి భువనగిరి,సెప్టెంబర్14 : సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ప్రతిపక్ష పార్టీల్లో వణుకు పుట్టిస్తున్నది. ప్రతిపక్షాలు విమర్శించే స్థాయి లేకుండా తెలంగాణలో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగు తున్నాయని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ అన్నారు. గురువారంయాదగిరి గుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకుని.. ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ సంప్రదాయ ప్రకారం స్వాగతం పలికి అర్చకులు వేద ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సతీమణి కమల పుట్టినరోజు సందర్భంగా స్వామి వారిని దర్శించుకున్నట్లు వెల్లడించారు. స్వామి వారి ఆశీస్సులు కేసీఆర్ పై ఉండాలని, కేసీఆర్ ఆశీస్సులు మాపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. సాధారణ ఎన్నికలకు వెళ్లేందుకే తాము సిద్ధంగా ఉన్నామని, జమిలి ఎన్నికలు స్పష్టత లేదన్నారు. పార్లమెంట్ కమిటీ జమిలి పై నిర్ణయం తీసుకుంటుందని పేర్కొన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయన్నారు.

జీ20 నేతలకు కానుక ఇవ్వడం ఎంతో గర్వంగా ఉంది

## ప్రముఖ వ్యాపార దిగ్గజం ఆనంద్ మహీంద్ర

న్యూఢిల్లీ,సెప్టెంబర్14 : భారత్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన జీ20 శిఖరాగ్ర సమావేశాలు విజయవంతంగా ముగిసిన విషయం తెలిసిందే. అమెరికా అధ్యక్షుడు మొదలు దేశాధినేతలు ఈ సమ్మిట్‌కు తరలిరాగా, భారత ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ వేడుక లను నిర్వహించింది. ఈ క్రమంలోనే సమావేశాలు ముగిసిన తర్వాత తిరుగు ప్రయాణమైన విదేశీ నేతలకు భారత ప్రభుత్వం ఎన్నో కానుకలు ఇచ్చి సత్కరించింది. భారతదేశంలోని పలు ప్రాంతాలకు ప్రత్యేకంగా నిలిచే వస్తువులను కేంద్ర ప్రభుత్వం కానుకగా అందించింది. జీ20 సమ్మిట్‌కు హాజరైన విదేశీ నేతలకు అందించిన కానుకల్లో అరకు కాఫీ ఒకటి. ప్రత్యేకంగా ప్యాక్ చేసిన కాఫీని దేశాధినేతలకు అందించారు. ఇదే అంశంపై ప్రముఖ వ్యాపార దిగ్గజం ఆనంద్ మహీంద్ర స్పందించారు. ప్రస్తుతం అరకు బోర్డ్ చైర్మన్‌గా సేవలందిస్తున్న ఆనంద్.. ప్రపంచ స్థాయిలో అత్యుత్తమ నాణ్యమైన వస్తువులను ఉత్పత్తి చేయగల భారతదేశ సామర్థ్యానికి ప్రధాన ఉదాహరణ అరకు కాఫీ అని ప్రశంసించారు. ఇదే విషయమై ట్వీట్ చేస్తూ.. 'అరకు కాఫీ దేశాధినేలకు కానుకగా ఇవ్వడం నన్ను ఎంతో గర్వపడేలా చేసింది. ప్రపంచంలోనే అత్యుత్తమమైన, భారత్ లో పెరిగిన రకానికి ఇది కచ్చితమైన ఉదాహరణ. అరకు కాఫీని గిఫ్ట్‌గా ఇవ్వడంపై నేను ఎక్కువ మాట్లాడలేను' అంటూ ట్వీట్ చేశారు. ఇక జీ20 సమావేశం నుంచి వెనుదిరుగుతున్న విదేశీ నేతలకు కేంద్రం అరకు కాఫీలను గిఫ్ట్‌గా ఇస్తున్న వీడియోను షేర్ చేస్తూ ఆనంద్ మహీంద్ర ఈ ట్వీట్ చేశారు. అరకు కాఫీకి ఎంతటి ప్రాముఖ్యత ఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఏపీలోని అరకు కొండ ప్రాంతాల్లో సేంద్రీయ తోటల్లో ఈ కాఫీని పండిస్తుంటారు. రుచికి పెట్టింది పేరైన అరకు కాఫీకి ప్రపంచ వ్యాప్తంగా భలే గిరాకీ ఉంది. నంది ఫౌండేషన్ ద్వారా అరకు కాఫీ ప్రపంచ స్థాయికి చేరింది, 2008లో ఈ ఫౌండేషన్‌ను ఏర్పాటు చేశారు.

## జగన్ దంపతులకు నోటీసులు

అమరావతి,సెప్టెంబర్14 : సీఎం జగన్, ఆయన సతీమణి, సాక్షి ఎండీ భారతీరెడ్డిలకు కోర్టు నుంచి నోటీసులు అందాయి. ప్రభుత్వ పథకాల సమాచారంతో పాటు ఎక్కువ రీచ్ ఉండే పత్రికను కొనాలని గతంలో ఏపీ ప్రభుత్వం జీవో జారీ చేసింది. వలంటీర్లకు, సచివాలయ సిబ్బందికి ఒక్కొక్కరికి రూ. 200 చొప్పున మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దొడ్డిదారిన ఈ జీవో ఇచ్చి పరోక్షంగా సాక్షి పేపరు సర్క్యులేషన్ ను పెంచడంపై ఉషోదయా పబ్లికేషన్స్ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ ఉత్తర్వులను సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఏపీ హైకోర్టులో కాకుండా ఢిల్లీ హైకోర్టులో విచారణ చేపట్టాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో భాగంగా నోటీసులను స్థానిక మంగళగిరి కోర్టు ద్వారా ఢిల్లీ హైకోర్టు సెర్వ్ చేయించింది. నేడు నోటీసులు తీసుకుని సీఎం క్యాంపు కార్యాలయానికి కోర్టు సిబ్బంది వచ్చినట్టు తెలుస్తోంది.

## గ్రామ పంచాయతీ తనిఖీ



తరిగొప్పుల సెప్టెంబర్ 14 (ప్రజామంటలు): మండలంలోని అబ్దుల్ నాగారం గ్రామ పంచాయతీ నందు మండల పంచాయతీ అధికారి అగా మిస్బా అలం గురువారం తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలో భాగంగా గ్రామ పంచాయతీ రికార్డులు నిర్వహణ, పల్లె ప్రగతి కార్యక్రమం అయిన వైకుంఠధామం, నర్సరీ, తడి చెత్త మరియు పొడి చెత్త నిర్వహణ, పచ్చదనం కార్యక్రమం సామూహిక మొక్కలు, పల్లె ప్రకృతి వనాలు, బృహత్ పీపీవీ, గ్రామంలో డ్రైనేజీల నిర్వహణ మరియు వర్షాకాలంలో వర్షాలు పడుతున్నందున గ్రామంలో సిబ్బందితో కలిసి ప్రతివారం డ్రై డే పాటిస్తూ, గ్రామంలో నీరు ఎక్కడ నిలువ ఉంచకుండా ఆయిల్ బాల్ వేయాలని, అలాగే ప్రజలు ఎలాంటి డెంగ్యూ రోగాల బారిన పడకుండా ఫాగింగ్ చేయాలని పంచాయతీ కార్యదర్శి నరేష్ కు చెప్పారు. ఈ కార్యక్రమాలు ప్రతిరోజు నిరంతర కొనసాగించాలని గ్రామపంచాయతీ కార్యదర్శికి తెలియజేశారు.

## గౌతమ్ హై స్కూల్లో యన్.సీ.సీ ప్రారంభోత్సవం




కోరుట్ల సెప్టెంబర్ 14 (ప్రజామంటలు): కోరుట్ల పట్టణంలోని గౌతమ్ ఉన్నత పాఠశాల లో జాతీయ క్యాడెట్ కార్ప్స్ యన్. సీ.సీ. ని కమాండింగ్ ఆఫీసర్ విద్యార్థుల యొక్క దేహదారుఢ్యాన్ని పరీక్షించి అర్హత సాధించిన విద్యార్థుల ను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ యం. ఏ. గఫార్ మాట్లాడుతూ మా పాఠశాలలో యన్.సీ.సీ ప్రారంభించడం సంతోషమని యన్.సీ.సీ. వల్ల విద్యార్థుల మానసిక, శారీరక దృఢత్వం ఏర్పడి విద్యార్థుల మెదడు చురుకుగా పనిచేస్తుందని దీని వల్ల వారు చదువులో రాణిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల జాయింట్ సెక్రటరీ అఫ్రోజ్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సాయి జీనియస్ హైస్కూల్లో హిందీ దివస్ వేడుకలు




కోరుట్ల సెప్టెంబర్ 14 (ప్రజామంటలు): కోరుట్ల పట్టణంలోని భీమునిదుబ్బలో గల సాయి జీనియస్ హై స్కూల్ లో జాతీయ హిందీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించి విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ చౌక్రి రమేష్ చేతుల మీదుగా బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కరస్పాండెంట్ చౌకి రమేష్ మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వం హిందీ భాషను గుర్తించి భారతదేశం అధిక మంది మాట్లాడే భాషగా గుర్తించి భారతదేశానికి హిందీ భాష వల్ల ఎంత ప్రయోజనము ఉందో తెలిపారు ఆ భాషను జాతీయ భాషగా గుర్తించి ఆ భాషాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నది దీనిలోని భాగంగా విద్యార్థులకు పాఠశాలలో భాషాభివృద్ధిపై సరియైన అవగాహన కల్పిస్తున్న హిందీ ఉపాధ్యాయులు గణేష్, శిరీష మేడంను అభినందించారు ఈ, కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపాల్ సుధ మాట్లాడుతూ... హిందీ భాష నేర్చుకోవడం వలన భారతదేశం పూర్తిగా అవగాహన కలుగుతుందని భారతదేశంలో ఎక్కడైనా పర్యటించవచ్చని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రసూల్ పల్లిలో మహిళ అదృశ్యం

### ఆరు రోజులైనా ఆచూకీ లేదు!?



భీమదేవరపల్లి సెప్టెంబర్ 14 (ప్రజామంటలు): మండలంలోని రసూల్ పల్లి గ్రామంలో ఓ మహిళ ఆరు రోజులుగా కనిపిం చకుండా పోయింది. ఈ నెల 9 న, మల్లారంలో హైదరాబాద్ బస్సు ఎక్కి అక్కడికి చేరుకోలేదు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి వెతుకుతున్నారు. గత ఆదివారం పోచమ్మ తల్లి బోనాల కోసం రసూల్ పల్లి వచ్చిన ముక్కెర వినోద తిరుగు ప్రయాణంలో ఇంటికి (హైదరాబాద్) చేరుకోలేదు. దీంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు రాత్రంతా వెతికి... చివరికి సోమవారం ములుకనూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అయితే ఆరు రోజులు గడుస్తున్నా ఆమె ఆచూకీ ఇంకా తెలియకపోవడంతో కుటుంబ సభ్యుల్లో భయాందోళనలు నెలకొన్నాయి. ఎఫ్ఐఆర్ నమోదు చేసుకుని పోలీసులతో పాటు, కుటుంబ సభ్యులు వెతుకుతున్నారు. కానీ అదృశ్యమై ఆరు రోజులవుతున్న ఇంకా ఆమె ఆచూకీ దొరకపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. ఆచూకీ తెలిసినవారు 7993146345, 9652605244 కు వివరాలు తెలపాల్సిందిగా కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

# కొత్త రేషన్ కార్డులు, ఆసరా పింఛన్ల జాడలేదు

### మాజీ మంత్రి హనుమంతరావు



హుస్నాబాద్ సెప్టెంబర్14 (ప్రజామంటలు): సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి హనుమంతరావు మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి స్థానిక "అంబేద్కర్ చౌరస్తా నుండి ఎస్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్ వరకు తిరగబడదాం, తరిమి కొడదాం" అనే నినాదంతో ర్యాలీ నిర్వహించారు అనంతరం మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడు తూ.... బిఆర్ఎస్ ప్రభుత్వం ఇంటికో ఉద్యోగం ఇస్తానని హామీ ఇచ్చి లక్షల మంది యువతను ఉపాధికి దూరం చేశారని అన్నారు అలాగే కేజీ టు పీజీ ఉచిత విద్యుత్ తీసుకొస్తానని చెప్పి విద్యకు దేశంలోనే అతి తక్కువ బడ్జెట్ కేటాయిస్తూ పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్నారన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం 2018 నుంచి కొత్తగా రేషన్ కార్డులను ఆసరా పింఛన్లు మంజూరు చేయలేదని నిత్యవసర ధరలు బస్సు కరెంటు చార్జీలు నీటి బిల్లులు విపరీతంగా పెంచి సామాన్యుడి బతుకుని ఆగం చేశారన్నారు అలాగే దళిత గిరిజనులకు మూడెకరాల భూమి ఇస్తానని ముంచారని ఋణమాఫీ హామీని అటకెక్కిం చారని ఒక్కో రైతు కుటుంబంపై రెండు లక్షల అప్పుల భారం మోపార న్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోలిశెట్టి శివయ్య, కెడం లింగమూర్తి, బంక చందు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండల స్థాయి స్కూల్ గేమ్స్ 2023 ప్రారంభం



ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 14 (ప్రజామంటలు): మండల స్థాయిలో కబడ్డీ, కోకో, వాలీబాల్ మరియు అథ్లెటిక్స్ క్రీడలలో బాలురు మరియు బాలికల నుండి ఉత్తమ క్రీడాకారులను ఎంపిక చేసి జిల్లా స్థాయి క్రీడల ఎంపిక కై క్రీడాకారులను పంపించుటకు, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ (ఎస్జిఎఫ్) 2023 ఉత్తమ మండల స్థాయి క్రీడాకారుల ఎంపిక పోటీలను గౌరవ ఇబ్రహీంపట్నం గ్రామ సర్పంచ్ నేమూరి లత సత్యనారాయణ ప్రారంభించారు. లత సత్యనారాయణ మాట్లాడుతూ దృఢమైన శరీరం లోనే దృఢమైన మానసిక బలం ఉంటుందని, ప్రతి వ్యక్తికి బుద్ధి బలం, కండ బలం, గుండె బలం చాలా అవసరమని విద్యార్థులు ఆటల్లో రాణిస్తే ఈ మూడు వారికి సమకూరుతాయని, జిల్లా స్థాయిలో మరియు రాష్ట్ర స్థాయిలో ఇబ్రహీంపట్నం మండలం విద్యార్థులు రాణించాలని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం గ్రామ సర్పంచ్ నేమూరి లత సత్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మద్దిరాల గణేష్, ఎస్.జి.ఎఫ్. కన్వీనర్ పి. కృష్ణ ప్రసాద్, నాయకులు నేమూరి సత్యనారాయణ, ఉప సర్పంచ్ క్రోల్ల రాంరెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ గడ్డం మహేష్, వార్డు సభ్యులు జగన్, సామాజిక సేవకులు నర్సా రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు ఏం. రాజు, సరిత, లావణ్య, ప్రవీణ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# కేసిఆర్ పాలన 'సంక్షేమంలో స్వర్ణయుగం'

- రాష్ట్రంలో మళ్లీ అధికారం బీఆర్ఎస్ దే
- కొప్పుల ఈశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ డా. కె. వాసుదేవ రెడ్డి



ధర్మపురి సెప్టెంబర్ 14 (ప్రజామంటలు): తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత దేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ రాష్ట్రంలో సంక్షేమంలో స్వర్ణయుగం తెచ్చారని రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ డా. కె.వాసుదేవ రెడ్డి అన్నారు. ధర్మపురి నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ధర్మపురి నియోజకవర్గ వికలాంగుల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ డా. కె. వాసుదేవరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించాక దేశంలో ఎక్కడలేని విధంగా మొదటిసారి ప్రభుత్వంలో రూ.500 నుండి రూ.1500 రెండోసారి ప్రభుత్వంలో రూ.1500 నుండి రూ.3 వేలు మళ్ళీ ఇప్పుడు అదనంగా రూ.1 వెయ్యి పెంచి దేశంలో ఎక్కడ లేని విధంగా వికలాంగులకు రూ. 4016 పెన్షన్ ను అందజేస్తున్నది కేసీఆర్ ప్రభుత్వం కొనియాడారు. గతంలో వికలాంగులకు ఏ పరికరాలు అందించాలన్న కేవలం 30 శాతం సబ్సిడీతో మాత్రమే అందేవని కేసిఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత వికలాంగులకు ఏ పరికరం ఉండాలన్న అది 100 శాతం సబ్సిడీతో మాత్రమే అందించాలన్న వారి దృఢ సంకల్పంతో వికలాంగులకు ఉచితంగా సహాయ ఉపకరణాలు వికలాంగుల కార్పొరేషన్ ద్వారా అందిస్తున్నామని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం నాటి నుండి నేటి వరకు ఇప్పటివరకు వికలాంగుల సంక్షేమానికి దాదాపు రూ.10 వేల కోట్ల కు పైగా నిధులు కేటాయించారని రాబోయే రోజుల్లో ఆ బడ్జెట్ మరింత పెరిగే అవకాశం ఉందని అన్నారు. ధర్మపురి నియోజకవర్గంలో రాష్ట్ర మంత్రివర్యులు, స్థానిక ఎమ్మెల్యే కొప్పుల ఈశ్వర్ నేతృత్వంలో నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందని, వారు సంక్షేమ మంత్రివర్యులుగా ఉండడం వల్ల ఈ ప్రాంత వికలాంగులకు కూడా అధిక శాతం లబ్ధి చేకూరుతందని తెలిపారు. నియోజకవర్గ వికలాంగులు మండలాల వారీగా ప్రత్యేకంగా టీమ్ లు ఏర్పాటు చేసుకుని నియోజకవర్గంలోని గ్రామాలలో ఉన్న వికలాంగులను ప్రత్యేకంగా కలిసి టిఆర్ఎస్ పార్టీ మరియు కొప్పుల ఈశ్వర్ గారు చేసిన సహాయ కార్యక్రమాలను వివరించాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో వికలాంగులు మరింత కష్టపడి స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ గెలుపులో మన వికలాంగుల భాగస్వామ్యం ఉండాలని కోరారు. ఈ సమావేశంలో డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, ఎంపీపీ చిట్టిబాబు, కొండయ్య, బండి సత్యం, ధర్మపురి అధ్యక్షులు విఠల్ గౌడ్, గొల్లపెల్లి అధ్యక్షులు రాజయ్య, పెగడపల్లి అధ్యక్షులు శ్రీధర్,ధర్మారం అధ్యక్షులు గంగయ్య, ఎండపల్లి అధ్యక్షులు నాగేందర్, వెల్గటూర్ అధ్యక్షులు నరేష్, బగ్గారం అధ్యక్షులు నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కిషన్‌రెడ్డి అక్రమ అరెస్టుకు నిరసన



ధర్మపురి సెప్టెంబర్ 14 (ప్రజామంటలు): ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి చెల్లించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి. కిషన్ రెడ్డి చేస్తున్న నిరసన దీక్షను భగ్నం చేసి బిఆర్ఎస్ ప్రభుత్వం అక్రమ అరెస్టుకు నిరసనగా ధర్మపురి మండల కేంద్రము అంబేడ్కర్ విగ్రహం వద్ద రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన బిజేపి కార్యకర్తలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... నిరుద్యోగ భృతిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పట్టణ అధ్యక్షులు సంగేపు గంగారాం, బెజ్జరపు లవణ్, జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బండారి లక్ష్మణ్, బీసీ మోర్చ జిల్లా కార్యదర్శి ఆకుల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యుడు సురేందర్, పట్టణ ప్రదాన కార్యదర్శి తిరుమన్ దాసు సత్యనారాయణ, పట్టణ యువ మోర్చఅధ్యక్షులు గాజు భాస్కర్.సీనియర్ నాయకులు నలమాసు వైకుంఠం, కస్తూరి రాజన్న, కోల రామన్న, మైదం మల్లేశం, తోగేటి సంతోష్, కిరణ్, సంగి మాధవ్, నాగులు, తోట శ్రీనివాస్, సంగీ రాజేష్, శివసాయి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.సి. రిజర్వేషన్ల వర్గీకరణ ద్వారానే మాదిగ, మాదిగ ఉప కులాలకు భవిష్యత్తు



జనగామ సెప్టెంబర్ 14 (ప్రజామంటలు): ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత సాధన కోసం రాబోయే పార్లమెంట్ సమావేశాల్లోనే బిల్లు పెట్టి ఆమోదింప చేయాలనీ డిమాండ్ చేస్తూ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు లింగాలఘనపూర్ మండల కేంద్రంలో చేపట్టిన నిరసన దీక్షలు నేటితో 3వరోజుకు చేరుకున్నాయి. ఈరోజు ఈదీక్షలకు ఎం.ఎస్.పి. జిల్లా నాయకులు సందేన రవీందర్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరై పూలమాలలు వేసి దీక్షలను ప్రారంభించారు. ఈదీక్షకు ఎం.ఎస్.పి. మండల ఇంఛార్జి నర్సింగ రవి మాదిగ అధ్యక్షత వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ%%. బిజెపికి ఇచ్చిన మాటకు కట్టుబడే నైజం నిజాయితి చిత్తశుద్ధి ఉంటే 59 ఉప కులాలకు ఉపయోగపడే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత కల్పించి అందరికీ న్యాయం చేయాలని కోరారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడితే 100 రోజుల్లో వర్గీకరణ చేస్తానని మాట ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరవాత 100 రోజుల్లో వర్గీకరణ చేయక 9 సంవత్సరాల నుండి కాలయాపన చేస్తుందన్నారు. ఎస్సీ వర్గీకరణను బిజెపి విస్మరిస్తే అత్యధిక జనాభా కలిగిన మాదిగల మద్దతు లేకుండా తెలంగాణలో ఎలా మనుగడ సాగిస్తారో తెల్చుకుంటామని, బిల్లు తేకపోతే బిజెపి భూస్థాపితం చేసేలా పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ దీక్ష కార్యక్రమంలో ఎం ఎస్ పి నాయకులు నల్ల ఉపేందర్ మాదిగ, నల్ల సత్యం మాదిగ, శాగ ప్రభాకర్ మాదిగ, మూలకుంట్ల యాదగిరి మాదిగ, జగ్గం దేవయ్య మాదిగ, నల్ల ఐలయ్య మాదిగ పాల్గొన్నారు.



రాయికల్ మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన 30 మంది యువకులు బిజెపి, కాంగ్రెస్ పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఎమ్మెల్యే క్వార్టర్స్ లో పార్టీలో చేరగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. పాల్గొన్న ఎంపీపీ సంధ్యారాణి సురేందర్ నాయక్, ఎంపీటీసీ సారిక గంగాధర్, గ్రామ శాఖ అధ్యక్షులు చిలుక శ్రీనివాస్, గ్రామ యూత్ ఉపాధ్యక్షులు రవి,వార్డ్ మెంబర్ సుమన్, తదితరులు



తరిగొప్పుల మండలం అక్కరాజుపల్లి గ్రామంలో పాకనాటి వెంకటస్వామి ఎల్లమ్మల కుమార్తె శ్వేత వివాహానికి విజయ డెయిరీ వారు పెళ్లి కానుక పథకం క్రింద 5,000 రూపాయల చెక్కును నర్మేట్ట బీఎంసీ అధ్యక్షుడు జంగిటి అంజయ్య మరియు సూపర్వైజర్స్ శ్రీను, మరియు శ్రీకాంత్, నర్మేట్ట బీఎంసీ కార్యదర్శి యాదగిరి, అక్కరాజపల్లి గ్రామ బిఎంసి అధ్యక్షుడు జొన్నగోని రాజు, చెక్కును లబ్ధిదారునికి అందించారు.

## యువతీ యువకులు జాబ్ మేళా ను సద్వినియోగం తీసుకోవాలి

జనగామ సెప్టెంబర్ 14 (ప్రజామంటలు): అర్హులైన యువతీ యువకులు జాబ్ మేళా ను సద్వినియోగం తీసుకోవాలని జిల్లా ఉపాధి అధికారిని ఎన్. మాధవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 16వ తేదీ (శనివారం) జిల్లా కలెక్టరేట్ కాంప్లెక్స్ రెండో అంతస్తులు గల జిల్లా ఉపాధి కార్యాలయంలో ఉదయం 10.30 గంటల నుండి జాబ్ మేళా నిర్వహించబడునని తెలిపారు. ప్రైవేట్ రంగ సంస్థలైన ఫ్యూజన్ మైక్రో ఫైనాన్స్ కంపెనీలో రిలేషన్షిప్ ఆఫీసర్ ఉద్యోగాలు జనగామ, పరకాల, మహబూబాబాద్, భూపాల్ పల్లి, తొర్రూర్, ఖమ్మం నందు దాదాపు 65 ఉద్యోగాలకు గాను ఈ జాబ్ నేల మేలా ను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ ఉద్యోగాలకు ఐటిఐ, ఇంటర్మీడియట్, డిప్లమా చదివి 18 సంవత్సరాల నుండి 30 లోపు యువతీ యువకులు అర్హులని ఆమె వెల్లడించారు. ఈ జాబ్ మేళాకు హాజరయ్యే యువతి యువకులు తమ విద్యార్హతల జిరాక్స్ కాపీలతో హాజరు కావాలని, మరిన్ని వివరాల కోసం 7995430401 నెంబర్ ను సంప్రదించవచ్చని, ఈజాబ్ మేళా ను అర్హులైన యువతీ యువ కులు సద్వినియోగంచేసుకోవాలనిజిల్లాఉపాధిఅధికారిని తెలిపారు.

## వెంకిర్యాల విద్యార్థులకు నోట్ పుస్తకాల వితరణ



జనగామ సెప్టెంబర్ 14 (ప్రజామంటలు): పాఠశాలలో మౌలిక వసతి సదుపాయాల కల్పనకు దాతలు అందించే సహకారం అభినందనీయమని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వంగాల రాజేందర్ అన్నారు. జనగామ జిల్లా వెంకిర్యాల ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు దూడల రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి అసయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ... పదిమందికి సహకరించే తపన మనిషిలో ఉంటేనే జన్మకు సార్థకత చేకూరుతుందని, తృప్తి నిస్తుందని,దాతలు విద్యార్థులకు చేయూత నందిస్తే అది విద్యా వికాసానికి తోడ్పడుతుందని, క్రియేటివిటీని పెంచుతుందని, ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి దాతలు అందించే సహకారం మరువలేనిదని అన్నపూర్ణ న్యూట్రిషన్ ట్రస్ట్, చిత్ర సాయిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ నిర్వాహకులు కల్నల్ డాక్టర్ నరేందర్ రెడ్డి సౌజన్యంతో 20 వేల విలువ చేసే నోట్ బుక్స్ లను విద్యార్థులకు అందించడం జరిగిందని, వివిధ రకాలుగా వారు ప్రతి చోటా సహాయ సహకారాలు అందిస్తున్నారని వారిని పలు విధా లుగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి అన్నపూర్ణ ట్రస్ట్ కోఆర్డినేటర్ గొట్టే కనకయ్య, గ్రామ సర్పంచ్ కీర్తి లక్ష్మీ నర్సయ్య, ఉపాధ్యాయులు లలిత, విద్యారాణి, స్రవంతి, జగదాంబ ఆయాలు ఎలేంద్ర, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ వాహనాల తనిఖీ'

### పలు వాహనాలు సీజ్



కోరుట్ల సెప్టెంబర్ 14 (ప్రజా మంటలు): ఆర్టీసీ మరియు రవాణా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఆర్టీసీ ఆదాయానికి గండి కొట్టే అక్ర మ ప్రైవేట్ వాహనాలు (ఆటో, జీపు, టాటాఏసీ,) తనిఖీని కోరుట్ల - రాయికల్, కోరుట్ల - జగిత్యాల రూట్లో నిర్వహించి సరియైన పత్రాలు లేని పరిమితికి మించి ప్రయాణికు లను తీసుకు వెళ్ళుచున్న సుమారుగా 40 వాహనాలను చెక్ చేసి 11 వాహనాలను సీజ్ చెయ్యడం జరిగింది. ఇందులో భాగంగా సుమారుగా 2,00,000/-లక్షల జరిమానా విధించడం జరిగింది. అలాగే సీజ్ చేసిన టాటా మ్యాజిక్, ఆటోలలో ప్రయాణిస్తున్న ప్రయాణికులను సుమారుగా 30 మంది వరకు రాయికల్ మరియు కోరుట్ల వైపు వెళ్తున్న బస్సులలో ఎక్కించి పంపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రంజిత్, వారి బృందం, ఆర్టీసీ సిబ్బంది, డిపో మేనేజర్ విజయ మాధురి, అసిస్టెంట్ మేనేజర్ జి. ఫూల్ సింగ్ నాయక్, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్, మహేందర్ రెడ్డి, ఆర్టీసీ బృందం పాల్గొన్నారు.

# వంట గ్యాస్‌తో ఓట్ల రాజకీయం?

ధరలు పెంచడమే విధానంగా పెట్టుకున్న మెడీ సర్కార్ ఉన్నట్టుండి గ్యాస్ ధర తగ్గించడం సామాన్యుడికి ఆశ్చర్యం కలిగించింది. ఇది అక్కచె÷–లలెళ్లకు మోడీ ఇచ్చిన రాఖీ కానుకగా ప్రభుత్వం ప్రకటించుకుంది. మహిళల పట్ల మోడీకి ఎంత ప్రేమ ఉందో కమలం కార్యకర్తలు ధంకా భజాయిస్తున్నారు. అయితే ఎవరు ఏమి చెప్పినా ఇన్నాళ్ళకు గ్యాస్ సిలిండర్ ధర కొంతైనా తగ్గడం సామాన్య ప్రజలకు కొంత ఊరట. అయితే ఇందులో భారతీయ జనతా పార్టీకి ఏదో ప్రయోజనం ఉండే ఉంటుందని అనుకోవటం కూడా సహజం. ముఖ్యంగా రానున్న ఐదు రాష్ట్రాల ఎన్నికలపై ఈ నిర్ణయం ప్రభావం చూపే అవకాశం ఉంది. అలాగే విపక్షాల కూటమి సమావేశాలు, ప్రధాన మంత్రి మానస పుత్రిక ఉజ్వల యోజన వినియోగదారులు గ్యాస్ వాడకాన్ని పూర్తిగా తగ్గించడం, అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గడం వంటి అంశాలు ధర తగ్గింపుకు కారణాలు కావచ్చు. ఇక తాజాగా, కేంద్ర ప్రభుత్వం వినాయక చవితి కానుకగా మరో సంచలన నిర్ణయాన్ని తీసుకుంది. ఎన్నికల జోష్‌ను పెంచేలా దేశవ్యాప్తంగా 75 లక్షల ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ కనెక్షన్లను ఉచితంగా మంజూరు చేయాలని కేంద్రం క్యాబినెట్ నిర్ణయించింది. వచ్చే మూడు సంవత్సరాల కాలంలో.. అంటే 2026 నాటికి ఈ 75 లక్షల ఉచిత గ్యాస్ కనెక్షన్ల జారీ పక్రియను పూర్తి చేయనుంది. సంవత్సరానికి 25 లక్షలు చొప్పున గ్యాస్ కనెక్షన్లను మంజూరు చేస్తుంది. వీటిని కూడా ప్రధానమంత్రి ఉజ్వల యెజన కింద కేటాయిస్తుంది. కొత్త గ్యాస్ కనెక్షన్ల కోసం 1,650 కోట్ల రూపాయలు వ్యయం అవుతాయని అంచనా వేసింది. తాజా నిర్ణయంతో ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్ల సంఖ్య 10.35 కోట్లకు చేరుకుంటుంది. ఉజ్వల్ యోజన పథకం కింద ప్రస్తుతం ఎనిమది కోట్ల 59 లక్షల మంది నిరుపేద వినియోగదారులు వున్నారు. పెరిగిన భారాన్ని మోయలేక వీరు గ్యాస్ వాడకం తగ్గించారు. 2022-23 సంవత్సరంలో 1.15 కోట్ల ఉజ్వల గ్యాస్ వాడకందార్లు ఒక్క సిలిండర్ కూడా కొనలేకపోయారు. మరో 1.51 కోట్ల మంది సంవత్సరంలో కేవలం ఒక్క సిలిండర్ మాత్రమే కొనగలిగారు. మన దేశంలో వినియోగించే గ్యాస్‌లో 60 శాతం పైగా దిగుమతులపై ఆధారపడింది. ప్రపంచ చమురు ధరలకు అనుగుణంగాగ్యాస్ ధర పెరగటం ...తగ్గటం ఉండాలి. కానీ అల జరగట్లేదు.. అక్కడ ధర పెరిగితే ఇక్కడ కూడా ధర పెరుగుతుంది. అక్కడ ధరలు తగ్గితే ఇక్కడ తగ్గాలి కదా! కానీ అలా జరట్లేదు. ఈ సంవత్సరం మార్చిలో ముడి చమురు టన్నుకు 732 డాలర్లు వుండగా జులై నాటికి 464 డాలర్లకు తగ్గింది. ఈ లెక్కన గ్యాస్ ధర రూ.400కు పైగా తగ్గాలి. కాని ఈ ఆగస్టు చివరి వరకు తగ్గించలేదు? రానున్న 5 రాష్ట్రాల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఇప్పుడు కొంత మొత్తాన్ని తగ్గించి అదో గొప్పగా ప్రభుత్వం ప్రచారం చేసుకుంటోంది. మన దేశ మహిళలు తరతరాలుగా కట్టెలు, బొగ్గును వంటకు వినియోగిస్తున్నారు. మన దేశంలో వ్యవసాయం ప్రధానంగా వుండడంతో గ్రామీణ ప్రాంతాల్లో వంటకు అవసరమైన కట్టెలు అందుబాటులో వుండడం, గ్యాస్ లభ్యత తక్కువగా వుండడం, విదేశాల నుండి దిగుమతి చేసుకోవలసి రావడం, గ్యాస్ వాడకం పట్ల అవగాహన లేకపోవడం వంటి కారణాలతో మన వంటింట్లోకి గ్యాస్ సిలిండర్ రాక ఆలస్యమైంది. ఒకప్పుడు గ్యాస్ సిలిండర్ కావాలని పెళ్ళికి ముందు దరఖాస్తు చేసుకుంటే పిల్లలు పుట్టేదాకా కనెక్షన్ రాని పరిస్థితి గతంలో వుండేది. గ్యాస్ కనెక్షన్ త్వరగా రావాలంటే ఎమ్మెల్యేలు, మంత్రుల రికమండేషన్లు చేయాల్సిన పరిస్థితి ఉండేది. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ప్రపంచీకరణతో గ్యాస్ సిలిండర్ వాడకం వేగంగా పెరిగింది. ఇప్పుడు గ్యాస్ లేకపోతే వంటింట్లో పొయ్యి వెలగదు. అయితే, ఇది పేద నిరుపేద కుటుంబాలలలో కూడా ఈ పరిస్థితి ఉందా? ఇప్పటికీ దేశంలో దాదాపు సగం కుటుంబాలు వంట కోసం గ్యాస్ కాకుండా కట్టెలు, బొగ్గులు వాడుతున్నారని లెక్కలు చెబుతున్నాయి. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే నివేదిక ప్రకారం దేశంలో వంటగ్యాస్ వినియోగిస్తున్న కుటుంబాలు 2003-04లో 24.7 శాతం, 2015-16 నాటికి 44 శాతం, 2019-21 నాటికి 59 శాతంగా వున్నాయి. 2016 మే 1న ప్రారంభించిన 'ప్రధానమంత్రి ఉజ్వల్ యోజన' పథకం పేరుతో దేశంలోని పేద కుటుంబాల మహిళలకు గ్యాస్ కనెక్షన్‌కు ఎలాంటి డిపాజిట్ లేకుండా ఇచ్చే పథకం ప్రవేశపెట్టిన తర్వాత కూడా పరిస్థితి ఇది. అంటే ఇప్పటికీ 41 శాతం కుటుంబాలు వంట కోసం గ్యాస్ కాకుండా కట్టెలు, బొగ్గులు లేదా ఇతరత్రా వాటిని వాడుతున్నారు.మరోవైపు,గ్యాస్ సరఫరా బాధ్యత నుండి ప్రభుత్వం తప్పుకుని ప్రైవేటు కంపెనీలకు అప్పగించింది. పెరిగిన గ్యాస్ ధర మొత్తాన్ని సబ్సిడీగా నగదు రూపంలో బ్యాంకులో జమ చేస్తామంది. కానీ క్రమంగా సబ్సిడీ మొత్తాన్ని తగ్గించివేసింది. ఏడాదికి పది లక్షల రూపాయల ఆదాయం వుండే గ్యాస్ వినియోగదారులకు సబ్సిడీ వర్తించదని 2015 డిసెంబర్ నెలలో నిర్ణయించింది. దీనివల్ల దేశవ్యాప్తంగా 20 లక్షల మంది సబ్సిడీ గ్యాస్‌కు దూరమయ్యారు. గడచిన నాలుగు సంవత్సరాల్లో గ్యాస్ సబ్సిడీలో రూ.30 వేల కోట్లు కోత విధించింది. సబ్సిడీలో కోతలు విధించి గ్యాస్ ధర పెరగడానికి కారణమైన కేంద్రం, అంతర్జాతీయ క్రూడాయిల్ ధరలు పెరగడంతో ధరలు పెరుగుతున్నాయని, ప్రైవేట్ కంపెనీలు నష్టాలను భరించలేవు కదా అంటూ మాటలు చెబుతున్నది. సంచలన నిర్ణయాలు మోడీకి ఇష్టమైన విధానం. మరో ఐదు సంవత్సరాలు తానే ప్రధానమంత్రినని ఆగస్టు 15న అ÷–దదె ఎర్రకోటపై ప్రకటించుకున్న మోడీ దానిని నిజం చేసుకునే ప్రయత్నంలో ఉన్నారు. కానీ ప్రతిపక్షాల వేదిక 'ఇండియా' ఆయనను కాస్త కలవరపెడుతున్నట్టుంది. మరిచిపోయిన ఎన్‌డిఏ పార్టీలతో సమావేశం గ్యాస్ ధర తగ్గింపు, జమిలి ఎన్నికల ఆలోచన.. దేశం పేరు ఇండియాను భారత్‌గా మార్చాలని ప్రయత్నించడం వంటివి ఈ కలవరపాటులో భాగమే అని ప్రతిపక్షాలు అనటంలో ఎంతో కొంత నిజం ఉంది. రానున్న ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో ప్రజల ఓట్లు కొల్లగొట్టేందుకు ఇప్పుడు గ్యాస్ ధర తగ్గించారు. కొత్తగా ఉచిత కనెక్షన్లు ఇస్తున్నారు.. రాబోవు రోజులు మరిన్ని సంచలన నిర్ణయాలను దేశ ప్రజలు చూస్తారనటంలో ఎలాంటి సందేహం లేదు.

# తొలి తెలుగు టాకీ చిత్రానికి 92ఏళ్లు

## సెప్టెంబర్ 15, 1931న విడుదలైన తొలి భక్తప్రహ్లాద



(రామ కిష్టయ్య సంగన భట్ల)
94405 95494

తెలుగు తొలి టాకీ చిత్రం భక్త ప్రహ్లాద విడుదలై తొమ్మిది దశాబ్దాలు అయింది. తెలుగునాట పౌరాణిక నాటకాల ప్రభావం ఎక్కువగా ఉండటంతో సురభి బృందం ప్రదర్శిస్తున్న 'భక్తప్రహ్లాద' నాటక బృందంతో 1931లో తొలి టాకీ చిత్రంగా నిర్మించారు. హిందీలో తొలి టాకీ 'ఆలం ఆరా' అర్దేషిర్ ఇరానీ తీశారు. ఆయనకు తెలుగులో, తమిళంలోనూ కూడా చిత్రాలు నిర్మించాలని కోరిక కలిగింది. హెచ్.ఎమ్.రెడ్డి తెలుగువాడు గనక తెలుగు 'భక్తప్రహ్లాద'ను , తమిళ 'కాళిదాసు'ని ఆయనకు అప్పగించారు. ధర్మవరం రామకృష్ణమాచార్యులు రచించిన "భక్త ప్రహ్లాద" నాటకాన్ని సురభి నాటక సమాజం వారు వేస్తుండేవారు.

ఆ నాటక సమాజం వారిని బొంబాయి పిలిపించి, వారితో చర్చించి, సినిమా ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. 'భక్త ప్రహ్లాద' చిత్రం హెచ్.ఎం. రెడ్డి దర్శకత్వంలో, వల్లూరు వెంకటసుబ్బారావు హిరణ్య కశిపుడిగా నటించారు. తర్వాత ఈయన 'మునిపల్లె సుబ్బయ్య'గా పిలవబడ్డారు. సురభి సమాజంలో అత్యధిక పారితోషికం తీసుకునే వి.వి. సుబ్బారావు హెచ్.ఎం. రెడ్డి హిరణ్యకశిపునిగా నటించేందుకు ఒప్పించారు. ఆనాటి రంస్థల ప్రముఖుడు పి.ఎస్.ఆర్. ఆంజనేయులు ఈ చిత్రం రూపకల్పనలో సహకరించారు. అలాగే 'భక్త ప్రహ్లాద' చిత్రంలో లీలావతి పాత్రను అనువజ్ఞురాలైన సురభి కమలాబాయి పోషించారు.







తెలుగు తెర తొలి కథానాయికగా కమలాబాయి ఎంతో గుర్తింపు తెచ్చు కున్నారు.టైటిల్ పాత్రను సురభి కళాకారులైన రాములమ్మ, రంగారావుల ఏకైక సంతానమైన మాస్టర్ కృష్ణారావు పోషించారు. కృష్ణారావుకు ఇదే తొలి, చివరి సినిమా కూడా. ఇంద్రునిగా దొరస్వామి నాయుడు, బ్రహ్మగానూ, చండామార్కుల్లో ఒకనిగానూ చిత్రపు నరసింహారావు నటించారు. ప్రహ్లాదుని సహాధ్యాయి అయిన ఓ మొద్దబ్బాయిగా తర్వాతి కాలంలో దర్శకునిగా మారిన ఎల్.వి.ప్రసాద్ నటించారు. ఎల్.వి.ప్రసాద్ మొట్టమొదటి తమిళ టాకీ కాళిదాసులో కూడా నటించారు.

హెచ్.ఆర్.పద్మనాభశాస్త్రి, సంగీతం చందాల కేశవదాసు, గీత రచన... గోవర్ధన్ భాయి పటేల్, ఛాయాగ్రహణం...భారత్ మూవీ టోన్, నిర్మాణ సంస్థగా 108 నిమిషాల నిడివి గల చిత్రం సెప్టెంబర్ 15, 1931న విడుదల అయింది. ఆ రోజులలో నటీనటులంతా దాదాపు 20 గంటలు పనిచేస్తుండేవారు. రోజు మొత్తం మీద ఏ మూడు నాలుగు గంటలో వారికి విశ్రాంతి దొరికేది. కమలాభాయి ఆచిత్రంలో నటించడానికి ముందు మాట్లాడుకున్న పారితోషికం (500) రూపాయలు కాగా, అవి ఆమె ఖర్చులకే అక్కడ సరిపోయాయి. ఆవిడ అవస్థ చూసి చిత్ర నిర్మాత కమలాబాయికి ప్రత్యేకంగా వెయ్యి నూట పదహార్లు, రైలు ఖర్చులు ఇచ్చి పంపించారు. ఒరిజినల్ 'భక్త ప్రహ్లాద' నాటకంలోని పద్యాలు, పాటలు ఉపయోగించు కోవడమే కాకుండా చందాల కేశవదాసు ఈ చిత్రం కోసం పాటలను, దర్శకులు హెచ్.ఎం. రెడ్డి ప్రత్యేకంగా రాయించారు.

'పరితాప భారంబు భరియింప తగునా, తనయా ఇటులను తగదుర పలుక' పాటలను కమలాభాయి పైన, 'భీకరమగు నా ప్రతాపంబునకు భీతిలేక అటు చూసేదవా' అనే పాటను వల్లూరు వెంకట సుబ్బారావుపై చిత్రీకరించారు. ఈ పాటలను రాసిన చందాల కేశవదాసు తొలి గీత రచయితగా తెలుగు చలన చరిత్రలో స్థానం సంపాదించు కున్నారు. అలా నిర్మిత మైన భక్తప్రహ్లాద తొలి తెలుగు టాకీ చిత్రం సెప్టెంబర్ 15, 1931న విడుదలైనది. అప్పుడు చిత్ర నిర్మాణ వ్యయం 20వేల రూపాయలు. చిత్రం సంపూర్ణ విజయవంత మయ్యింది. 1942 లో కూడా ఇదే పేరుతో తెలుగులో సినిమాల వచ్చింది. 1942 లో శోభనాచల ప్రొడక్షన్స్ వారు చిత్రపు నారాయణరావు దర్శకత్వంలో ఈ సినిమాను నిర్మించారు. అది తెలుగులో వచ్చిన రెండవ చిత్రం. మరింత ఆధునిక సాంకేతిక విలువలతో కూడుకుని ఉంది.

వేమూరి గగ్గయ్య, గరికపాటి వరలక్ష్మి, రాజేశ్వరి, నారాయణ రావులు ప్రధాన పాత్రలు పోషించారు. భక్త ప్రహ్లాద 1967 లో చిత్రపు నారాయణ మూర్తి దర్శకత్వంలో వచ్చిన మూడవ సినిమాలో హిరణ్య కశిపుడిగా ఎస్.వి. రంగారావు, ప్రహ్లాదుడిగా రోజారమణి, ప్రహ్లాదుడి తల్లిగా అంజలీ దేవి నటించారు.

# కేరళలో నిపా వైరస్ కేసుల సంఖ్య ఐదుకు...

## హైరిస్క్ కేటగిరీలో ఉన్నవారు ఇళ్లలోనే ఉండాలని కేరళ ప్రభుత్వం సూచన

## సీఎం పినరయి విజయన్ ఆదేశాల మేరకు వైరస్ వెలుగుచూసిన కోజికోడ్ జిల్లాలో కఠిన ఆంక్షలు




తిరువనంతపురం,సెప్టెంబర్14 : కేరళలో మరో నిపా వైరస్ కేసు నమోదైంది. కోజికోడ్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో పని చేసే 24 ఏళ్ల ఆరోగ్య కార్యకర్తకు వైరస్ నిర్ధారణ అయినట్లు కేరళ ఆరోగ్య మంత్రి వీణా జార్జ్ తెలిపారు. దీంతో ప్రస్తుతం కేరళలో నిపా వైరస్ కేసుల సంఖ్య ఐదుకు చేరుకుంది. అలాగే ఈ వైరస్‌తో ఇప్పటికే ఇద్దరు చనిపోయిన సంగతి తెలిసిందే. కేరళలో ఆరోగ్యశాఖ నివేదిక ప్రకారం ప్రస్తుతం 706 మంది కాంటాక్ట్ లిస్ట్‌లో ఉన్నారు. 77 మంది హై రిస్క్ కేటగిరీలో ఉన్నారు. హైరిస్క్ కేటగిరీలో ఉన్నవారికి ఇప్పటివరకు ఎలాంటి లక్షణాలు కనిపించలేదు. హైరిస్క్ కేటగిరీలో ఉన్నవారు ఇళ్లలోనే ఉండాలని కేరళ ప్రభుత్వం సూచించింది. 13 మంది ఆసుపత్రిలో వైద్యుల పరిశీలనలో ఉన్నారు. వారికి తలనొప్పి వంటి తేలికపాటి లక్షణాలున్నాయి. నిపా వైరస్ వ్యాప్తి నేపథ్యంలో అన్ని చర్యలను సమన్వయం చేసేందుకు కేరళ ప్రభుత్వం 19 కోర్ కమిటీలను ఏర్పాటు చేసింది. ఐసోలేషన్‌లో ఉన్న వారికి నిత్యావసరాలను అందించేందుకు వాలంటీర్ బృందాలను కూడా ఏర్పాటు చేసింది. మరోవైపు నిపా వైరస్ వ్యాప్తి నేపథ్యంలో కేరళ ప్రభుత్వం అప్రమత్తమైంది. సీఎం పినరయి విజయన్ ఆదేశాల మేరకు వైరస్ వెలుగుచూసిన కోజికోడ్ జిల్లాలో కఠిన ఆంక్షలు అమలు చేస్తున్నారు. 7 గ్రామ పంచాయతీలను కంటైన్మెంట్ జోన్లుగా ప్రకటిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వ్యాధి వ్యాప్తిని అరికట్టడానికి ఆంక్షలు విధిస్తున్నారు. ప్రభావిత ప్రాంతాల్లోని బడులు, ప్రభుత్వ కార్యాలయాలను అధికారులు మూసివేయించారు. ఆ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వీణా జార్జ్ మాట్లాడుతూ.. వ్యాధి గురించి ఆందోళన చెందవద్దని సూచించారు. ఈ వైరస్ గబ్బిలాలు, పందుల ద్వారా మనుషులకు సోకుతుందని.. వ్యాధి వ్యాప్తి తక్కువగానే ఉన్నా మరణాల సంఖ్య ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఇప్పటివరకు 130 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు చెప్పారు. పుణెలోని నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ(ఎన్ఐవీ) బృందాలు కేరళకు చేరుకుని, వైరస్ పై టెస్టులు నిర్వహిస్తున్నాయని వెల్లడించారు. కోజికోడ్ జిల్లా కలెక్టర్ గీత మాట్లాడుతూ.. 7 గ్రామ పంచాయతీలను కంటైన్మెంట్ జోన్లుగా ప్రకటించినట్లు చెప్పారు. తదుపరి నిర్ణయం వెలువడే వరకు 43 వార్డులోని ప్రజలు బయటకి వెళ్లడానికి వీల్లేదని స్పష్టం చేశారు. అందుకు అనుగుణంగా పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు. అవసరమైన వస్తువులు, మందులు అమ్మే షాపులు మాత్రమే ఓపెన్ చేయడానికి పర్మిషన్ ఉంటుందని వివరించారు. నిత్యావసరాలు అమ్మే దుకాణాలు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు తెరిచి ఉంటాయి. కంటైన్మెంట్ ప్రాంతాల్లో పబ్లిక్ మాస్క్ లు ధరించాలని, శానిటైజర్లు వాడాలని గీత సూచించారు. ప్రభుత్వ సంస్థలు. విద్యాలయాలు, అంగన్ వాడీలు మూసేయనున్నట్లు చెప్పారు. ప్రభుత్వం సూచిస్తున్న ఆరోగ్య నిబంధనల్ని ప్రజలు తప్పక పాటించాలని స్పష్టం చేశారు.

## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

నేటి కథ

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్ " లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విష యాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.coఎకు పంపవచ్చు..

–ఎడిటర్

# పక్షుల సంకల్పబలం



ఒకానొకప్పుడు సముద్ర తీరాన తీతువు పక్షుల జంట సంతోషంగా ఉండేది. కొంతకాలం పిదప తీతువు ఆడ పక్షి తీరం వెంట ఉన్న ఇసుక తిన్నెల పై గుడ్లు పెట్టేది . ఆహారం కోసం బయటకు వెళ్లి వచ్చేసరికి అలల తాకిడికి ఆ గుడ్లు సముద్రంలో కలిసేవి. దాంతో ఆ పక్షి చాలా బాధపడేది . మళ్లీ గుడ్లు పెట్టి మేతకు వెళ్లి వచ్చేసరికి సముద్రపు అలలు వీచి నీళ్లల్లోకి కొట్టుకుపోయేవి. ఇలా అనేకమార్లు పెట్టిన గుడ్లు సముద్రం పాలు అయ్యేవి. జరుగుతున్న విషయాన్ని తన భర్త అయిన మగ పక్షి కూడా చెప్పింది. దాంతో ఆ పక్షులకు కోపం వచ్చి దీనంగా సముద్రుణ్ణి ప్రార్థించాయి . అయినా ఎటువంటి ఫలితం లేదు. తుదకు తీతువు పక్షుల జంట తమకు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టడం కోసం సముద్రపు నీటిలో మునిగి నోటి నిండా నీళ్లతో ఒడ్డుకు వచ్చి ఇసుకలో పోస్తూ ఇసుకను తమ రెక్కలకు,ఈకలకు అద్దుకుని తిరిగి నీటిలో మునగడం నిరంతరం చేస్తుండేవి. ఈ చిన్న పక్షులు పెద్ద సముద్రాన్ని లేకుండా చేయడమనేది అసంభవమని చూసిన వారంతా నవ్వసాగారు . అయినా ఈ పక్షులు అవేమీ పట్టించుకోకుండా పట్టుదలతో అదే పనిని నిరంతరం చేస్తు వచ్చాయి . కొద్దిరోజుల తర్వాత ఇవి చేస్తున్న తీరును ఇదే జాతికి చెందిన పక్షులన్ని ఇలా ఎందుకు చేస్తున్నారని అడిగాయి. తమ గుడ్లను నిరంతరం సముద్రపు అలలు నాశనం చేస్తున్నాయని, అందుకనే సముద్రంలో ఉన్న నీరంతా ఎండగట్టాలని, అదే రీతిన ఇసుక అంతా సముద్రంలో నింపాలన్న తమ సంకల్ప బలాన్ని తెలిపాయి. మిగిలిన తీతువు పక్షులన్నీ ఏకమై ఇదే ప్రయత్నం చేయ సాగాయి.

కొంతకాలానికి ఈ పక్షి జాతి చేస్తున్న పోరాటం పక్షుల రాజైన గరుత్మంతుడు కి తెలిసింది. వెంటనే గరుత్మంతుడు తన జాతి పక్షులు చేస్తున్న ప్రాంతానికి మద్దతుగా చేరుకున్నాడు. తన జాతిని రక్షించుకోవడం కోసం తాను కూడా నీటిలో మునిగి ఇసుక దిబ్బలపై పొర్లి పెద్ద పెద్ద రాళ్ళను తెచ్చి సముద్రంలో వేయడం చేశాడు.

ఈ ప్రక్రియ ఇలా నిరంతరం కొనసాగుతూ ఉండగా ఓ రోజున పై లోకంలో ఉన్న విష్ణుమూర్తి తన అవసర నిమిత్తము తన వాహనమైన గరుత్మంతుడు గురించి వాకబు చేయగా భూలోకంలోని సముద్ర తీరాన ఉన్న విషయం తెలిసింది. దానికి గల కారణం ఏమిటో తెలుసుకోవాలని స్వయంగా విష్ణుమూర్తి కిందికి దిగి వచ్చాడు. తన పక్షి జాతి గుడ్లను సముద్రం నాశనం చేస్తున్నదని అందుకే మేమంతా సముద్రాన్ని ఎండగట్టాలని ఈ ప్రయత్నం జరుగుతుందని గరుత్మంతుడు చెప్పాడు.

పట్టుదలగా చేస్తున్న పక్షులకు సహాయం చేయదలచి విష్ణుమూర్తి వెంటనే సముద్రుడుని రమ్మని ఆజ్ఞాపించాడు. విష్ణుమూర్తి పిలుపు మేరకు ప్రత్యక్షమైన సముద్రునితో వెంటనే పక్షుల జాతి గుడ్లు తెచ్చి ఇవ్వమని చెప్పాడు. అతని మాటలు కాదనలేక సముద్రుడు గుడ్లు తెచ్చి ఇచ్చాడు. విష్ణుమూర్తి పక్షులను పిలిచి గుడ్లని ఇచ్చి సముద్రపు తీరానికి అలలు రావడమనేది దాని నైజమని, వేరొక చోట గుడ్లు పెట్టమని కోరాడు. సరే అని పక్షులన్ని ఒప్పుకున్నాయి.అటు సముద్రుడికి ఇటు పక్షులకు న్యాయం జరిగినందుకు తృప్తిపడ్డారు.

చిన్న పక్షి ప్రారంభించిన సంకల్ప బలానికి లోపల నుండి సముద్రుడు పైకి రావడం, పైనున్న విష్ణుమూర్తి కిందికి దిగి రావడం గొప్ప విషయం. ఇక్కడ పక్షుల వజ్ర సంకల్పం ఎంత గొప్పదో మనం అర్థం చేసుకోవచ్చు.

**కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి**
**9441561655**

# రూపాయి



రామాలయం దగ్గర ఓ బిచ్చగాడు ఏది ఇచ్చి నా తీసుకుంటాడు. అయితే డబ్బు విష యం లో మాత్రం మనం ఎంత ఇచ్చినా రూపాయి మాత్రమే తీసుకుని మిగతాది వెనక్కి ఇస్తాడు అతని తత్వం అది. ఓ రోజు గిరి తన పుట్టిన రోజు సందర్భంగా పది రూపాయలు చేతిలో పెట్టాడు. ఆ బిచ్చేగాడు తొమ్మిది రూపాయలు వెనక్కి ఇచ్చాడు. మరో రూపాయ ఇవ్వబోతుం డగా "చాలు అయ్య ఒక్క రూపాయే నాకు తృప్తి "అన్నాడు. "ఒక్క రూపాయతో ఏమి చేసుకుంటావ్ " అన్నాడు గిరి. "ఏమో అయ్య నాకు రూపాయి చాలు మా నాన్న కూడా ఎవరైనా దానం చేస్తే రూపాయికి మించి తీసుకోవద్దు అని చెప్పే వాడు ఆయన మాటే నేను పాటిస్తున్నాను "అన్నాడు. దానికి గిరి నవ్వి "మీ తండ్రి మాటకు మంచి విలువ ఇస్తున్నావ్ ఈ రోజుల్లో ఎవరు అలా ఉంటారు. నీ నిజాయితీని అభినందిస్తున్నాను "అన్నాడు గిరి.

బిచ్చెగాడు నవ్వి "ఇది ఇప్పటిది కాదయ్య మా తాత కూడా వాళ్ళ నాన్నకు ఇలానే చెప్పారట, ఎవరు ఎంత ఇచ్చినా మనం ఓకే రూపాయే తీసుకోవాలి అన్నాడట అదే నాకు అలవాటైయింది. మనం డబ్బుకు కాదయ్య విలువ ఇవ్వాల్సింది మాటకు. మీరు ఇచ్చే రూపాయి నాకు ఇష్టం. అంతకు మించి ఏమి వద్దు "అన్నాడు. ఆ మాటకు గిరి "రూపాయి బిచ్చెగాడు అనుకుంటూ ముందుకు వెళ్ళాడు.

**కనుమ ఎల్లారెడ్డి,**
**తాడిపత్రి, 93915 23027**

# ఇండియా కూటమి ఎన్నికల ప్రచారానికి సిద్ధం

న్యూఢిల్లీ,సెప్టెంబర్14 : ప్రతిపక్షాలంతా కలిసి ఏర్పాటు చేసిన ఇండియా కూటమి ఎన్నికల ప్రచారానికి సిద్ధమైంది. ఇందులో భాగంగానే త్వరలోనే భారీ బహిరంగ సభను నిర్వహించనుంది. అనేక సమావేశాల తర్వాత మధ్యప్రదేశ్‌లో తమ మొదటి బహిరంగ సభను నిర్వహించాలని నిర్ణయించింది. ఎన్సీపీ అధ్యక్షుడు శరద్ పవార్ ఇంట్లో బుధవారం ఇండియా కూటమి సమన్వయ కమిటీ తొలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 12 మంది కూటమి సభ్యులు పాల్గొన్నారు. ఈ క్రమంలోనే త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న మధ్యప్రదేశ్‌లో బహిరంగసభ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో అక్టోబర్ మొదటి వారంలో ఈ సభను నిర్వహించనున్నారు. ఈ సభకు ఇండియా కూటమిలోని పార్టీల సభ్యులంతా హాజరయ్యే అవకాశం ఉంది. అంతేకాకుండా 2024 లోక్‌సభ ఎన్నికల్లో సీట్ల పంపకంపై కూడా కూటమిలోని పార్టీలన్నీ కలిసి త్వరలోనే చర్చించనున్నాయి. ఈ విషయాన్ని డీఎంకే నేత టీఆర్ బాలు ధృవీకరించారు. రాబోయే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలతో పాటు 2024 లోక్‌సభ ఎన్నికలకు కూడా కూటమి త్వరలో సీట్ల పంపకంపై చర్చలను ప్రారంభిస్తుందని ఆయన చెప్పారు. "మేము వివిధ రాష్ట్రాల్లో సీట్ల పంపకానికి సంబంధించి చర్చించాలని నిర్ణయించుకున్నాము. తక్షణమే అసెంబ్లీ ఎన్నికలు జరగబోయే రాష్ట్రాలకు ప్రాధాన్యత ఇస్తాం. అక్టోబర్ మొదటి వారంలో భోపాల్‌లో మొదటి ర్యాలీ నిర్వస్తాం" అని బాలు తెలిపారు. కాగా ఇటీవల ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, త్రిపుర, కేరళ, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్‌లలో ఏడు ఉపఎన్నికలు జరిగిన సంగతి తెలిసిందే. ఇండియా కూటమి ఏర్పాటయ్యాక జరిగిన మొదటి ఎన్నికలు ఇవే కావడం గమనార్హం.

# ఘనంగా మెడికల్ కాలేజీ ప్రారంభ సంబరాలు

- ఉద్యమకారుల త్యాగాలతో ఏర్పడిన "జనగామ మెడికల్ కాలేజీ"
- జనగామ జిల్లా జెఏసి




జనగామ సెప్టెంబర్ 14 (ప్రజామంటలు): జనగామ మెడికల్ ప్రారంభ సంబరాల్లో భాగంగా జెఏసి కన్వీనర్ మంగళంపల్లి రాజు అధ్యక్షతన చౌరస్తాలో జాక్ సభ్యులు టపాకాయలు కాల్చి తమ సంతోషాన్ని వ్యక్త పరిచారు.. గత సంవత్సర కాలంగా ఎన్నో రకాలుగా జాక్ ఉద్యమాలు చేసి ముఖ్యమంత్రి కేసీఆర్ పై ఒత్తిడి పెంచామని, తద్వారా వచ్చిన మెడికల్ కాలేజీ విజయం జనగామ ప్రజలకు అంకితమని, ఉద్యమకారుల ఉద్యమంతో ప్రభుత్వంపై ఒత్తిడి పెరిగి జనగామలో మెడికల్ కాలేజీ పురుడు పోసుకోవడం చాలా సంతోషం అని, అలాగే దీనికి అనుబంధ ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ ఏర్పాటు చేసే వరకు జిల్లా జాక్ ఉద్యమాన్ని కొనసాగిస్తామని జాక్ చైర్మన్ చక్రదారి పేర్కొన్నారు. ప్రెస్టన్ గ్రౌండ్‌లో ముఖ్యమంత్రి ప్రామిస్ చేసిన నర్సింగ్ కాలేజీ..పాల్ టెక్నిక్ కాలేజీల ఏర్పాటుకు వెంటనే ప్రభుత్వం జీవోలు ఇవ్వాలని ఇచ్చేంత వరకు జనగామ జాక్ ఉమ్మడి గా ఉద్యమాలు కొనసాగిస్తామని ప్రముఖ వైద్యులు డాక్టర్ రాజమౌళి అన్నారు. జనగామలో జరిగిన ముఖ్యమంత్రి సభను అడ్డుకోవడం అలాగే కాలేజీ కోసం నిరసనలు తెలిపిన ఉద్యమ కారులపై పెట్టిన అక్రమ కేసులను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని విద్యార్థి జెఏసి కన్వీనర్ పిట్టల సురేష్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రారంభానికి జిల్లా కలెక్టర్ ఉద్యమ కారులను ఆహ్వానం చేయాలని ఎన్ ఎస్ యుఐ జిల్లా అధ్యక్షుడు అభి గౌడ్ డిమాండ్ చేశారు. విద్యార్థి ఉద్యమ విజయమే జనగామ మెడికల్ కాలేజీ ప్రారంభమని టిజివిపి జిల్లా అధ్యక్షుడు గన్ను కార్తీక్ అన్నారు. బిసి ఐక్య వేదిక కన్వీనర్ ఆసర్ల సుభాష్ మాట్లాడుతూ ప్రజలు, విద్యార్థులు పోరాడి గెలిచిన మెడికల్ కాలేజీ ప్రారంభోత్సవ వేడుకలు జెఏసి అధ్వర్యంలో జరగడం సంతోషమని తెలిపారు.జెఏసి నాయకులు తుంగ కౌశిక్ మాట్లాడుతూ.... కోట్లాడి సాధించుకోవడం జనగామ ప్రజలకు తెలుసని, పని చేయని నాయకులను తరిమి కొడతామని హెచ్చరించారు. జనగామ జిల్లాలలో ఉన్న పేద, వెనుక బడిన తరగతుల ప్రజలకు మెడికల్ కాలేజ్ విజయాన్ని అంకితం ఇస్తున్నట్లు సేవలాల్ విద్యార్థి సేన్ జిల్లా కార్యదర్శి అనిల్ చౌహాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాక్ కన్వీనర్ మంగళ పల్లి రాజు, విద్యార్థీ జాక్ నాయకులు పిట్టల సురేష్, సామాజిక వేత్త సాధిక్ ఆలి, డాక్టర్ రాజమౌళి, ఎన్ఎస్‌యూఐ నాయకులు అభిగౌడ్, కౌశిక్, అబ్బాస్, అరుణ్ జయల, సల్ల మహేష్ (చింటు), సన్నీ, విద్యార్థీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ వీరభద్ర స్వామి నక్షత్ర దీక్షమాల విరమణ

### భక్తజనసంద్రంగా మారిన కొత్తకొండ క్షేత్రం



భీమదేవరపల్లి సెప్టెంబర్ 14 (ప్రజామంటలు): మండలంలోని కొత్త కొండ వీరభద్ర స్వామి దేవాల యంలో గురు స్వామి మొగిలిపాలెం రాంబాబు చేతుల మీదుగా వీరభద్ర నక్షత్ర మాలదీక్షను చేపట్టిన మాలధారులు గురువారం దీక్షలు విరమించారు. మాల ధరించిన భక్తులు ఉదయం ఆలయ ప్రాంగణంలో గురుస్వామి చేత ప్రత్యేక పూజలు చేసి అనంతరం దీక్ష విరమించారు. వివరాలలోకి వెళితే ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధి చెందిన శ్రీ కొత్తకొండ వీరభద్ర స్వామి క్షేత్రం భక్తజనసంద్రంగా మారింది. గురువారం శ్రీ వీరభద్ర నక్షత్రదీక్షా మాలధారుల విరమణ కార్యక్రమంలో పలు గ్రామాల భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కిషన్ రావు, ఆలయ చైర్మన్ మాడిశెట్టి కుమారస్వామి, దీక్ష చేపట్టిన స్వాముల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వర్షకొండలో ఓటర్ అవగాహన ర్యాలీ




ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 14 (ప్రజామంటలు): జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వర్షకొండ లోని "ఎలక్టోరల్ లిటరసీ క్లబ్ "విద్యార్థుల ఆధ్వర్యంలో రానున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని 100% ఓటర్ నమోదు మరియు తప్పనిసరిగా ఓటింగ్ ప్రక్రియలో పాల్గొని ఓటు వెయ్యాలని తెలుపుతు ప్లకార్డ్స్ ద్వారా గ్రామంలో ఓటర్ అవగాహన ర్యాలీ నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మండలం ఫోరం అధ్యక్షుడు పొనకంటి వెంకట్, ఉప సర్పంచ్ మంగలి పెల్లి లక్ష్మణ్, నాయకులు దొంతుల తుక్కారాం గ్రామస్తులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుని అరెస్ట్ నిరసిస్తూ బిజెపి ఆందోళన



జగిత్యాల సెప్టెంబర్ 14 (ప్రజామంటలు): నిరుద్యోగ సమస్యపై 24 గంటల ఉపవాస దీక్ష చేపట్టిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మరియు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పై పోలీసులు అక్రమంగా బలప్రయోగం చేసి అరెస్టు చేసిన విషయాన్ని ఖండిస్తూ జగిత్యాలలో భారతీయ జనతా పార్టీ తరపున స్థానిక ఆర్డి ఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ జగిత్యాల అసెంబ్లీ కన్వీనర్ చిలకమర్రి మదన్ మోహన్ మాట్లాడుతూ... నిరుద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీ అయిన నిరుద్యోగ భృతిని వెంటనే అమలు చేయాలని, నోటిఫికేషన్ లువెంటనే విడుదల చేయాలని లేనట్లయితే భారతీయ జనతా పార్టీ తరపున భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలు చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు డాక్టర్ శైలేందర్ రెడ్డి, జగిత్యాల పట్టణ అధ్యక్షులు వీరభత్తిని అనిల్ కుమార్, జిల్లా కోశాధికారి దశరథ్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి భూమి రమణ, పట్టణ ప్రధాన కార్యదర్శి రాజన్న, నాయకులు శ్రీనివాస్ గౌడ్, సత్తయ్య గౌడ్, తరాల మహేష్, కొడిపల్లి విష్ణు, బద్దెల గంగరాజం, అరవింద్, పులి శ్రీధర్, బొందుకూరి శ్రీను, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు అవగాహన కార్యక్రమము



హుజురాబాద్ సెప్టెంబర్ 14 (ప్రజామంటలు): హుజురాబాద్ పురపాలక సంఘము పరిధిలో పురపాలక చైర్ పర్సన్ గందె రాధిక ఆధ్వర్యములో ప్రజలకు ఓటరు అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా పురపాలక సంఘ కౌన్సిల్ సభ్యులు, మునిసిపల్ సిబ్బంది, మెప్మా ఆర్పీలు మరియు పట్టణ ప్రజలు హుజురాబాద్ పురపాలక సంఘ కార్యాలయము నుండి స్థానిక అంబేద్కర్ చౌరస్తా వరకు ఓటరు అవగాహణ ర్యాలీ కార్యక్రమమును నిర్వహించి, ప్రతిజ్ఞ చేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమములో హుజురాబాద్ మునిసిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, కమిషనర్ సల్వాది సమ్మయ్య, వార్డు సభ్యులు, పురపాలక సంఘ సిబ్బంది, మెప్మా ఆర్పీలు మరియు పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## మండపాలకు ఉచిత విద్యుత్ కనెక్షన్

### ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



జగిత్యాల సెప్టెంబర్ 14 ( ప్రజామంటలు): పట్టణంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేయనున్న వినాయక మండపాలకు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సూచన మేరకు వినాయక మండపాలకుకు ఉచిత విద్యుత్ అమలు చేయాలని తీర్మానించిన జగిత్యాల పురపాలక సంఘం. విద్యుత్ శాఖకు ముందస్తుగానే వినాయక మండపాల విద్యుత్ బిల్లు 4 లక్షల 68 వేలు డిఈ ఆపరేషన్స్ రాజిరెడ్డి కి ఎమ్మెల్యే చేతుల మీదుగా చెల్లించిన జగిత్యాల పురపాలక సంఘం. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, డిఈ రాజేశ్వర్, కౌన్సిలర్ లు, కొ ఆప్షన్ సభ్యులు, అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి



### కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల సెప్టెంబర్ 14 (ప్రజామంటలు): కోరుట్ల పట్టణంలో గత 4 రోజులుగా అంగన్వాడి టీచర్లు చేస్తున్న ధర్నాలో భాగంగా గురువారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వాడి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడ కృష్ణారావు అంగన్వాడీ టీచర్లకు భోజన ఏర్పాట్లు చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని కోరారు తెలంగాణ రాష్ట్రం సిద్ధించినప్పటి నుండి కేవలం ఒకే కుటుంబం లబ్ది పొందుతుందన్నారు బిఆర్ఎస్ నేతలకు తప్ప ప్రతి ఒక్క తెలంగాణ బిడ్డకు కేసీఆర్ పాలన శాపంలా మారిందన్నారు అంగన్వాడీ ఉద్యోగులను హెల్పర్లను పర్మినెంట్ చేయాలని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని పెన్షన్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలని సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చెల్లించాలని రిటైర్ మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు పది లక్షలు హెల్పర్లకు 5 లక్షలు చెల్లించాలని ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తూ ముఖ్యంగా అంగన్వాడీ సెంటర్ల మౌలిక సదుపాయాలు మెరుగు పరచాలని మంచి క్వాలిటీ ఉన్న ఆహారాన్ని వస్తువులను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలు వారి స్థాయికి మించి ఎంతో సేవ చేస్తున్న ఉద్యోగుల న్యాయ పూరితమైన హక్కుల కోసం నిరవధిక సమ్మెకు దిగిన తక్షణమే పై అధికారులు బెదిరింపులకు దిగుతూ సెంటర్ల తాళాలు పగులగొట్టి నడిపే ప్రయత్నం చేస్తాం మిమ్మల్ని ఉద్యోగాల నుంచి తొలగిస్తామని భయ భ్రాంతులకు గురి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మంత్రి సత్యవతి రాథోడ్ అంగన్వాడీ నాయకురాళ్లతో మాట్లాడుతూ మీరు చనిపోతే 20 వేలు ఆయాలు చనిపోతే 10 వేలు ఖర్చులకు ఇస్తామని మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కరోనా కల్లోలంలో తమ ప్రాణాలను తమ కుటుంబ ప్రాణాలను సైతం పణంగా పెట్టి వారు అందించిన సేవలను విస్మరించడం అనేది దురదృష్టకరమన్నారు. అంగన్వాడీ టీచర్లకు హెల్పర్లకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని వర్గాల ప్రజల యోగక్షేమాలతో పాటుగా ఉద్యోగుల సంక్షేమం భద్రత మీద కూడా తప్పకుండా దృష్టి పెట్టి పని చేస్తుందని అన్ని సమస్యలు పరిష్కారం కావాలంటే ఈ అహంకార బిఆర్ఎస్ పార్టీని గద్దెదించే సమయం ఆసన్నమైందన్నారు. ఈకార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఉపాధ్యక్షులు నయిం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, కార్యదర్శి మ్యాకల నర్సయ్య, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వాన్, ముజిబిత్, జబ్బార్, సోహైల్ తదితరులు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మికుల మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ



జనగామ సెప్టెంబర్ 14 (ప్రజామంటలు): కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 22వ తేదీన ఇందిరా పార్క్ వద్ద జరిగే మహాధర్నా పోస్టర్ ఆవిష్కరించారు. లింగాల గణపురం మండల కేంద్రంలోని సంఘం ఆఫీసులో జిల్లా కమిటీ సభ్యులు బసవగాని మహేందర్, బైరు కుమార స్వామి, గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య పోస్టర్ ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారు. తాళ్ల ఎక్కే క్రమంలో ప్రమాదం జరిగి వందలాదిమంది చనిపోవడం, కాళ్ళు చేతులు విరగడం, నడుము పడిపోవడం జరుగుతుందని, రాష్ట్రంలో రెండు రోజులకు ఒకరు చనిపోతున్నారని, వీరి ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలని, సేఫ్టి మోకులు ఇవ్వాలని, సభ్యులందరికీ ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని, 2023- 24 బడ్జెట్ లో గీత కార్మికులకు కేటాయించిన డబ్బులు వెంటనే విడుదల చేయాలని, మునుగోడు ఉప ఎన్నికలలో కెటిఆర్ ఎక్సైజ్ మినిస్టర్ వి శ్రీనివాస్ గౌడ్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని, అలాగే 18 డిమాండ్ల పరిష్కారం కోసం 2023 సెప్టెంబర్ 22 న (శుక్రవారం) హైదరాబాద్ లోని ఇందిరా పార్కు వద్ద జరిగే మహాధర్నాకు రాష్ట్ర నలుమూలల నుండి వేలాది మంది గీత కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో జిల్లా కమిటీ సభ్యులు ఉప్పునుంతల అయోధ్య, వడ్లకొండ వెంకటేష్, గంగాపురం శ్రీనివాస్, బుసిగంపల సమ్మయ్య, బసవగాని విటల్, కెజికెఎస్ అధ్యక్షులు వరంగల్ మల్లేశం, బెజ్జం చంద్రయ్య, పులకరం స్వామి, బోయిని సత్తయ్య, బోయిని శివాలస్వామి, బెజ్జం ఆంజనేయులు, బోయిన, సోషల్ మీడియా కన్వీనర్ ఎడ్ల వసంత్, ఎడ్ల తిరుపతి, బోయిని శివకృష్ణ, పులకరం యాకయ్య, బోయిని శీను, బోయిని లక్ష్మణ్, బోయిని సత్యనా రాయణ, బోయిని శీను, బోయిని యాకు బెజ్జం కృష్ణ పాల్గొన్నారు.

## వైద్య కళాశాల ప్రారంభోత్సవ ఏర్పాట్ల పరిశీలన



### ఎమ్మెల్యే, కలెక్టర్, అదనపు కలెక్టర్లు, డిసిపి

జనగామ సెప్టెంబర్ 14 (ప్రజామంటలు): జనగామ శాసనసభ్యులు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, డిసిపి సీతారాం, అదనపు కలెక్టర్లు రోహిత్ సింగ్, సుహాసిని సంబంధిత విభాగాల అధికారులతో కలిసి ఈ నెల15వ తేదీ శుక్రవారం జనగామ జిల్లాలో ఏర్పాటు చేసిన వైద్య కళాశాలను ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర రావు వర్చువల్ విధానం ద్వారా ప్రారంభోత్సవం చేయనున్నారు అందుకు సంబంధించి ఏర్పాట్లను జిల్లా కలక్టర్ సి.హెచ్. శివలింగయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి మాట్లాడుతూ.... దేశంలో ఎక్కడలేని అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచన విధానం ద్వారా ప్రజలకు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తూ విద్యా, వైద్యం, వ్యాపార తదితర అంశాలపై దృష్టి పెట్టి అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని అందులో భాగంగానే జనగామ జిల్లాకు వైద్య కళాశాలలను మంజూరు చేసి (100) సీట్లతో రేపు ప్రారంభం చేయుచున్న సందర్భంగా జనగామ జిల్లా ప్రజలు ముఖ్యమంత్రి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలపాలని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య మాట్లాడుతూ.... ప్రభుత్వం మంజూరు చేసిన వైద్య కళాశాలను జనగామ జిల్లా చంపక్ హిల్స్ లో ఏర్పాటు చేయడం జరిగిందని రేపు ముఖ్యమంత్రి చేతుల మీదుగా వర్చువల్ విధానం ద్వారా ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉందని అన్నారు. వంద మంది విద్యార్థిని, విద్యార్థులు వైద్య కళాశాల అధ్యాపకులు, జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని అన్నారు. పార్కింగ్ , సిట్టింగ్, కళాశాల ప్రాంగణంలో మిగిలిపోయిన పనులను ఈ సాయంత్రంలోగా వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మురళీకృష్ణ, కళాశాల ప్రిన్సిపల్ గోపాలరావు, డిఎంహెచ్ఓ ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం సర్పంచ్ ను సన్మానించిన గ్రామప్రజలు



ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 14 (ప్రజామంటలు): ఇబ్రహీంపట్నం మండల గ్రామ పంచాయతీ స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ పురస్కారాన్ని అందుకున్న గ్రామ సర్పంచ్ నేమురి లత సత్యనారాయణ ను గ్రామ ప్రజలు సన్మానించారు. ప్రజలు మాట్లాడుతూ.... మన గ్రామాన్ని ఇంకా అభివృద్ధి చేసి మరెన్నో పురస్కారాలు అందుకోవాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గూడ రాంరెడ్డి, నాయకులు రెబ్బటి రాజేందర్, పెండ్యాల సాయన్న, కనుక జగన్, రమేష్, మల్లన్న, పవన్, రమేష్, బాలయ్య, యాసిన్, రుక్మాజీ, శ్రీను పాల్గొన్నారు.

## కోరుట్లలో గృహలక్ష్మి లబ్దిదారులకు పట్టాలు అందజేత



కోరుట్ల సెప్టెంబర్ 14 (ప్రజామంటలు): పట్టణంలోని కటుకం సంగయ్య హాలులో గృహలక్ష్మి లబ్ది దారులకు ఎమ్మెల్యే విద్యా సాగర్ రావు, సంజయ్ లు పాల్గొని పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ప్రత్యేకంగా పథకాలు ప్రవేశపెట్టి ఇల్లు లేని వారి యొక్క ఇంటి నిర్మాణం కల సాకారం చేసే ముఖ్య ఉదేశ్యంతో గృహలక్ష్మి అనే పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రవేశ పెట్టారని తెలిపినారు. కోరుట్ల పట్టణంలో గృహలక్ష్మి పథకంలో భాగంగా సుమారు 450 మందికి 3లక్షల చొప్పున ప్రొసీడింగ్ పత్రాలను అందచేయ్యడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు అలాగే ఇంట్లో అప్పుడే పుట్టిన బిడ్డ దగ్గరి నుండి పెళ్లి చేసి అత్తగారింటికి పంపేవరకు ఏదో ఒక్క రూపంలో ప్రభుత్వం తరుపున పథకాలు అందజేయ్యడం జరుగుతుందని. మహిళలకు ప్రత్యేక గౌరవం ఇస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అందరం కలిసి కెసిఆర్ కు రుణపడి ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అర్డిఓ రాజేశ్వర్ మున్సిపల్ చైర్మన్ అన్నం లావణ్య అనిల్ , వైస్ చైర్మన్ గడ్డమీది పవన్, జెడ్పిటిసిలు, ఎంపిపిలు, మున్సిపల్ కమీషనర్ రాజేశం, కౌన్సిలర్లు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## తాహసిల్దార్ కార్యాలయం ముందు బిజెపి నాయకుల నిరసన



చిల్వూర్ సెప్టెంబరు 14 (ప్రజామంటలు): భారతీయ జనతా పార్టీ మండల నాయకులు మండల అధ్యక్షుడు దిలీప్ ఆధ్వర్యంలో బిజెపి ఉపవాస దీక్షను భగ్నం రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ గురువారం మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం విద్యార్థులు, యువత, నిరుద్యోగుల, సమస్యలపై బిజెపి రాష్ట్ర అధ్యక్షులు జి. కిషన్ రెడ్డి ఇందిరా పార్కు వద్ద చేపట్టిన ఉపవాస దీక్షను పోలీసులు భగ్నం చేసి నాయకుల అక్రమ అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ గురువారం తాహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల లో పదాధికారులు వివిధ మోర్చా అధ్యక్షులు ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, శక్తి కేంద్ర ఇన్చార్జిలు, ప్రధాన కార్యదర్శి గాలి రాజు, పెండ్యాల దిలీప్ కుమార్, బాణాల శ్రీనివాస్, వెలిశాల శ్రీనివాస్, కందుకూరి రజనీకాంత్, దొరశ్రీను, ముక్కెర శ్రావణ్ కుమార్, పిట్టల రమేష్ కుమార్, దామెర ప్రశాంత్, కనకం ప్రవీణ్, మధు నాయక్, తదితరులు పాల్గొన్నారు.



ఈనెల 16న హైదరాబాద్ ఇందిరా పార్క్ లో తెలంగాణ కాంట్రాక్టు హౌవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ నేతృత్వంలో జరిగే సంగ్రామ సభకు కాంట్రాక్టు హవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అందరు పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ జనగామ జిల్లా గౌరవ అధ్యక్షులు రాపర్తి రాజు కోరారు. ఈ సమావేశంలో పాల్గొన్న కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ యూనియన్ నాయకులు సిబ్బంది పి స్వరూప, సబితా, ఉమా మహేశ్వరి, హపీజ, అమీనా, మహాబీ, జి సబిత, లావణ్య బాబు.

## బేడ (బుడ్గ) జంగం చైతన్య వేదిక రాష్ట్ర మహాసభ

### వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన వినోద్ కుమార్



హైదరాబాద్ సెప్టెంబర్ 14 ( ప్రజామంటలు): బేడ (బుడ్గ) జంగం చైతన్య వేదిక రాష్ట్ర మహాసభ వాల్ పోస్టర్ ను రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ ఆవిష్కరించారు. గురువారం మంత్రుల నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో బేడ (బుడ్గ) జంగం రాష్ట్ర అధ్యక్షుడు జగదీష్, రాజకీయ వేదిక రాష్ట్ర కన్వీనర్ చింతల యాదగిరి, మహాసభ సమన్వయకర్త కళ్యాణం శరత్ చంద్ర, రాష్ట్ర ప్రతినిధులు సహదేవుడు, మన్యం, గోపాల్, వెంకటేష్, రాములు, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు. ఈనెల 18 వ తేదీన హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగే ఈ రాష్ట్ర మహాసభలో మంత్రులు టీ. హరీష్ రావు, కేటీఆర్, వీ. శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్, జోగినపల్లి శ్రీనివాస్ రావు, సంఘం జాతీయ అధ్యక్షుడు ప్రొఫెసర్ డాక్టర్ ఎన్.ఆర్. వెంకటేష్, తదితరులు హాజరు కానున్నట్లు కన్వీనర్ చింతల యాదగిరి తెలిపారు. చట్ట సభల్లో బేడ (బుడ్గ) జంగం కులస్థులకు అవకాశాలు కల్పించాలన్న డిమాండ్ తో ఈ రాష్ట్ర మహాసభ నిర్వహించనున్నట్లు చింతల యాదగిరి పేర్కొన్నారు. రాష్ట్రంలో 10 లక్షల మంది బేడ (బుడ్గ) జంగం జనాభా ఉన్నట్లు చింతల యాదగిరి తెలిపారు.

## నర్సింగాపూర్ గ్రామానికి చెందిన పలువురు బి.ఆర్.ఎస్ పార్టీలో చేరిక



జగిత్యాల సెప్టెంబర్ 14 (ప్రజామంటలు): జగిత్యాల రూరల్ మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన 30 మంది నాయకులు,యువకులు,మహిళలు కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో బిఆర్ఎస్ పార్టీలో చేరగా పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సరోజన మల్లారెడ్డి, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు మహేష్, గ్రామ శాఖ అధ్యక్షులు గంగారెడ్డి, మాజీ ఎంపిటిసి కుడుకల లక్ష్మణ్, నాయ కులు బక్కషెట్టి తిరుపతి, బెజ్జంకి నరేష్, గుమ్మడి జీవన్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ ఆలయంలో పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



జగిత్యాల సెప్టెంబర్ 14 (ప్రజామంటలు): పట్టణంలోని పురాణిపేటలో శ్రీ లోకమాత పోచమ్మ ఆలయంలో 61వ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, మున్సిపల్ ఛైర్మెన్ గోలి శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు శివ కేసరి బాబు, బొడ్ల జగదీష్, కూతురు రాజేష్, నాయకులు పడాల శ్రీనివాస్, డిష్ జగన్, గాజుల రాజేందర్, బట్టు ప్రవీణ్, సతీష్, టివి సత్యం, నిరంజన్, శివ ప్రసాద్, రమణ, గాజుల శ్రీనివాస్, అంగడిమఠం సాయి తదితరులు పాల్గొన్నారు.

## శనివారం సింగరేణి కాలనీలో ఫ్రీ మెడికల్ క్యాంపు

సికింద్రాబాద్ సెప్టెంబర్ 14 (ప్రజా మంటలు): ఈనెల 16 శనివారం సింగరేణి కాలనీ లోని వాంబే హౌసెస్ సరళా దేవి ప్రభుత్వ పాఠశాలలో కోహెన్స్ లైఫ్ సైన్సెస్ సీఎస్ఆర్ సహకారంతో ఉచిత వైద్య ఔషద శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు జనహిత సేవా ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. ఉదయం 10 నుంచి మద్యాహ్నం 2 వరకు కొనసాగే మెడికల్ క్యాంపులో మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి చెందిన వైద్య నిపుణులు పలు రకాల వైద్య పరీక్షలను నిర్వహించి, ఉచితంగా మందులను అందచేస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని స్థానిక ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.




# వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి

- ప్రశ్నించే ముందు ఆలోచించుకోవాలని ఎమ్మెల్సీ కవితకు హితవు
- బీసీలకు కేటాయించిన స్థానంలో బీసీలను కూర్చోబెట్టామనడం విడ్డూరం
- మీరు ఏమైనా జనరల్ స్థానాన్ని ఏమైనా బీసీలకు కేటాయించారా?
- దళితులను సీఎం చేస్తానని కేసీఆర్ చెప్పింది నిజం కాదా
- పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి



జగిత్యాల సెప్టెంబర్ 14 (ప్రజామంటలు): జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్లో గురువారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో టీఆర్ఎస్ నాయకుల ఆత్మీయ సమ్మేళనంలో జగిత్యాలకు జీవన్‌రెడ్డి ఏం చేశారని ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించడాన్ని ఆయన తప్పుపట్టారు. ఎమ్మెల్సీ కవిత వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని, జగిత్యాల జిల్లాలోని అన్ని గ్రామాలకు రోడ్లు వేశామని, తాగునీరు, విద్యుత్ సరఫరా సౌకర్యం కల్పించి, మౌలిక వసతులకు పెద్దపీట వేశామన్నారు. బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్న మామిడి మార్కెట్ను రైతుల కోసం 25 ఎకరాల్లో ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. ఎన్నికలు రాగానే యావర్ రోడ్డు అంశం తెరపైకి తీసుకువస్తున్నారని, కాంగ్రెస్ పాలనలో యావర్ రోడ్డును 40ఫీట్ల నుండి 60ఫీట్లకు పెంచామని గుర్తు చేశారు. 2017 జూన్ 30న జగిత్యాల అప్పటి మున్సిపల్ చైర్ పర్సన్ తాటి పర్తి విజయ లక్ష్మి అద్వర్యంలో మున్సిపల్ మంత్రి కేటీఆర్కుయావర్ రోడ్డును 100 ఫీట్లకు పెంచాలని ప్రతిపాదన చేశామని, యావర్ రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేస్తే కాంగ్రెస్ పార్టీకి పేరువస్తుందనే అక్కసుతో అనుమతి ఇవ్వకుండ ఏడాదికాలం తొక్కిపెట్టారని, ఎన్నికల్లో యావర్ రోడ్డు అంశాన్ని ఉపయోగించుకున్నారని అన్నారు. కేవలం ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నచోట మాత్రమే రోడ్డు యావర్ రోడ్డు వెడల్పు చేశారని, ప్రైవేట్ ఆస్తులు ఉన్న చోట వెడల్పు చేయలేదని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో స్థలం సేకరించి, నాలుగు వేల ఇళ్ల నిర్మాణం చేపడితే వివిధ దశల్లో నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేస్తే కాంగ్రెస్ పార్టీకి పేరు వస్తుందని, పూర్తి చేయకుండ అదే స్థలంలో డబల్ బేడ్రూం ఇళ్ల నిర్మాణం తెరపైకి తీసుకువచ్చి, ఐదేళ్లు గడుస్తున్నా ఇంకా కొలిక్కి రాలేదన్నారు. రిజర్వాయర్ అటవీ ముంపు ప్రాంతానికి ప్రత్యామ్నయంగా భూములు కేటాయించలేదని, ఖమ్మంలో సీతారామ ప్రాజెక్టు కోసం బీమారంలో భూములు కేటాయించారని గుర్తు చేశారు. రిజర్వాయర్కు షెట్టర్లు బిగించకపోవడంతో మత్స్యకారులు రెండేళ్లుగా ఉపాధి కోల్పోతుండడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతోందని విమర్శించారు. మరోసారి గెలిపిస్తే అల్లీపూర్, ఒడ్డెలింగాపూర్ను మండలాలుగా ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్సీ కవిత చెప్పడాన్ని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తప్పుపట్టారు. ప్రస్తుతం ఉన్నది. మీ ప్రభుత్వమే కదా.. ఇప్పుడు మండలాలను ఏర్పాటు చేస్తే మిమ్మల్ని అడ్డుకుంటున్నది ఎవరని మొన్న గెలిపిస్తే ఏం చేశారని నిలదీశారు. నియంతృత్వ, అప్రజాస్వామిక ప్రభుత్వాన్ని అడ్డుకునేందుకు అనుభవజ్ఞులైన నాయకులు అవసరమని ప్రజలు, నాయకత్వం భావిస్తున్నారని అన్నారు. జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ పదవిని బీసీ మహిళకు అప్పగించామని ఎమ్మెల్సీ కవిత గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని, బీసీ మహిళకు కేటాయించిన స్థానంలో బీ సీ మహిళకు కేటాయించడంలో మీరు చేసింది ఏముంది.. జనరల్ స్థానాన్ని బీసీకి కేటాయించారా అని నిలదీశారు.కాంగ్రెస్ పార్టీ బీర్పూర్లో జనరల్ స్థానంలో బీసీకి కేటాయించింది అన్నారు.తెలంగాణ రాష్ట్ర సీఎంగా దళితుడినీ చేస్తామని మీ నాన్న చెప్పింది నిజం కాదా.. అని ఎమ్మెల్సీ కవితను ప్రశ్నించారు. దళితుల్లో సీఎం గా అర్హులు ఎవరూ మీకు కనపడలేదా అని నిలదీశారు. 2014 లో కనీసం దళితులకు ఉప ముఖ్యమంతి పదవి ఇచ్చారు. 2018 లో ఆ స్థానంలో కూడా దళితులు లేకుండా చేశారని దుయ్యబట్టారు. తాను చిన్నప్పటి నుండి కష్టపడి ఎదిగానని అన్నారు. కుటుంబ పాలన గురించి మీరు నాకు పాఠాలు చెబుతున్నారా ఎమ్మెల్సీ కవితను అని నిలదీశారు. 2007లో నా తమ్ముడిని కనీసం కౌన్సిలర్ గా కూడా పోటీకి అనుమతించలేదని గుర్తు చేశారు. ప్రజాభిమానం ఎదుట మీ డబ్బు సంచులు, మద్యం పనిచేయవని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆది నుండి కేవలం హరీశ్ రావు మాత్రమే ఉన్నారని, 2004 లో కేసీఆర్ మంత్రి అయిన తర్వాత మాత్రమే కవిత, కేటీఆర్ అమెరికా నుండి వచ్చారని గుర్తు చేశారు. సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని నిధులకు అనుగుణంగా అమలు చేస్తాయి. దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ ఉచిత విద్యుత్ పథకం ప్రవేశపెట్టారని, ప్రజల అవసరాలు అనుగుణంగా 108, 104 ప్రవేశపెట్టారని అన్నారు. పంట రుణాలు సకాలంలో చెల్లించిన వారికి రూ.5000 ప్రోత్సాహకం అందించామని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం సిలిండర్ ధర పెంచితే రాష్ట్ర ప్రజలపై భారం పడకుండ రాయితీ కల్పించామని గుర్తు చేశారు. గతంలో రాయికల్లో పెన్షన్ రూ.2000 ఇస్తామని ప్రకటిస్తే ఎలా ఇస్తారంటూ మంత్రి కేటీఆర్ ఎద్దేవా చేసి, ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రూ.2016 ప్రకటించారని గుర్తు చేశారు. పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా ప్రభుత్వ ఉద్యోగులకు ఇస్తున్న పీఆర్సీ మాదిరిగా నిరుపేదలకు పెన్షన్ రూ. 4000 ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతానికి బడ్జెట్లో 64వేల కోట్లు కేటాయించారని, 2014లో తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ 1లక్ష కోట్లు ఉన్నదని 2023-24లో బడ్జెట్ 3లక్షలకు పెరిగిందని అన్నారు. ఆ మేరకు పెన్షన్ పెంచాల్సిన ఆవశ్యకత ఉందని, పెన్షన్ రూ. 4000 ఇచ్చి తీరుతామని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి స్పష్టం చేశారు. పోడు భూముల పట్టాల పంపిణీపై రాహుల్ గాంధీ అప్డేట్ కావాలనే వ్యాఖ్యను ఖండిస్తూ.... మీ లాగా స్కాంలలో అప్డేట్ కావడం మాకు సాధ్యంకాని పని అని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్సీ కవిత జగిత్యాలలోని అత్మీయ సమ్మేళనంలో బీజేపీ నాయకత్వంపై ఒక్క విమర్శ చేయలేదని, కవిత మద్యం కేసులో పీకల్లోతు కూరుకుపోయి ఉందని విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఇకనైనా వాస్తవాలు తెలుసుకొని, మాట్లాడాలని, అవాకులు.. చెవాకులు పేలడం సరికాదని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి హితవు పలికారు. కార్యక్రమంలో పీసీసీ ప్రచార కమిటీ సభ్యులు బండ శంకర్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మీ దేవేందర్రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నందయ్య, కాంగ్రెస్ జగిత్యాల రూరల్ మండలాధ్యక్షుడు జున్ను రాజేందర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్త మోహన్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లెపల్లి దుర్గయ్య, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దర రమేశ్ బాబు, కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు సిరాజొద్దీన్ మన్సూర్, ఎంపీపీ మసర్థి రమేశ్, చందా రాధాకిషన్, పుప్పాల అశోక్, పీసీసీ ఎన్ఆర్ఐ సెల్ కన్వీనర్ చాంద్పాషా, కాంగ్రెస్ జిల్లా కార్మిక శాఖ విభాగం అధ్యక్షుడు బొల్లి శేఖర్, జిల్లా మత్స్యశాఖ విభాగం అధ్యక్షుడు తో పారపు రజనీకాంత్, ద్యావర శ్రీనివాస్, బందారు స్వామి, మామిడిపల్లి మహిపాల్, దూలూరి సాయి, వినయ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గుండా మధు తదితరులు పాల్గొన్నారు.

## కన్నాళ్, మేజర్, డి.ఎస్.పి లకు కొవ్వొత్తులతో ఘన నివాళులు



జగిత్యాల సెప్టెంబర్ 14 ( ప్రజామంటలు): జగిత్యాల జిల్లా కేంద్రంలోని తాహసిల్ చౌరస్తాలో ఉగ్రవాద దాడిలో వీరమరణం పొందిన సైనికులకు ఘన కొవ్వొత్తులతో నివాళులర్పించిన భారత్ సురక్ష సమితి నాయకులు. రిటైర్డ్ ఆర్మీ టి. రవి, భారత్ సురక్ష సమితి జగిత్యాల ప్రధాన కార్యదర్శి ఆక్కనపెల్లి కాశీనాథం, మాట్లాడుతూ నిన్న జమ్ము కాశ్మీర్ లోని అనంత నాగులో జరిగినటువంటి ఉగ్రవాదులకు సైనికులకు జరిగినటువంటి కాల్పుల్లో భారత్ దేశ సైనికులు వీరమరణం పొందడం చాలా బాధాకరం అని వారి ఆత్మకి శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ఆ దేవుడు ఎల్లవేళలా తోడుండాలని, దేశానికి రైతు ఒక కన్ను అయితే జవాను రెండవ కన్ను అలాంటిది ఉగ్రవాదులు మన సైనికులను చంపడం పిరికిపంద చర్య అని అన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం ఇలాంటి పునరావృతం కాకుండా ఉగ్రమూఖలపై ఎదురు దాడి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు బిజెపి సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ ఏసిఎస్ రాజు జిల్లా ఉపాధ్యక్షులు వేముల పోచమల్లు జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్, తునికి అంజయ్య, శీల గంగారం, గాదాసు భూమయ్య, వేముల దేవరాజం, గంద్ర ప్రవీణ్ రావు, వనమాల సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ బండారి మల్లికార్జున్, నరేందుల శ్రీనివాస్, కొలుగూరి ప్రసాద్, కొత్తకొండ బాలయ్య, భోగ దేవయ్య, బాసెట్టి దుబ్బరాజం, మహేష్, సంపత్ రావు, బొందుకూరి శ్రీనివాస్, బడే శంకర్, బ్రాహ్మణపల్లి రాజేందర్, విశ్వ హిందూ పరిషత్ జగిత్యాల జిల్లా సహ కార్యదర్శి గాజోజు సంతోష్, సిరిపురం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం



కోరుట్ల సెప్టెంబర్ 14 (ప్రజామంటలు): నిజామాబాద్ పార్లమెంటు పరిధిలోని కోరుట్ల నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశం పట్టణంలోని శివారులో గల ఫంక్షన్ హాల్లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కర్ణాటకలోని "సిరి గొప్ప" నియోజవర్గ ఎమ్మెల్యే నిజామాబాద్ పార్లమెంట్ అబ్జర్వర్ బి. ఎం. నాగరాజు ముఖ్యఅతిథిగా విచ్చేసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... మన మందరం కలసి కట్టుగా ఉండి ఈ ఎన్నికలలో పార్టీని గెలిపించాలని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేల నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్ కు దరఖాస్తు చేసుకున్న ఆశావాహులు పాల్గొన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి నర్సింగ రావు, కొమిరెడ్డి కరంచంద్, కాటిపల్లి శ్రీనివాసరెడ్డి, కల్వకుంట్ల సుజిత్ రావు, రుద్ర శ్రీనివాస్, ఎం.డి. షాకీర్, మరియు బీసీ సెల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వెంకటేష్ గౌడ్, కిషన్ సేల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాకిటి సత్యం రెడ్డి, కోరుట్ల నియోజవర్గంలోని మండల కాంగ్రెస్ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## తుక్కుగూడ విజయభేరి సభను వియవంతం చేయాలి

### కాంగ్రెస్ మేనిఫెస్టో మెంబర్ మర్రి ఆదిత్య రెడ్డి



సనత్ నగర్ సెప్టెంబర్ 14 (ప్రజామంటలు): తుక్కుగూడలో ఈనెల 17న జరగనున్న కాంగ్రెస్ విజయభేరి సభను విజయవంతం చేయాలని టీపీసీసీ సభ్యులు, కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ మెంబర్ మర్రి ఆదిత్య రెడ్డి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను కోరారు. గురువారం అమీర్పేట్ శ్రీ శుభం ఫంక్షన్ హాల్లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్ అధ్యక్షతన, సికింద్రాబాద్ పార్లమెంటరీ అబ్జర్వర్ రూబీ ఆర్ మనోహరన్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవి ముఖ్య అతిధులుగా హాజరైన కాంగ్రెస్ విజయభేరి సభ సన్నద్ధత సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సోనియా గాంధీ వల్లే నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేరిందని గుర్తు చేశారు. విజయభేరి సభకు విచ్చేయుచున్న సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ, మల్లి ఖార్జున్ ఖర్గేలకు ఘన స్వాగతం పలకాలని, సనత్నగర్ నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున హాజరై సభ విజయవంతం చేయాలని ఆదిత్యరెడ్డి పిలుపునిచ్చారు. తన తాత మర్రి చెన్నారెడ్డి సనత్నగర్ నుంచే ఎమ్మెల్యేగా ఎన్నికై ముఖ్యమంత్రిగా పాలన అందించారని గుర్తు చేశారు. రాబోయే ఎన్నికల్లో సనత్నగర్లో కాంగ్రెస్ జెండా ఎగురవేసి సోనియా గాంధీకి కానుకగా ఇస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,టీపీసీసీ సెక్రటరీ ఎన్. విఠల్, డాక్టర్ శివకుమార్ లాల్, శైలేష్ గౌడ్, కృష్ణ యాదవ్, సత్యనారాయణ, నజీర్ (అడ్డు). వేద ప్రకాశ్ యాదవ్, కృష్ణ ముదిరాజ్, త్రికాల మనోజ్ కుమార్, చక్రం ప్రభాస్, రమేష్, సురేష్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్దాలుగా పేషంట్ల సేవలో గాంధీ అలుమ్ని

- కరోనా పాండమిక్ లో రూ. 2 కోట్ల మెడికల్ ఎక్విప్ మెంట్ అందచేత
- 10 వేల మందికి సీపీఆర్ పై ఉచిత శిక్షణ
- ఘనంగా గాంధీ మెడికల్ కాలేజీ ఫౌండేషన్ డే




సికింద్రాబాద్ సెప్టెంబర్ 14 (ప్రజామంటలు): గాంధీ మెడికల్ కాలేజీ అలుమ్ని అసోసియేషన్ గత దశాబ్దాల తరబడిగా సమాజ సేవలో ముఖ్యంగా పేషంట్లకు అండగా నిలుస్తు అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుందని నిమ్స్ మాజీ డైరెక్టర్ డా. కే. రాజారెడ్డి, గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రొ. రాజా రావు లు అన్నారు. గాంధీ మెడికల్ కాలేజీ 69 వ ఫౌండేషన్ డే వేడుకలు గురువారం గాంధీ అలుమ్ని ఆడిటోరియంలో ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ.... కరోనా పాండమిక్ లో గాంధీ అలుమ్ని అసోసియేషన్ ద్వారా రూ.కోట్ల విలువైన మెడికల్ ఎక్విప్ మెంట్ ను, మాస్కులు, శానిటైజర్లను రాష్ట్రంలోని ఆయా ఆసుపత్రులకు పంపిణీ చేశామన్నారు. సీపీఆర్, బేసిక్ లైఫ్ సపోర్టు (బీ.ఎల్.ఎస్. ) లపై పదివేల మందికి ఇంతవరకు ఉచిత శిక్షణ ఇచ్చినట్లు అలుమ్నీ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ జీ.ఆర్. లింగమూర్తి తెలిపారు. మెరిట్ కనబర్చిన మెడికల్ స్టూడెంట్స్ కు గోల్డ్ మెడల్స్, నిరుపేద విద్యార్థులకు స్కాలర్ షిప్ లు, ఫ్రీగా పుస్తకాలను అందచేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆయా విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన 36 మంది మెడికల్ స్టూడెంట్స్ కు గోల్డ్ మెడల్స్, ప్రశంసాపత్రాలను అందచేశారు. తమకు వైద్య విధ్యను బోధించిన ఆనాటి గురువులు సుజాత, శ్రీనివాసరెడ్డి, శ్రీరాంరెడ్డి, మనోహర్ రెడ్డిలతో పాటు బేసిక్ లైఫ్ సపోర్టుపై ఉచిత శిక్షణ ఇస్తున్న వైద్యులు మహేశ్వర్ రెడ్డి, విజయరావు, భాస్కర్ రెడ్డి, రజిత, నాగార్జున చక్రవర్తి, లక్ష్మీనారాయణ, రాజేశ్, రామకృష్ణ, మెహిబ్ హుస్సేన్, రోహిత్ రెడ్డిలకు శాలువా కప్పి, ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా గాంధీ మెడికల్ కాలేజీ లో కలసి చదువుకున్న పూర్వ మెడికల్ స్టూడెంట్స్ పరస్పరం ఆలింగనం చేసుకొని, ఆలనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. కార్యక్రమంలో అలుమ్నీ ప్రతినిధులు డా. జీ.ఆర్. లింగమూర్తి, వెంకటరత్నం, చంద్రశేఖర్, నందకుమార్ లతో పాటు పలువురు వైద్యులు, పూర్వ వైద్య విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కౌశిక్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిన బీజేపీ నాయకులు



జమ్మికుంట (ప్రజామంటలు): కమలాపూర్ మండల పరిధిలోని గూడూరు గ్రామానికి చెందిన విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు చల్లూరు శేఖర్ ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణ కులస్తులు అలాగే బిజెపి పార్టీ చెందిన 500 మంది బిజెపి పార్టీ ప్రాథమిక సభ్యతని రాజీనామా చేసి గురువారం గౌరవ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ , హుజురాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పాడి కౌశిక్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ లోకి రాగ వారికి గులాబి కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి స్వాగతించారు. పార్టీలో చేరిన తర్వాత వారు స్వచ్ఛందంగా విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు ప్రమాణం చేసి బీ ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి ఓటు వేస్తామని తీర్మానం చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జడ్పిటిసి సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోస్టర్ ఆవిష్కరించిన పొన్నం ప్రభాకర్



ఎల్కతుర్తి సెప్టెంబర్14 (ప్రజామంటలు): ఎల్కతుర్తి మండలంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించిన పొన్నం ప్రభాకర్ గౌడ్ రానున్న రోజుల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఫామ్ అవుతుందని పోస్టర్ ఆవిష్కరించి మండలంలోని కార్యకర్తలు అందరికీ మనోధైర్యాన్ని నింపాడు టిఆర్ఎస్ మీద ప్రజలంతా విరక్తి చెంది ఉన్నారని రానున్న రోజులలో కాంగ్రెస్ పార్టీ రాజ్యం ఏలుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఇందులో పాల్గొన్న కార్యకర్తలంతా ఆనందం వ్యక్తం చేశారు.

## హైదరాబాద్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అద్భుతం

(మొదటిపేజీ తరువాయి)

కంపెనీ విస్తరణ కోసం ఎవరి వెంట తిరగాల్సిన అవసరం లేదన్నారు. దరఖాస్తు చేసుకున్న 15 రోజుల్లోనే అనుమతులు ఇస్తామని కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్ లైఫ్ సైన్సెస్‌కు హబ్‌గా మారిందన్నారు. గత రెండేండ్లుగా తెలంగాణలో లైఫ్ సైన్స్ రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చాయన్నారు. త్వరలో లైఫ్ సైన్స్ యూనివర్సిటీని ప్రారంభిస్తామన్నారు. ఈ కంపెనీ హైదరాబాద్‌లో రూ. 788 కోట్ల పెట్టుబడులు పెడుతున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కంపెనీ ద్వారా 1000 మందికి ఉపాధి లభించనుందన్నారు. లైఫ్ సైన్సెస్ రంగాల్లో సింజీన్ సైంటిఫిక్ సొల్యూషన్స్ ముఖ్యమైన కంపెనీ అని పేర్కొన్నారు. ఈ కంపెనీ ఏర్పాటుతో హైదరాబాద్ లైఫ్ సైన్స్ రంగం మరింత ముందుకు వెళ్తుందని కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఇండియా కూటమికి రహస్య అజెండా

(మొదటిపేజీ తరువాయి)



దేశ అభివృద్ధితో సహా భారతదేశంలో విజయవంతమైన జి-20 సదస్సును ప్రధాని మోదీ ప్రస్తావించారు. సనాతన ధర్మంపై ప్రధాని మోదీ గట్టిగా మాట్లాడారు.సనాతన..ధర్మం స్ఫూర్తితో లోకమాన్య తిలక్ భారతదేశానికి స్వాతంత్ర్యం పోరాటం చేశారు.. దానితో గణేష్ ఆరాధనను ముడిపెట్టారని ప్రధాని మోదీ గుర్తు చేశారు. నేడు అదే సనాతన వ్యవస్థను ఇండియా కూటమి నాశనం చేయాలనుకుంటోందని విమర్శించారు. భారతమాత ఒడిలో తమ తదుపరి జన్మను ఇస్తానని ఉరిశిక్ష పడిన వీరులు చెప్పే సనాతన శక్తి ఇదే. సనాతన్ సంస్కృతికి సెయింట్ రవిదాస్ గుర్తింపు. శబరి తల్లి గుర్తింపు ఏది. ఈ వ్యక్తులు ఇప్పుడు కలిసి ఆ సనాతనాన్ని ముక్కలు చేయాలనుకుంటున్నారు. దేశంలోని ప్రతి మూలలో ఉన్న ప్రతి సనాతనీ, ఈ దేశాన్ని ప్రేమించే వారు, ఈ దేశంలోని కోట్లాది మంది ప్రజలను ప్రేమించే వారు, అందరూ అప్రమత్తంగా ఉండాలని ప్రధాని మోదీ అన్నారు. సనాతన వ్యవస్థను నాశనం చేయడం ద్వారా.. వారు దేశాన్ని 1000 సంవత్సరాలు బానిసత్వంలోకి నెట్టాల నుకుంటున్నారు. అయితే మనం కలిసి అలాంటి శక్తులను ఆపాలని ప్రధాని మోదీ సూచించారు. జీ20 విజయవంతంగా నిర్వహించడం గురించి ప్రధాని మోదీ ప్రజలను ఆకట్టుకున్నారా లేదా అని.. జి20 విజయానికి క్రెడిట్ ఎవరికి దక్కుతుందని ఆయన ప్రజలను ప్రశ్నించారు. ఇది ఎవరు చేసారు.. ఈ పని ఎవరు చేసారు? ఇది మోదీ కాదు, మీరంతా చేస్తున్నారు. ఇది 140 కోట్ల మంది భారతీయుల విజయం. ఇంతకు ముందు ఎక్కడా ఇలాంటి సంఘటన చూడలేదని అతిథులు చెప్పారు. అభివృద్ధి కోసం అవినీతిని నియంత్రించాల్సిన అవసరం ఉందని ప్రధాని మోదీ అన్నారు. పేదల కలలను నెరవేర్చాలి. మధ్యప్రదేశ్ అభివృద్ధిలో కొత్త శిఖరాలకు చేరుకుంటుంది. అవినీతిని నియంత్రించాల్సిన అవసరం ఉందని ప్రధాని మోదీ అన్నారు. మధ్యప్రదేశ్‌ను భయం నుంచి విముక్తి చేశాం.. మధ్యప్రదేశ్‌ను ఏళ్ల తరబడి పాలించిన వారు రాష్ట్రానికి ఏమీ ఇవ్వలేదు. నేడు ఫ్యాక్టరీలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. నూతన భారతదేశం వేగంగా మారుతోందని.. ప్రతి గ్రామంలో పిల్లల పెదవులపై జి-20 ప్రస్తావన వచ్చిందన్నారు.ఒకవైపు ఇండియా కూటమిని దురహంకార కూటమి అని అంటూనే.. మరోవైపు ప్రపంచాన్ని కలిపే సత్తా చాటుతోంది నేటి భారతదేశం. నేటి భారతదేశం ప్రపంచ మిత్రదేశంగా వెలుగొందుతోంది. మరోవైపు దేశంలో సమాజాన్ని చీల్చేందుకు కొన్ని పార్టీలు ప్రయ త్నిస్తున్నాయి. ఇండియా కూటమిని అహంకార కూటమి అంటూ విమర్శించారు. తమ నాయకుడు ఖరారు కాకపోవడంతో నాయకత్వంపై కూడా గందరగోళం నెలకొంది. విపక్ష కూటమి సమావేశాలకు సంబంధించి, ముంబై సమావేశంలో.. దాని నాయకులు దురహంకార కూటమి ఎలా పని చేస్తుందో వ్యూహం చూడవచ్చున్నరు. దాని విధానం, వ్యూహాన్ని రూపొందించారని.. వారి రహస్య ఎజెండాను కూడా నిర్ణయించుకున్నారని ప్రధాని మోదీ అన్నారు. విపక్ష కూటమి భారతదేశ సంస్కృతిపై దాడి చేస్తోందని.. భారతీయుల విశ్వాసంపై దాడి చేయడమే వారి విధానమని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. వేలాది సంవత్సరాలుగా భారతదేశాన్ని ఏకం చేసిన ఆలోచనలు, విలువలు, సంప్రదాయాలను నాశనం చేయడమే ఈ దురహంకార కూటమి ఉద్దేశం. ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ, 'సనాతన్ స్ఫూర్తితో, అమ్మ అహల్యా బాయి హోల్కర్ ప్రతి మూలను సృష్టించారు. దేశం.. పని జరిగింది. మహిళల అభ్యున్నతి కోసం పని జరిగింది. ఈ అహంకార కూటమి ఆ శాశ్వతమైన విలువలను అంతం చేయాలనే సంకల్పంతో వచ్చింది. ఝాన్సీ రాణి తన ఝాన్సీని వదులుకోనని చెప్పి బ్రిటీష్ వారిని ఎదిరించడం సనాతన శక్తి. గాంధీజీ తన జీవితాంతం విశ్వసించిన సనాతన సంస్థ అని ప్రధాని అన్నారు. స్వామీ వివేకానంద స్ఫూర్తితో సమాజంలోని వివిధ దురాచారాల గురించి ప్రజలకు అవగాహన కల్పించిన సనాతన్ సంప్రదాయాన్ని భారత కూటమిలోని అహంకారపూరిత ప్రజలు అంతం చేయాలనుకుంటున్నారు. అంతకుముందు జమ్ముకశ్మీర్‌లో ముగ్గురు సైనికులు అమరులైనరోజే... భారతీయ జనతా పార్టీ జీ-20 విజయోత్సవాలు జరుపుకోవటాన్ని ఇండియా కూటమికి చెందిన పలు పార్టీలు తీవ్రంగా తప్పుపట్టాయి. బాధాకరమైన ఘటన జరిగినా కానీ... మెప్పు పొందే విషయాన్ని ప్రధాని మోదీ వాయిదా వేసుకోరంటూ కాంగ్రెస్ వ్యంగ్యాస్త్రాలు సంధించింది. బుధవారం అనంతనాగ్ జిల్లాలో జరిగిన ఉగ్రదాడిలో ముగ్గురు సైనికులు అమరులైనా... ప్రధాని మోదీ ఆ విషయాన్ని పట్టించుకోకుండా బీజేపీ కార్యాలయంలో జరిగిన జీ-20 విజయోత్సవాల్లో పాల్గొన్నారని దుయ్యబట్టింది. అమరులైన సైనిక కుటుంబాలు రోదిస్తున్న దృశ్యాలను సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేసింది. భారత్ అధ్యక్షతన జీ-20 శిఖరాగ్ర సదస్సును విజయవంతం నిర్వహించినందుకు ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో బుధవారం వేడుకలు నిర్వహించారు.

# ఆత్మకూరులో మంత్రి ఈశ్వర్ కు తిలకం దిద్ది ఆశీర్వదించిన మహిళలు









## ఎడ్లబండిపై సవారి చేసిన మంత్రి కొప్పుల ఈశ్వర్

గొల్లపల్లి సెప్టెంబర్ 14 (ప్రజామంటలు): కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాయడంతో పాటు దేశ సంపాదను వారికి అప్పనంగా అప్పజెప్పడానికి నరేంద్ర మోడీ సారథ్యంలోని బిజెపి ప్రభుత్వం పాలన చేస్తున్నది మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. గురువారం గొల్లపల్లి మండలం ఆత్మకూర్, దమ్మన్నపేట, లక్ష్మీపూర్ గ్రామాల్లో మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రజా ఆశీర్వాదయాత్ర నిర్వహించారు. యాత్రలో భాగంగా ఆయా గ్రామాల్లో మంత్రికి స్థానిక పార్టీ స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆయా గ్రామాల ప్రజలు, కళాకారుల బృందాలు, డప్పు చప్పుల్లు, మహిళల బతుకమ్మలతో ఘన స్వాగతం పలికారు. ఆయా గ్రామాల్లో మంత్రి గడపగడపకు తిరుగుతూ వచ్చే ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించాలని, తనకు మరోసారి ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గ ప్రజలకు సేవ చేసుకునే మహాభాగ్యమును ప్రసాదించాలంటూ వృద్ధులను మహిళలను, యువతీ యువకులను, అన్ని వర్గాల ప్రజలను ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఎడ్ల బండ్ల ర్యాలీ నిర్వహించగ మంత్రి ఎడ్లబండిని నడిపి ప్రజలకు అభివాదం చేశారు. ఆయా గ్రామాల్లో ప్రజలు మంత్రికి అడుగున జననిరాజనాలు పలికారు.

అనంతరం ఆయా గ్రామల్లో మంత్రి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.... బిజెపి ప్రభుత్వం ఈ పదేళ్ల కాలంలో దేశ ప్రజలకు చేసింది ఏమీ లేదని దేశ సంపదను దోచుకోవడం తప్ప అని విమర్శించారు. పార్లమెంటు నిండు సభలో రైతు రుణమాఫీకి వ్యతిరేకంగా బిజెపి అగ్ర నాయకులు ప్రకటన చేస్తే మంత్రి కిషన్ రెడ్డి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రంలో ఎక్కడ నిరుద్యోగ భృతి ఇవ్వకుండా ఇక్కడ మొసలి కన్నీరు కార్చుతు తెలంగాణ ప్రజలను మభ్యపెట్టేందుకు యత్నిస్తున్నాడని విమర్శించారు. అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఎక్కడ ప్రజాసంక్షేమ పథకాలు అభివృద్ధి చేయకుండా తెలంగాణ రాష్ట్రంలో చేస్తానని మంత్రి కిషన్ రెడ్డి అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు .పక్కనున్న కర్ణాటక రాష్ట్రంలో కౌలురైతుకు రూపాయలు 15000 ఆర్థిక సాయం అందించి ఇక్కడ మాట్లాడాలని పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డిని విమర్శించారు .పదేళ్ల సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్ని వర్గాల్లో అభివృద్ధిలో దూసుకుపోతూ ప్రతి సంక్షేమ పథకాలను సబ్బండ వర్గాల సంక్షేమ కోసం చిత్తశుద్ధితో అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో మరోసారి వచ్చేది బిఆర్ఎస్ ఏనని జాతర్లకు వచ్చిన వ్యాపారుల్లా ఎన్నికల సందర్భంగా నియోజక వర్గాలకు వచ్చి ఓట్లు అడిగి ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులను తిరస్కరించాలని ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ డాక్టర్ రాజసుమన్ రావు, ఎంపీపీ శంకరయ్య, వైస్ ఎంపీపీ సత్తయ్య, జెడ్పిటిసి జలంధర్, ఏఎంసీ చైర్మన్ హనుమండ్లు, వైస్ చైర్మన్ లింగారెడ్డి, పార్టీ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, రమేష్, బాబు, మండల కోఆర్డినేటర్ గంగాధర్, యూత్ మండల శాఖ అధ్యక్షుడు రవీందర్, కన్వీనర్ రామచందర్ రెడ్డి, మండల ఫోరం అధ్యక్షులు ఎరవేణి రమేశ్, ఉపాధ్యక్షులు అలిశెట్టి రవీందర్, ఫ్యాక్స్ చైర్మన్ వెంకట మాధవరావు, కార్మిక మండల శాఖ అధ్యక్షుడు వీరస్వామి, ఆయా గ్రామాల సర్పంచులు తిరుపతి, అనసూర్య, లచ్చుక్క, ఎంపిటిసిలు,వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపిటిసిలు , నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఇంటింటికి ఉచితంగా గోమయ గణపతి విగ్రహాలు

నిర్మల్,సెప్టెంబర్14 : నిర్మల్ నియోజకవర్గంలో ప్రతీ ఏటా క్లిమామ్ సంస్థ, ఐకేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత గోమయ గణపతులను పంపిణీ చేస్తున్నట్లు అల్లోల గౌతంరెడ్డి, సేవ్ దేశీ కౌస్ క్యాంపెనర్, క్లిమామ్ వ్యవస్థాపకురాలు అల్లోల దివ్యారెడ్డి తెలిపారు. గత 8 ఏళ్లుగా పర్యావరణానికి హానిచేయని విధంగా గోమయం, పసుపు, మట్టి, చింత గింజలు, వేపాకు మిశ్రమం, ఎండు గడ్డి ఉపయోగించి గణేష్ ప్రతిమలను తయారు చేస్తున్నామని వెల్లడించారు దివ్యా గౌతమి రెడ్డి. శాస్త్రినగర్ లోని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో 16, 17 తేదీల్లో ఉచితంగా గోమయ గణనాథులను పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు వచ్చి ఈ గోమయ వినాయక ప్రతిమలను తీసుకెళ్ళి, ప్రతిష్ఠించాలని కోరారు. మంత్రి క్యాంప్ కార్యాలయంలో పేర్లను నమోదు చేసుకుని వీటిని తీసుకెళ్లవచ్చని తెలిపారు. గోమయ గణపతులను మంత్రి కేటీఆర్ కు, ఎంపి సంతోష్ రావు , ఎమ్మెల్సీ కవితలకు బహూకరించారు మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి కోడలు సేవ్ దేశీ కౌస్ క్యాంపెనర్, క్లిమామ్ వ్యవస్థాపకురాలు అల్లోల దివ్యారెడ్డి. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఎకో ఫ్రెండ్లీ గోమయ గణపతి ప్రతిమల తయారీ, పంపిణీ, దేశవాళీ ఆవుల సంరక్షణ కోసం చేపట్టిన ప్రచార కార్యక్రమాలను వారికి వివరించారు దివ్యారెడ్డి. గోమయంలో సాక్షాత్తూ లక్ష్మీదేవి కొలువు ఉంటుందని పూజాదికాల్లో, ఔషధాల్లో గోమయం (ఆవు పేడ) ప్రాధాన్యం ఎంతో ఉందని తెలిపారు దివ్యారెడ్డి అల్లోల. గోమయంతో గౌరీ తనయుణ్ని రూపొందించి పెద్ద ఎత్తున పంపిణి చేయనున్నట్టలు తెలిపారు క్లిమామ్ సంస్థ వ్యవస్థాపకురాలు అల్లోల దివ్యారెడ్డి. ప్రకృతి పండుగను పర్యావరణ హితంగా నిర్వహించాలనే సంకల్పంతో 8 ఏంట్లుగా గోమయ గణపయ్య ప్రతిమలను తయారు చేయించి, వాడవాడలా పంచుతున్నారామె. నాసిక్‌లోని 17వ శతాబ్దం నాటి ఆలయంలో గోమయ ఆంజనేయ స్వామి విగ్రహం స్ఫూర్తితో ఆవు పేడతో గణపతి విగ్రహాలు తయారు చేయాలని భావించిన దివ్యారెడ్డి 2017 నుంచీ ఏటా లక్షలాది రూపాయలు వెచ్చిస్తూ గోమయ మూర్తులను తయారు చేయించి ఉచితంగా పంపిణి చేస్తున్నారు. ఒక అడుగు నుంచి ఆరు అడుగుల ఎత్తున్న విగ్రహాలను వివిధ రూపాల్లో రూపొందిస్తున్నారు. పసుపు, నిమ్మ ఆకుల ముద్ద, మట్టి, చింతగింజల పొడిని గోమయంలో కలిపి, ఈ మిశ్రమంతో వినాయక ప్రతిమలు చేస్తు న్నారు. ఈ వినాయకులను నిమజ్జనం చేయడం వల్ల జలజీవాలకు ఆహారం లభించడంతో పాటు, ఆరోగ్యకరమైన బ్యాక్టీరియా నీటిలో కల వడంతో వాగులు , వంకలు, చెరువులు శుద్ధి అవుతాయని చెప్తున్నారు దివ్యారెడ్డి. ఇంట్లో నిమజ్జనం చేసి ఆ నీటిని మొక్కలకు పోస్తే మంచి ఎరువుగానూ ఉపయోగపడుతుందంటున్నారు ఆమె. ఈ ఏడాది కూడా ఎప్పటిలాగే మంటపాలు, దేవాలయాలు, విద్యాలయాలు, కార్యాల యాలతో పాటు ఇంటింటా గోమయ వినాయకులను ప్రతిష్ఠించాలని కోరుతున్నారు. రసాయనాలు వాడి వినాయకుల ప్రతిమలను తయారు చేయడం వల్ల పర్యావరణానికి కీడు కలుగుతుందని.. ప్రకృతిని కాపాడే లక్ష్యంతో ఏటా గోమయ, మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్నామని ఈ ఏడాది కూడా పెద్ద ఎత్తున గోమయ గణపతులను పంపిణి చేయనున్నట్టు అల్లోల దివ్యారెడ్డి తెలిపారు.

## స్టాక్ మార్కెట్‌లో జోరు

నిఫ్టీ మళ్లీ ఆల్ టైమ్ హైని తాకింది. 12 గంటల వరకు నిఫ్టీ ఆల్ టైమ్ హై 20167.65ని తాకింది. దీనితో పాటు సెన్సెక్స్ కూడా ఆల్ టైమ్ హైని తాకింది. మధ్యాహ్నం 12 గంటల వరకు సెన్సెక్స్ ఆల్ టైమ్ గరిష్ట స్థాయి 67771.05ను తాకింది. రెండు సూచీలు ఆల్ టైమ్ హైకి చేరుకోవడంతో మార్కెట్‌లో సంతోష వాతావరణం నెలకొంది. అయినప్పటికీ, మార్కెట్ గరిష్టాలు తరచుగా మ్యూచువల్ ఫండ్ పెట్టుబడిదారులను లాభాలను ఆర్జించాలా లేదా వారి పెట్టుబడులను కొనసాగించాలా అనే సందిగ్ధంలో పడేశాయి. మార్కెట్ గరిష్టానికి తాకినా కానీ.. తక్షణం లాభాలు స్వీకరించకుండా ఎల్లప్పుడు పెట్టుబడిదారులు బై అండ్ హోల్డ్ పద్ధతిని పాటించాలి. ఈ వ్యూహంతో దీర్ఘకాలంలో గరిష్ట లాభాలను స్వీకరించేందుకు అవకాశం ఉంటుంది. అందువల్ల, మ్యూచువల్ ఫండ్ పెట్టుబడిదారులు తాము నిర్ధారించున్న సమయానికి ఎప్పుడూ ఆటంకం కలిగించకూడదు. ఆల్-టైమ్ హై వద్ద లాభాన్ని బుక్ చేసుకునే పెట్టుబడిదారులకు, కొనుగోలు చేసి షేర్లను హోల్డ్ చేసుకునే వారికి మధ్య భారీ వ్యత్యాసం ఉంది. వీటిలో 10 సంవత్సరాలు కొనుగోలు చేసి ఉంచుకున్న వ్యక్తి ఎక్కువ రాబడిని పొందుతాడు.

## సైబర్‌టవర్ వద్ద భారీగా పోలీసు బలగాలు

హైదరాబాద్,సెప్టెంబర్14 : టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టు కు మద్దతుగా ఐటీ ఉద్యోగులు మళ్లీ ఆందోళనలకు సిద్ధమయ్యారు. హైటెక్ సిటీ సైబర్ టవర్ వద్ద ఆందోళనకు ఐటీ ఉద్యోగులు యత్నించారు. దీంతో సైబర్ టవర్? వద్ద భారీగా పోలీసు బలగాలు మోహరించాయి. ఈ ప్రదేశంలో ఎలాంటి ఆందోళనలు చేయవద్దంటూ.. ఐటీ ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు. సైబర్ టవర్ పరిసరాల్లో యువత ఐడీలను చెక్ చేస్తున్నా పోలీసులు తనిఖీ చేశారు. ఐటీ ఉద్యోగి అయితే కార్యాలయానికి వెళ్లిపోవాలంటూ సూచనలు చేశారు. చంద్రబాబుకు మద్దతుగా వస్తున్న వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో ఒక ఉద్యోగిని అదుపులోకి తీసుకునే క్రమంలో మహిళా కానిస్టేబుల్ తలకు చిన్నపాటి గాయమైంది. ఐటీ కంపెనీల నుంచి ఉద్యోగులను బయటికి రాకుండా పోలీసులు అడ్డుకుంటున్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టును ఖండిస్తూ.. బుధవారం హైదరాబాద్‌లోని సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ఆందోళనకు దిగారు. గచ్చిబౌలిలోని విప్రో సర్కిల్, కేపీహెచ్‌బీ వద్ద ఐటీ ఉద్యోగులు భారీగా చేరి నిరసనలు తెలిపారు. రాజకీయ కక్షతోనే చంద్రబాబును అర్ధరాత్రి అరెస్టు చేశారన్నారు. దేశంలోనే విజన్ ఉన్న ఏకైక నాయకుడు చంద్రబాబునేనని కొనియారు. ఐయామ్ విత్ సీబీఎన్ అంటూ నినాదాలు : సైకో పోవాలి- సైకిల్ రావాలంటూ ఆ రెండు ప్రదేశాల్లో పెద్ద ఎత్తున ఐటీ ఉద్యోగులు నినాదాలు చేశారు. విప్రో సర్కిల్ వద్ద సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు మానవహారం నిర్వహించారు. ఐయామ్ విత్ సీబీఎన్ ప్లకార్డులతో విప్రో సర్కిల్ నుంచి అవుటర్ రింగ్ రోడ్డువరకు ర్యాలీగా తరలివెళ్లారు. దీంతో ఒక్కసారిగా ఆ ప్రాంతంలో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జాం నెలకొంది. వెంటనే చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు ఉపసంహరించుకొని.. ఆయనను విడుదల చేయాలని ఏపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైటెక్ రూపకర్త జైలు నుంచి విడుదలయ్యే వరకు తామంతా పోరాడతామని ముక్త కంఠంతో చెప్పారు. ఆయన వల్లే ఈరోజు తామీస్థాయిలో ఉన్నామని వాపోయారు. భారీగా అక్కడకు చేరుకున్న పోలీసులు వారిని నిలువరించి.. వెనక్కి పంపారు. ఎవరినైనా అరెస్టు చేస్తే వారి తప్పులు బయటకు వస్తాయి.. కానీ చంద్రబాబు నాయుడు అరెస్టు అయితే ఆయన మంచితనం బయటకు వస్తుందని ఐటీ ఉద్యోగులు పేర్కొన్నారు. ఇప్పుడు ఐటీ ఉద్యోగులంతా ఆయన కోసం జీవితాంతం రుణపడి ఉంటామని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో తమ తడాఖా ఏంటో చూపిస్తామంటూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సవాల్ విసిరారు. అసలు వైసీపీ నాయకులకు విజన్‌అంటే ఏమిటో తెలుసా అంటూ ధ్వజమెత్తారు. అసలు ఏపీలో నాలుగేళ్లు ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. మరోవైపు కేపీహెచ్‌బీ నుంచి జేఎన్‌టీయూ వరకు శాంతియుతంగా ఐటీ ఉద్యోగులు ర్యాలీని నిర్వహించారు. వీ వాంట్ జస్టిస్ అంటూ ప్లకార్డులను పట్టుకొని.. భారీగా సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు కదం తొక్కారు.

## లిబియా అతలాకుతలం

కూడా స్థలం సరిపోవడం లేదని.. అందుకోసమే సామూహిక ఖననం చేస్తున్నామని పేర్కొన్నారు. వరద వచ్చిన సమయంలో చాలామంది నిద్రలో ఉన్నారని. అలా నిద్రలోనే జల సమాధి అయినట్లు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. మరోవైపు డెర్నా నగరంలోని రహదారులన్నీ కొట్టుకుపోయాయి. దీంతో సహాయక చర్యలు చేపట్టేందుకు సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. అలాగే ఈ జల ప్రళయానికి గాయపడిన వారికి కూడా చికిత్స అందించేందుకు ఆలస్యం జరగడం ఆందోళన కలిగిస్తోంది. మరోవైపు ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో కూడా లిబియాకు అల్జీరియా, తుర్కియే, యూఏఈ, ఈజిప్ట్, టునీసియా దేశాలు తమ సహాయక బృందాలను అలాగే ఔషధాలను పంపించాయి. అలాగే ఈ విపత్తులో అతలాకుతలమైన లిబియాకు సాయం కోసం అత్యవసర నిధులు పంపుతున్నట్లు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ చెప్పారు. ఇదిలా ఉండగా.. ఆదివారం రాత్రి డేనియల్ తుఫాన్ లిబియా తీర ప్రాంతాన్ని తాకింది.

## ఎన్నికలయ్యాక కార్మికులను రోడ్డున పడేయాలనుకున్నారు

### బీజేపీ జాతీయ కార్యదర్శి బండి సంజయ్



హైదరాబాద్,సెప్టెంబర్14 : గవర్నర్ తమిళిసై తాజాగా తెలంగాణ ఆర్టీసీ విలీన బిల్లుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే దీనిపై స్పందించిన బండి సంజయ్.. తక్షణమే ఆర్టీసీ కార్మికుల విలీన ప్రక్రియను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికుల విలీన బిల్లును గవర్నర్ ఆమోదించడం హర్షణీయమన్నారు. కార్మికులకు ఇబ్బంది రాకూడదనే బిల్లును గవర్నర్ అధ్యయనం చేశారని పేర్కొన్నారు. కేసీఆర్ సర్కార్ ఓట్ల కోసమే తూతూ మంత్రంగా బిల్లును రూపొందించారని తెలిపారు. ఎన్నికలయ్యాక కార్మికులను రోడ్డున పడేయాలనుకున్నరని మండిపడ్డారు. కేసీఆర్ కుట్రను అడ్డుకుని బిల్లులోని లోపాలను గవర్నర్ సరిదిద్దారని తెలిపారు. తెలంగాణలో భూములమ్మి జీతాలు ఇచ్చే దుస్థితిలో కేసీఆర్ ప్రభుత్వం ఉందని.. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ అన్నారు. సీఎం కేసీఆర్.. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని మండిపడ్డారు. కేసీఆర్ మళ్లీ అధికారంలోకి వస్తే ఆ అప్పులెలా తీరుస్తారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మరోవైపు అసెంబ్లీ, లోక్?సభ ఎన్నికలు వేర్వేరుగా వస్తే.. తాను కరీంనగర్ అసెంబ్లీకి పోటీ చేస్తానని తెలిపారు. రాష్ట్రంలో భూములమ్మి జీతాలు ఇచ్చే దుస్థితిలో కేసీఆర్ ప్రభుత్వం ఉందని.. బండి సంజయ్ ఆరోపించారు. తెలంగాణను రూ. 5.5 లక్షల కోట్ల అప్పుల పాలు చేశారని విమర్శించారు. కేసీఆర్ మళ్లీ కేసీఆర్ అధికారంలోకి వస్తే ఆ అప్పులెలా తీరుస్తారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ముఖ్యమంత్రికి బీజేపీ అంటేనే భయం వేస్తోందని.. అందుకే కాంగ్రెస్‌ను పైకి తెచ్చేందుకు కృషి చేస్తున్నారని దుయ్యబట్టారు. సీఎం పాలనలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. కేంద్రాన్ని విమర్శిస్తూ.. కాంగ్రెస్ ఇమేజ్ పెంచడం కోసం కేసీఆర్ పని చేస్తున్నారని బండి సంజయ్ ఆరోపించారు. ఈ క్రమంలోనే ఒవైసీ చెబితేనే సెప్టెంబర్ 17న జాతీయ సమైక్యతా దినోత్సవంగా ముఖ్యమంత్రి ప్రకటించారని అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరపాలని డిమాండ్ చేశారు. జమిలి ఎన్నికలంటే బీఆర్ఎస్ నేతలకు భయమెందుకు అని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలోనే అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలు వేర్వేరుగా వస్తే కరీంనగర్ అసెంబ్లీకి పోటీ చేస్తానని బండి సంజయ్ తెలిపారు. మంత్రి గంగులతో తాను కుమ్మక్కు అయ్యాననడం సరికాదని బండి సంజయ్ తెలిపారు. తాను కుమ్మక్కయ్యే కోర్టుకు హాజరు కావడం లేదనే ఆరోపణ సరికాదని అన్నారు. పార్లమెంటు సమావేశాలుంటే కోర్టులో వాయిదా కోరుతుం టామని.. అందుకే కోర్టు ఆదేశాల ప్రకారం రూ.50,000 సైనిక నిధికి చెల్లించానని వివరించారు. ఈ నేపథ్యంలోనే చంద్రబాబు నాయుడు అరెస్ట్‌పై.. బండి సంజయ్ స్పందించారు. కిషన్‌రెడ్డి దీక్షను భగ్నం చేయడాన్ని ఖండిస్తున్నా. కేసీఆర్ బండారం బయట పడుతుందనే దీక్ష భగ్నం చేశారు. నిరుద్యోగులకు కేసీఆర్ చేసిన మోసాలు తెలియాలి. ఉద్యోగుల పదవీ విరమణ వయసు పెంచి నిరుద్యోగుల పొట్టకొడతారా?. రిటైర్ అయిన ఉద్యోగులకు బెనిఫిట్స్ ఇచ్చేందుకు నిధులు లేవు. నిధులు లేకనే ఉద్యోగుల పదవీవిరమణ వయసు పెంచారు. భూములమ్మి జీతాలు ఇచ్చే దుస్థితిలో కేసీఆర్ ప్రభుత్వం ఉందని బండి సంజయ్ అన్నారు.

# మ్యాచ్ మధ్యలో మెరిసిన మెరుపుతీగ



ఆసియా కప్‌లో భారత్, పాకిస్థాన్ మధ్య సూపర్ 4 మ్యాచ్ జరగడానికి ముందు ఓ అందమైన అమ్మాయి టీవీల్లో ఒక్కసారిగా తళక్కుమంది. ఆ మెరుపు తీగను చూసిన క్రికెట్ ప్రేమికులు ఆమె కోసం ఇంటర్నెట్‌లో వెతకడం మొదలు పెట్టారు. ఎంతలా అంటే.. ఈ ముద్దుగుమ్మ ఎవరూ..? అంటూ సోషల్ మీడియాలో ఫోటోలు, వీడియోలను షేర్ చేయడంతో ఒక్కసారిగా వైరల్ అయ్యింది. పాకిస్తాన్‌తో మ్యాచ్‌కు ముందు ఈ అమ్మాయి భారత జట్టు జెర్సీని ధరించి టీమిండియాకు మద్దతుగా నిలిచింది. ఆసియా కప్ సూపర్-4లో భారత్ మరియు పాకిస్తాన్ మరోసారి తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో బాబర్ అజామ్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్నాడు. ఇన్నింగ్స్ ప్రారంభించేందుకు వచ్చిన రోహిత్ శర్మ, శుభమన్ గిల్ పవర్ ప్లేలో పాక్ ఫాస్ట్ బౌలర్లను చిత్తు చేశారు. దీంతో స్టేడియంలో ఉన్న ప్రేక్షకులు భారత బ్యాటింగ్‌ను ఉత్సాహపరిచారు. అయితే, సరిగ్గా అదే సమయంలో ఈ చిన్నది కనిపించి కనువిందు చేసింది. మీరు కూడా ఈ వైరల్‌గా మారిన ఈ అమ్మాయి గురించి తెలుసుకోవాలనుకుంటే.. మేము మీకు ఆ వివరాలను ఇక్కడ అందిస్తున్నాం. ఈ అమ్మాయి ఆఫ్ఘనిస్తాన్‌కి చెందినది ఈమె పేరు వాజ్మా అయుబి. వాజ్మా ఓ వ్యాపారవేత్త, మోడల్, క్రికెట్ ఫ్యాన్.. క్రికెట్ మ్యాచ్‌లలో ఆఫ్ఘనిస్తాన్‌ను ఉత్సాహపరుస్తున్న వాజ్మా అయూబీ చాలాసార్లు కనిపించింది. ఆఫ్ఘనిస్తాన్ తర్వాత ఆమె ఏదైనా జట్టుకు అభిమాని అయితే అది టీమిండియా అని ఆమె స్వయంగా వ్యక్తం చేసింది. వజ్మా భారతదేశాన్ని తన రెండవ ఇల్లు అని కూడా అభివర్ణించారు. ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన వాజ్మా అయూబీ ఆసియా కప్ 2022 మ్యాచ్‌లో సంప్రదాయ దుస్తులు ధరించి, చేతిలో ఆ దేశ జాతీయ జెండాతో తన అభిమాన జట్టుకు మద్దతుగా నిలిచినప్పుడు ఇంటర్నెట్‌లో ఒక్కసారిగా సంచలనంగా మారింది.. క్రీడ పట్ల ఆమెకున్న మక్కువ, ప్రపంచానికి ఆమె ఆఫ్ఘన్ అభిమాని అనే సందేశాన్ని పంపించింది. ఆమె అందం కూడా ఇందుకు కారణంగా మారింది. వాజ్మా ఒక మోడల్, ప్రస్తుతం %ఖాూజు%లోని దుబాయ్‌లో ఉన్న సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ తన ప్రదర్శనలను ఇస్తోంది.

# శింబుకు రెడ్ కార్డు జారీ?



కోలీవుడ్ స్టార్ హీరోలకు తమిళనాడు చిత్ర నిర్మాతల మండలి బిగ్? షాక్ ఇచ్చింది. ధనుశ్, విశాల్, అథర్వ, శింబు లాంటి స్టార్ హీరోలకు రెడ్ కార్డు జారీ చేసేందుకు రెడీ అయింది. తాజాగా జరిగిన సర్వసభ్య సమావేశంలో తమిళనాడు చిత్ర నిర్మాతల మండలి ఈ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రొడ్యూసర్? మైఖేల్ రాయప్పన్‌తో వచ్చిన వివాదాల నేపథ్యంలో శింబుకు రెడ్ కార్డు జారీ చేయనున్నారు. ఎందుకంటే ఈ వివాదంపై ఇప్పటికే చాలా సార్లు చర్చలు జరిపిన కూడా శింబు నుంచి ఎలాంటి మార్పు రావట్లేదు. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. నిర్మాత అసోసియేషన్‌కు ప్రెసిడెంట్?గా వ్యవహరించిన సమయంలో అసోసియేషన్ ఫండ్స్?ను విశాల్ దుర్వినియోగం చేశారని ఆరోపిస్తూ ఆయనకు రెడ్ కార్డు జారి చేయనున్నారు. తెనందాల్ ప్రొడక్షన్ హౌస్?లో ధనుశ్? ఓ సినిమాకు అంగీకరించారని.. 80 శాతం షూట్ పూర్తయ్యాక.. ఆ తర్వాత షూటింగ్ విషయంలో ఇంట్రెస్ట్ చూపలేదంట. దీంతో ఆ నిర్మాతకు నష్టాలు వచ్చినట్లు మండలి తెలిపింది. అందుకే ఆ కారణాన్ని చూపిస్తూ.. ధనుశ్?పై? చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొంది. ఇక మదియలకన్ ప్రొడక్షన్ హౌస్?తో అథర్వ ఓ చిత్రానికి ఓకే చేశారని.. కాకపోతే షూటింగ్ విషయంలో ఆయన ఏమాత్రం సహకరించడం లేదంటూ.. అథర్వకు రెడ్ కార్డు ఇవ్వనున్నట్లు తెలిపింది.

# ఏడు రోజుల్లో రూ.600 కోట్లు

ప్రస్తుతం ఇండియన్ బాక్సాఫీస్ వద్ద జవాన్ చిత్రం సత్తా చాటుతోంది. చాలా కాలం తర్వాత బాలీవుడ్ కింగ్ షారుఖ్ ఖాన్ ఖాతాలో బ్లాక్ బస్టర్ హిట్ పడింది. కొద్ది రోజుల క్రితం పఠాన్ తో కంబ్యాక్ ఇచ్చిన ఖాన్.. ఇప్పుడు జవాన్ తో సరికొత్త రికార్డ్ క్రియేట్ చేశాడు. కోలీవుడ్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో షారుఖ్ నటించిన ఈ థియేటర్లలో వసూళ్ల సునామీ సృష్టిస్తోంది. ఇప్పటికే దాదాపు 500 కోట్లు మార్క్ క్రాస్ చేసిన ఈ చిత్రం ఇప్పుడు ఏకంగా రూ.600 కోట్ల క్లబ్ లోకి చేరంది. ఏడవ రోజున దాదాపు రూ.21.50 కోట్లు రాబట్టినట్లుగా తెలుస్తోంది. కేవలం భారతదేశంలోనే అన్ని భాషల్లో కలిపి మొత్తం రూ.366 కోట్లు కలెక్షన్స్ వచ్చాయి. ఇక మంగళవారంతో పోలిస్తే బుధవారం వసూళ్లు కాస్త తగ్గినప్పటికీ కు రెస్పాన్స్ మాత్రం ఎక్కువగానే ఉంది. ఏడో రోజు మొత్తం రూ.23 కోట్లు రాబట్టగా.. అందులో హిందీ వెర్షన్ కు రూ.21.5 కోట్లు%ౌా% తమిళంలో రూ.95 లక్షలు.. తెలుగు రాష్ట్రాల్లో రూ.85 లక్షలు వచ్చినట్లుగా తెలుస్తోంది. ఇక ఈ వీకెండ్ లోనూ జవాన్ కలెక్షన్స్ మరింత పెరిగే ఛాన్స్ కనిపిస్తోంది. మొదటి రోజు రూ.75 కోట్లు రాబట్టి బాద్ షా స్టామినా ఏంటో నిరూపించింది జవాన్ చిత్రం. ఆ తర్వాత ఆరు రోజుల్లోనే రూ.500 కోట్లకు క్రాస్ చేసింది. ఇక ఏడో రోజు ప్రపంచవ్యాప్తంగా రూ.44 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ రాబట్టినట్లు ట్రేడ్ వర్గాలు తెలుపుతున్నాయి. విడుదలైన ఏడు రోజుల్లోనే మొత్తం రూ.821 కోట్లు వసూళ్లు చేసి రికార్డ్ సృష్టించింది.



# క్లీవేజ్ అందాలతో కిల్లింగ్ లుక్



టాలివుడ్ స్టార్ హీరోయిన్లలో ఒకరు రాశి ఖన్నా.. ఒకప్పుడు వరుస హిట్ సినిమాలతో బిజీగా ఉన్న ఈ అమ్మడు.. ఈమధ్య సినిమా అవకాశాలు తగ్గినట్లు కనిపిస్తున్నాయి.. కానీ సోషల్ మీడియాలో వరుస ఫోటో షూట్ల తో ఫ్యాన్ ఫాలోయింగ్ ను పెంచుకుంటూ వస్తుంది.. తాజాగా బ్లాక్ ఫిట్ డ్రెస్సులో క్లివేజ్ షో చేసింది.. హాట్ అందాలతో కిల్లింగ్ లుక్ ఫోటోలను నెట్టింట షేర్ చేసింది.. ఆ ఫోటోలు ఇంటర్నెట్ ను షేక్ చేస్తున్నాయి.. తాజాగా ముంబై వేదికగా జరిగిన గ్లోబల్ స్పా అవార్డ్స్ ఈవెంట్లో రాశి ఖన్నా తళుక్కున మెరిశారు. ఆమె బ్లాక్ డిజైనర్ వేర్లో సందడి చేశారు. రాశి ఖన్నా గ్లామరస్ లుక్ వైరల్ అవుతుంది.. బ్లాక్ బాడీ కాన్ డ్రెస్ లో రాశి ఖన్నా క్లీవేజ్ అందాలు మైండ్ బ్లాక్ చేశాయి. అవార్డుల ఈవెంట్లో అందరి కళ్ళు ఆమె మీదే ఉన్నాయి.. ఈ ఈవెంట్ కు అమ్మడు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.. ఇక ఈ మధ్య ఎక్కువగా ముంబైలోనే ఉంటున్న రాశి ఖన్నా అక్కడి దర్శక నిర్మాతలను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు..తెలుగులో గత రెండేళ్లుగా హిట్ సినిమాలు లేకపోవడంతో బాలివుడ్ బాట పట్టింది.. అక్కడ పాగా వేసేందుకు తెగ ప్రయత్నాలు చేస్తుంది.. ప్రస్తుతం సిద్ధార్థ్ మల్హోత్రా హీరోగా తెరకెక్కుతున్న యోధ మూవీలో రాశి ఖన్నా హీరోయిన్ గా నటిస్తుంది. యోధ ఈ ఏడాది చివర్లో విడుదల కానుంది.. అలాగే తమిళంలో అరణ్మణై, మేధావి చిత్రాల్లో నటిస్తున్నారు. ఇవి రెండు చిత్రీకరణ దశలో ఉన్నాయి. 2020 తర్వాత రాశి ఖన్నా తమిళంలో అధికంగా చిత్రాలు చేయడం విశేషం. కార్తీకి జంటగా ఆమె నటించిన సర్దార్ హిట్ టాక్ తెచ్చుకుంది. ఇకపోతే ఈ అమ్మడు నటించిన లేటెస్ట్ క్రైమ్ థ్రిల్లర్ పార్జీ. షాహిద్ కపూర్, విజయ్ సేతుపతి ప్రధాన పాత్రలు చేశారు. ప్రైమ్ లో స్ట్రీమ్ అవుతున్న పార్జీ పాజిటివ్ టాక్ తెచ్చుకుంది.

# రష్మిక జిమ్ కష్టాలు..



పాన్ ఇండియా లెవల్లో వరుస ఆఫర్స్ అందుకుంటూ ఫుల్ బిజీగా ఉంది రష్మిక మందన్నా. పుష్ప తో ఈ అమ్మడి రేంజ్ ఒక్కసారిగా మారిపోయింది. శ్రీవల్లి పాత్రలో రష్మిక నటనకు ప్రశంసలు అందుకుంది. ఈ బాక్సాఫీస్ వద్ద మంచి విజయం అందుకోవడంతో బాలీవుడ్ నుంచి ఈ బ్యూటీకి ఆఫర్స్ క్యూ కట్టాయి. దీంతో హిందీలో వరుస చిత్రాలతో క్షణం తీరిక లేకుండా గడిపేస్తుంది రష్మిక. ఇప్పటికే గుడ్ బై, మిషన్ మజ్ను చిత్రాలతో నార్త్ అడియన్స్ ను అలరించిన ఈ కన్నడ బ్యూటీ.. ఇప్పుడు యానిమల్ తో మరోసారి ప్రేక్షకులను మెప్పించేందుకు సిద్ధమవుతుంది. డైరెక్టర్ సందీప్ వంగా దర్శకత్వం వహిస్తోన్న ఈ మూవీలో బీటౌన్ హీరో రణబీర్ కపూర్ హీరోగా నటిస్తున్నారు. మరోవైపు పుష్ప 2 చిత్రీకరణలోనూ పాల్గొంటుంది. ఇటీవలే ఆమె సెట్ లో అడుగుపెట్టినట్లు తెలియజేస్తూ పుష్పరాజ్ విల్లాను తన ఇన్ స్టా స్టోరీలో షేర్ చేసింది. అయితే తాజాగా ఈ బ్యూటీ జిమ్ లో తెగ కష్టపడుతోన్న వీడియో ఇప్పుడు నెట్టింట చక్కర్లు కొడుతుంది. సాధారణంగా హీరోయిన్స్ ఫిట్నెస్ విషయంలో ఎక్కువగా ఫోకస్ పెడుతుంటారన్న సంగతి తెలిసిందే. జిమ్ లో కష్టతరమైన వర్కవుట్స్ చేయడం.. డైట్ ఫాలో కావడం చేస్తుంటారు. తాజాగా రష్మిక లెగ్ వర్కౌట్ తో ఎంత కష్టపడుతుందో ఓ వీడియో చూస్తే అర్థమవుతుంది. ఇదిలా ఉంటే.. యానిమల్, పుష్ప 2 చిత్రాలు మాత్రమే కాకుండా రష్మిక చేతిలో లు ఉన్నాయి. ఇటు నితిన్ సరసన ఓ చేస్తున్నట్లుగా తెలుస్తోంది. అయితే ఈ మూవీ నుంచి రష్మిక తప్పుకుందంటూ కొద్ది రోజులుగా వినిపిస్తున్నాయి. అయితే ఈ వార్తలపై ఎలాంటి అఫీషియల్ ప్రకటన మాత్రం రాలేదు. అటు బాలీవుడ్ ఇండస్ట్రీలోనూ రష్మికకు అవకాశాలు వస్తున్నట్లుగా సమాచారం.
..

# శ్రీలంక-పాకిస్తాన్ మ్యాచ్ మరింత ఆలస్యం..!



శ్రీలంక రాజధాని కొలంబోలో భారీ వర్షం కురుస్తోంది. దీంతో శ్రీలంక-పాకిస్తాన్ మధ్య జరగాల్సిన కీలకమైన సూపర్-4 మ్యాచ్ మరింత ఆలస్యం కానుంది. ఆసియా కప్ 2023లో భాగంగా.. కొలంబోలోని ఆర్ ప్రేమదాస స్టేడియంలో ఇరు జట్ల మధ్య ఈ మ్యాచ్ జరుగాల్సి ఉండగా.. ఇంకా టాస్ కూడా వేయలేదు. అయితే ఒకవేళ వర్షం కారణంగా ఈ మ్యాచ్ రద్దైతే.. శ్రీలంక ఫైనల్ కు చేరుకుని నవంబర్ 17న ఇదే స్టేడియంలో భారత్‌తో తలపడనుంది. దీంతో ఇప్పుడు పాకిస్తాన్ టీమ్ కు టెన్షన్ గా మారింది. శ్రీలంకలో ఇప్పటివరకు జరిగిన ఆసియా కప్ 2023 మ్యాచ్‌లలో.. ప్రతికూల వాతావరణం కారణంగా చాలా మ్యాచ్‌లకు అంతరాయం ఏర్పడింది. భారత్‌పై ఓటమి తర్వాత పాకిస్థాన్‌కు ఈ మ్యాచ్ డూ ఆర్ డై అని చెప్పవచ్చు. ఈ మ్యాచ్‌లో పాకిస్తాన్ జట్టు 5 మార్పులతో బరిలోకి దిగుతుందని కెప్టెన్ బాబర్ అజం చెప్పారు. మరోవైపు పాకిస్థాన్ నెట్ రన్ రేట్ శ్రీలంక కంటే తక్కువగా ఉంది. అందువల్ల ఈ మ్యాచ్ రద్దు అయితే పాకిస్తాన్ ఫైనల్ చేరుకోలేదు. ఈ టోర్నీలో ఇప్పటివరకు శ్రీలంక చాలా మంచి ప్రదర్శన కనబరిచింది. భారత్‌తో జరిగిన చివరి మ్యాచ్‌లో చివరి వరకు పోరాడినా.. ఓటమిని ఎదుర్కోవాల్సి వచ్చింది. శ్రీలంక ఆడిన ఆట తీరుతో ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంది. ఇలాంటి పరిస్థితుల్లో పాకిస్థాన్‌కు శ్రీలంకపై గెలవడం అంటే అంత ఈజీ కాదు. అయితే పాకిస్తాన్ తో జరిగే మ్యాచ్‌లో మరోసారి అందరి దృష్టి శ్రీలంక 20 ఏళ్ల స్పిన్నర్ దునిత వెల్లలాగేపైనే ఉంది. ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ జట్టు.. ఫాస్ట్ బౌలర్ జమాన్ ఖాన్ ను ఆడించనుంది. జమాన్ ఇప్పటి వరకు టీ20 అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్ లు ఆడాడు. ఈ మ్యాచ్ ద్వారా వన్డేల్లో అరంగేట్రం చేయనున్నాడు. జమాన్‌ను శ్రీలంకకు చెందిన మలింగ అని కూడా పిలుస్తారు. అతని బౌలింగ్ యాక్షన్ కూడా మలింగ బౌలింగ్ కు దగ్గరగా ఉంటుంది.

# కుల్దీప్ లో చైనామన్ బౌలింగ్ శైలి



ఆసియా కప్ 2023లో భారత మణికట్టు స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ అదరగొడుతున్న విషయం తెలిసిందే. ఇప్పటివరకు నాలుగు మ్యాచ్‌లు ఆడి 9 వికెట్స్ పడగొట్టాడు. పాకిస్తాన్‌పై బౌలింగ్ చేసే అవకాశం రాకపోగా.. నేపాల్‌పై వికెట్లేమీ పడగొట్టలేదు. సూపర్-4లో భాగంగా పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో 5 వికెట్స్ పడగొట్టిన కుల్దీప్.. శ్రీలంకపై 4 వికెట్స్ తీశాడు. సూపర్-4లో భారత్ ఆడిన రెండు మ్యాచ్ విజయాలలో కుల్దీప్ కీలక పాత్ర పోషించాడు. దాంతో అతడిపై ప్రశంసల వర్షం కురుస్తోంది. ఆసియా కప్ 2023లో అద్భుతంగా ఆడుతున్న కుల్దీప్ యాదవ్‌పై భారత మాజీ క్రికెటర్, స్టార్ కామెంటేటర్ ఆకాశ్ చోప్రా ప్రశంసలు కురిపించాడు. ప్రస్తుతం కుల్దీప్ ప్రపంచంలోనే అత్యుత్తమ స్పిన్నర్ అని కొనియడాడు. 'ప్రస్తుతం కుల్దీప్ యాదవ్ ప్రపంచంలోనే అత్యుత్తమ స్పిన్నర్ అని నేను అనుకుంటున్నా. అతడి గణాంకాలు బాగున్నాయి. నిలకడగా వికెట్లు పడగొడుతున్నాడు. కుల్దీప్ ఇటీవల వన్డేల్లో 150 వికెట్ల మైలురాయిని అందుకున్నాడు. ఇది సాధారణ విషయం కాదు. 85 ఇన్నింగ్స్‌ల్లోనే ఈ ఘనత సాధించాడు' అని ఆకాశ్ చోప్రా పేర్కొన్నాడు. 'ఎడమ చేతి వాటంతో మణికట్టును ఉపయోగించి బంతిని స్పిన్ చేయడం కుల్దీప్ యాదవ్ ప్రత్యేకత. చైనామన్ బౌలింగ్ శైలి ప్రత్యేకత ఇదే. శ్రీలంక స్పిన్నర్ అజంతా మెండిస్, ఆఫ్ఘనిస్తాన్ ఆటగాడు రషీద్ ఖాన్ మిస్టరీ స్పిన్నర్లు. అయితే కుల్దీప్ యాదవ్ వారిలా కాదు. కుల్దీప్ సాధారణ లెగ్ స్పిన్, గూగ్లీ బౌలింగ్ చేస్తాడు. దానితోనే బ్యాటర్లను సునాయాసంగా బోల్తా కొట్టిస్తాడు' అని కామెంటేటర్ ఆకాశ్ చోప్రా ప్రశంసించాడు. సూపర్-4లో అద్భుత ప్రదర్శన చేసిన యాదవ్‌పై ఫైనల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. 2017లో వన్డేల్లోకి అడుగుపెట్టిన కుల్దీప్.. 88 వన్డేల్లో 150 వికెట్లు తీశాడు.

# కీలక మార్పులతో బరిలోకి భారత జట్టు

ఆసియా కప్-2023 సూపర్-4లో అద్భుత ప్రదర్శనతో అదరగొట్టిన రోహిత్ సేన.. ఈ టోర్నీలో ఫైనల్స్‌కు చేరిన తొలి టీమ్‌గా రికార్డుకెక్కింది. ఈ క్రమంలో రానున్న లీగ్ దశలో తమ చివరి మ్యాచ్‌ను బంగ్లాదేశ్‌తో తలపడనున్న భారత్.. తుది జట్టులో కీలక మార్పులతో బరిలో దిగబోతున్నట్లు తెలిసింది. ఇందులో భాగంగా కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, జస్‌ప్రీత్ బుమ్రాలకు విశ్రాంతి ఇచ్చేందుకు మేనేజ్‌మెంట్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం అందింది. కీలక ఆటగాళ్లపై పనిభారాన్ని తగ్గించడంతో పాటు రానున్న ప్రపంచ కప్ కోసం ఇతర ప్లేయర్ల సన్నద్ధతను పరీక్షించేందుకే ఈ మేరకు నిర్ణయం తీసుకుందట. మరోవైపు కొలంబో వేదికగా జరిగిన భారత్-పాకిస్థాన్ సూపర్-4 మ్యాచ్.. వర్షం కారణంగా రెండు రోజుల పాటు సాగింది. ఆదివారం మొదలైన మ్యాచ్.. భారత్ గెలుపుతో సోమవారం ముగిసింది. అయితే ఇందులో గెలుపొందిన రోహిత్ సేన.. మళ్లీ 15 గంటల్లో శ్రీలంకతో మ్యాచ్ ఆడాల్సి వచ్చింది. అయితే అక్కడ కూడా మన ప్లేయర్లు సత్తా చాటి ఫైనల్స్‌లోకి ఎంట్రీ ఇచ్చేశారు. అయితే వరుసగా మూడు రోజుల పాటు రోహిత్? సేనకు తగినంత విశ్రాంతి దొరకనందున ఆ ప్రభావం క్రికెటర్లపై ఉండనుందని విశ్లేషకుల అభిప్రాయం. ముఖ్యంగా ఓపెనర్?గా దిగిన కెప్టెన్? రోహిత్?కు ఇది అదనపు భారం. అంతే కాకుండా తన పదిహేనేళ్ల కెరీర్‌లో ఇలా వెనువెంటనే వన్డే ఆడటం ఇదే తొలిసారి అంటూ ఇటీవలే విరాట్? కూడా వ్యాఖ్యానించాడు. ఇప్పుడు తన శరీరానికి కావాల్సినంత విశ్రాంతి అవసరమని పేర్కొన్నాడు. మరోవైపు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఇప్పటికే టీ20 ద్వైపాక్షిక సిరీస్‌లలో ఆడటం లేదు. దీంతో వీరిద్దరిని దృష్టిలో ఉంచుకుని వన్డే వరల్డ్‌కప్?కు ముందే మేనేజ్‌మెంట్ వీరికి విశ్రాంతినిచ్చేందుకు ప్లాన్? చేస్తోంది. ఇక వీరిద్దరితో పాటు జస్‌ప్రీత్ బుమ్రాకు కుడా రెస్ట్ ఇవ్వాలని మేనేజ్?మెంట్? భావిస్తోందట. ఈ క్రమంలో ఒకవేళ రానున్న మ్యాచ్?కు రోహిత్ దూరమైతే అతని స్థానంలో హార్దిక్ పాండ్యా కెప్టెన్?గా బాధ్యతలు చేపడతాడు. ఇక తన ఫిట్‌నెస్ నిరూపించుకుంటే శ్రేయస్ అయ్యర్ కూడా ఈ మ్యాచ్?తో రీఎంట్రీ ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరోవైపు మిస్టర్? 360 సూర్యకుమార్ యాదవ్ కూడా రానున్న మ్యాచ్?లో ఆడే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. బుమ్రాకు రెస్ట్ ఇస్తే.. అతని ప్లేస్?లో మహ్మద్ షమీ తుది జట్టులోకి రావొచ్చు. ఇదిలా ఉండగా.. రోహిత్? ప్లేస్?లో శుభ్?మన్? గిల్‌కు జోడీగా ఇషాన్ కిషన్ వస్తే.. మూడో స్థానంలో సూర్యకుమార్?.. నాలుగో స్థానంలో శ్రేయస్?.. ఆ తర్వాతి స్థానాల్లో రాహుల్, హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్ టాప్-8లో బ్యాటింగ్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.



# వరల్డ్‌కప్‌కు ముందు ఆస్ట్రేలియాతో కీలక వన్డే సిరీస్

## శ్రేయాస్ అయ్యర్ ఫిట్‌నెస్ పై ఇంకా గందరగోళం



ప్రతిష్ఠాత్మక ఆసియా కప్ 2023 టోర్నమెంట్ తుది దశకు చేరుకుంది. ఇంకా మూడు మ్యాచ్‌లు మాత్రమే మిగిలి ఉండగా ఫైనల్ మ్యాచ్ సెప్టెంబర్ 17న కొలంబోలో జరగనుంది. ఇప్పటికే ఫైనల్స్‌లోకి ప్రవేశించిన భారత క్రికెట్ జట్టు పాకిస్థాన్ లేదా శ్రీలంకతో తలపడనుంది. కాగా ఆసియా కప్ తర్వాత స్వదేశంలో ఆస్ట్రేలియాతో మూడు వన్డేల సిరీస్ ఆడనుంది టీమిండియా. ప్రతిష్ఠాత్మక ప్రపంచకప్‌కు ముందు ఈ సిరీస్ భారత జట్టుకు ఎంతో కీలకం. అయితే ఆసీస్‌తో జరిగే వన్డే సిరీస్‌కు టీమ్‌ఇండియాను ఇంకా ప్రకటించలేదు. సెప్టెంబర్ 22న భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా వన్డే సిరీస్ ప్రారంభం కానుంది. ప్రపంచకప్‌కు ముందు భారత క్రికెట్ జట్టుకు ఇదే చివరి సిరీస్. అందుకే ఎలాంటి గందరగోళం లేకుండా సెలక్షన్ కమిటీ ఈ వారమే బలమైన జట్టును ఎంపిక చేయనున్నట్లు సమాచారం. కాగా ఆస్ట్రేలియాతో సిరీస్‌కి భారత జట్టులో సంజూ శాంసన్‌కు చోటు దక్కకపోవచ్చని తెలుస్తోంది. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని బీసీసీఐ సెలక్షన్ కమిటీ సంజూని కొంతకాలం బ్యాకప్‌గా మాత్రమే ఉంచాలని నిర్ణయించింది. దీంతో 2023 ప్రపంచకప్, 2023 ఆసియా క్రీడలు, ప్రపంచకప్, ఆసీస్‌తో జరిగే సిరీస్‌లలో కూడా అతనికి అవకాశం లేదు. దీనిపై బీసీసీఐ సీనియర్ అధికారి ఒకరు మాట్లాడుతూ రాహుల్ పూర్తిగా ఫిట్‌గా ఉన్నాడు. అతనితో పాటు జట్టులో వికెట్ కీపర్‌గా ఇషాన్ ఉన్నాడు. ఈ దురదృష్టకర కారణం వల్ల సంజుకి అవకాశం రాలేదు.. ఆస్ట్రేలియాతో జరిగే వన్డే సిరీస్‌లో రాహులే కీపింగ్ బాధ్యతలు తీసుకుంటాడు' అని తెలిపాడు.కాగా, ఆసీస్‌తో జరిగే సిరీస్‌తో పాటు ప్రపంచకప్‌కు శ్రేయాస్ అయ్యర్ ఫిట్‌నెస్ పై ఇంకా గందరగోళం కొనసాగుతోంది. ఆస్ట్రేలియాతో జరిగే సిరీస్‌కు అయ్యర్ దూరం కావడం దాదాపు ఖాయం. అయ్యర్ వెన్నునొప్పి పాతదా లేక కొత్త గాయమా అనేది ఇంకా స్పష్టంగా తెలియలేదు. ఆసియా కప్‌లో పాకిస్థాన్‌తో జరిగిన ఓపెనింగ్ మ్యాచ్‌లో శ్రేయాస్ బాగానే కనిపించాడు. కానీ అతని పునరాగమనం కేవలం తొమ్మిది బంతుల్లోనే ముగిసింది. వెన్నుగాయంతో ఆసియా కప్ నుంచి తప్పుకున్నారు. అయ్యర్ ప్రస్తుతం కొలంబోలోని వైద్య బృందం సంరక్షణలో ఉన్నారు. అయ్యర్ స్థానాన్ని భర్తీ చేసేందుకు సూర్యకుమార్ యాదవ్ ఉన్నందున ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్‌కు భారత జట్టు (అంచనా):రోహిత్ శర్మ (కెప్టెన్), హార్దిక్ పాండ్యా (వైస్ కెప్టెన్), శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, ఇషాన్ కిషన్, కేఎల్ రాహుల్, సూర్యకుమార్ యాదవ్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, శార్దూల్ ఠాకూర్, జస్ప్రీత్ బుమ్రా, మొహమ్మద్. షమీ, మహ్మద్ సిరాజ్, కుల్దీప్ యాదవ్.

# పాకిస్తాన్ టీంకు భారీ దెబ్బ..

భుజం గాయం కారణంగా ఫాస్ట్ బౌలర్ నసీమ్ షా ఆసియా కప్‌లోని మిగిలిన మ్యాచ్‌లకు దూరమయ్యాడు. దీంతో పాకిస్థాన్‌కు బుధవారం పెద్ద దెబ్బ తగిలిగినట్లైంది. గురువారం శ్రీలంకతో తప్పనిసరిగా గెలవాల్సిన మ్యాచ్‌లో నసీమ్ అందుబాటులో లేకపోవడం పాకిస్థాన్‌ను తీవ్రంగా దెబ్బతీయనుంది. వర్చువల్ సెమీఫైనల్‌లో పాకిస్తాన్ శ్రీలంకతో తలపడుతుంది. ఈ మ్యాచ్‌లో విజేత జట్టు భారత్‌తో ఆదివారం జరిగే ఫైనల్‌కు చేరుకుంటుంది. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు 17 మంది సభ్యులతో కూడిన జట్టులో నసీమ్ స్థానంలో ఇంకా వన్డేల్లో అరంగేట్రం చేయని 22 ఏళ్ల జమాన్ ఖాన్‌ను నియమించింది. అదే సమయంలో ఫాస్ట్ బౌలర్ షానవాజ్ దహానీని కూడా పిలిచింది. '2023లో జరగనున్న పురుషుల వన్డే ఆసియా కప్ 2023 కోసం 17 మంది ఆటగాళ్లతో కూడిన పాకిస్థాన్ జట్టులో నసీమ్ షా స్థానంలో రైట్ ఆర్మ్ ఫాస్ట్ బౌలర్ జమాన్ ఖాన్ ఎంపికయ్యాడు' అని పీసీబీ ఒక ప్రకటనలో తెలిపింది. 'జమాన్ ఈరోజు ఉదయం జట్టులో చేరాడు. సాయంత్రం లో స్క్వాడ్‌తో శిక్షణ పొందుతాడు' అని బోర్డు ప్రకటించింది. భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో నసీమ్ గాయంతో 9.2 ఓవర్లు వేసిన తర్వాత వికెట్లేమీ తీయకుండానే మైదానాన్ని వీడాడు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092,PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com